

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గురువారం 3-7-2025 పేజీలు: 21

## ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం




## వినాయకుడి పేరుతో వ్యాపారం



- నిమజ్జనంపై నిర్లక్ష్యం
- పట్టించుకోని ప్రభుత్వ విభాగాలు

**గాజువాక, జూలై 2, మేజర్ న్యూస్:** గాజువాకలో గణనాథుని పేరుతో మూడు పువ్వులు, ఆరు కాయలుగా వ్యాపారం జరుగుతున్నది. గణపతి ఉత్సవాల నిర్వాహకులు దేవుని పేరు చెప్పి కాసులు మూట కట్టుకుంటున్నారు. 21 రోజులు ఉత్సవాలు నిర్వహించడమే కాక భక్తుల నుంచి భారీ ఎత్తున సొమ్ములు వసూలు చేస్తున్నారు. ఆపై మరిన్ని రోజులు నిమజ్జనం వాయిదా వేస్తూ కలెక్షన్లపై దృష్టి పెడుతున్నారు. పోలీస్, జీవీఎంసీ, ఫైర్ విభాగాలు నిమ్మకు నీరు ఎత్తినట్లు వ్యవహరి స్తున్నాయి. దాంతో నిర్వాహకులు వసూళ్లపై పెట్టిన దృష్టి నిమజ్జనం పై పెట్టడం లేదు. పలు రకాలుగా వసూళ్లు చేస్తున్న నిర్వాహకులు నామమాత్రంగా నిమజ్జనం చేసి చేతులు దులుపుకుంటున్నారు. అరకొరగా నిమజ్జనం చేయడంతో భక్తులు లబోదిబోమంటున్నారు. దేవుని పేరు చెప్పి వ్యాపారం చేసుకుంటూ సగం సగం నిమజ్జనం చేయడం సరికాదంటూ భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అంతే కాక నిర్వాహకులు ఉత్సవాల సమయంలో భక్తులతో వాగ్వివాదాలు చేయడం కూడా పరిపాటిగా మారింది. దేవుని విగ్రహం వెనుక మత్తు పానీయాలు సేవించడం, ఎవరైనా ప్రశ్నిస్తే వారిపై దాడులు చేయడం అలవాటుగా మారింది. విగ్రహం ఎత్తు పై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. నిర్వాహకులు భారీ గణపతి అని చెబుతూ భక్తులను మోసగిస్తున్నారు. పీఠముతో పాటు విగ్రహం ను కలిపి ఎత్తు అంచనా వేస్తున్నారు. ప్రమాణాలను పాటించ కుండా (తరువాయి 2వ పేజీలో)

## విశాఖలో అంతర్జాతీయ టూరిజం ప్రాజెక్టులు




- కొత్తగా ఒబెరాయ్, మై ఫెయిర్స్ హోటళ్లు
- టూరిస్ట్ స్పాట్లు తెలిసేలా విరివిగా హోర్డింగ్‌లు పెట్టాలి
- భవిష్యత్తు అవసరాల దృష్ట్యా 10 వేల స్టార్ రేటింగ్ రూములు
- విజయనగరం, విశాఖ జిల్లాల అధికారులతో సమీక్షించిన స్పెషల్ సీఎస్ అజయ్ జైన్

**విశాఖపట్నం, జూలై 2, మేజర్ న్యూస్:** అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా విశాఖపట్టణంలో టూరిజం ప్రాజెక్టుల రూపకల్పన జరగాలని, భవిష్యత్తులో నిర్వహించబోయే ప్రతిష్టాత్మక కార్యక్రమాల నిమిత్తం స్టార్ రేటింగ్ కలిగిన 10 వేల రూములు అందుబాటులోకి రావాల్సి ఉందని రాష్ట్ర పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ పేర్కొన్నారు. బుధవారం జిల్లాకు విచ్చేసిన ఆయన విజయనగరం, విశాఖపట్టణం జిల్లాల అధికారులతో స్థానిక కలెక్టరేట్ మీటింగు హాలులో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తొలుత ఉమ్మడి జిల్లాల్లో చేపట్టబోయే టూరిజం ప్రాజెక్టులపై (తరువాయి 2వ పేజీలో)

## విశాఖపట్నం క్రూయిజ్ టెర్మినల్ నుంచి బయల్దేరిన ఎంవీ ఎంప్రెస్ షిఫ్






**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

విలాసవంతమైన క్రూయిజ్ లైనర్ ఎం.వి. ఎంప్రెస్ బుధవారం విశాఖపట్నం ఇంటర్నేషనల్ క్రూయిజ్ టెర్మినల్‌కు చేరుకుంది. విశాఖపట్నం నగరాన్ని క్రూయిజ్ టూరిజం రంగంలో ప్రముఖ గమ్యస్థానంగా అభివృద్ధి చేసే దిశగా ఇది మరో కీలక ఘట్టంగా (తరువాయి 2వ పేజీలో)

## నగరానికి రానున్న డబల్ డెక్కర్ బస్సులు

### ట్రయల్ రన్‌ను నిర్వహించిన అజయ్‌జైన్





**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

విశాఖ నగర ప్రజలకు, విహారయాత్రికులకు కొత్తగా డబుల్ డెక్కర్ బస్సులను విశాఖ నగరంలో త్వరలో అందుబాటులోకి వస్తాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ పేర్కొన్నారు. బుధవారం టూరిజం అభివృద్ధి కార్యక్రమాలపై విశాఖ జిల్లాకు విచ్చేసిన ఆయన విశాఖపట్నం, విజయనగరం జిల్లాల అధికారులతో విశాఖ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సమావేశం నిర్వహించిన అనంతరం సాగర్ నగర్ బీచ్ వద్ద ఏపీ ఈపీడీసిఎల్ కార్యాలయం ప్రాంగణంలో డబుల్ డెక్కర్ బస్సులను, సంబంధిత చార్జింగ్ స్టేషన్ ను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ త్వరలో ప్రజలు, (తరువాయి 2వ పేజీలో)

## అక్రమ నిర్మాణాలు కూల్చివేత



- 'సూర్య' కథనానికి స్పందన
- మధురవాడలో అక్రమ నిర్మాణాలు తొలగింపు

సూర్య ఎఫెక్ట్

**(మేజర్ న్యూస్, క్రైం బ్యూరో)**

"జోన్-2 టౌన్ ప్లానింగ్ లో అవినీతి జలగలు" పేరిట సూర్య దినపత్రికలో ప్రచురించిన వార్తా కథనానికి అధికారులు స్పందించారు. మధురవాడలో కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను గుర్తించి అధికారులు వాటిని కూల్చివేశారు. జీవీఎంసీ జోన్- 2 లో మధురవాడ కేంద్రంగా పలు అక్రమ నిర్మాణాలు యదేచ్ఛగా సాగుతున్నాయి. ఇక్కడ రెసిడెన్షియల్ ప్లాన్లతో కొనసాగుతున్న అడ్డుగోలు నిర్మాణాల సంఖ్య అంతకంతకు పెరుగుతూ ఉంది. స్టేడియం అనుకొని జాతీయ రహదారి పక్కన అక్రమ నిర్మాణాలు చేపట్టేసారు. రహదారి నిబంధనలకు విరుద్ధంగా కమర్షియల్ నిర్మాణం చేపట్టడంతో స్థానికులు కొందరు అధికారులకు ఫిర్యాదులు చేశారు. షాడో ఎమ్మెల్యే పేరుతో అనధికార (తరువాయి 2వ పేజీలో)

# అక్రమ నిర్మాణాలు కూల్చివేత

(మొదటి పేజీ తరువాయి)

నిర్మాణం జోరు సాగుతూ ఉండటంతో పట్టనట్లుగా వ్యవహరించారనే విమర్శలు కూడా వచ్చాయి. ఫిర్యాదులు వచ్చిన అధికారులు పట్టించుకోకపోవడంతో తీవ్ర విమర్శలు నెలకొన్నాయి. జోన్- 2 లో కింద స్థాయి సిబ్బందిదే హవా కొనసాగుతూ ఉండటంతో ఇక్కడ అక్రమ నిర్మాణాలు జోరు సాగుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా 5, 6, 7,8 వార్డులలో ఈ అక్రమ నిర్మాణాలు కొనసాగుతూనే ఉన్నాయి. స్టేడియం ప్రధాన రహదారి మార్గంలో ఎటువంటి అనుమతులు లేకుండా తాత్కాలిక కమర్షియల్ నిర్మాణం చెపెట్టేశారు. జోన్-2 టౌన్ ప్లానింగ్ అధికారులు అనధికారిక ప్లాన్లను మంజూరు చేసి విచ్చలవిడిగా అనుమతులు ఇచ్చేసారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ అక్రమ కమర్షియల్ నిర్మాణం లో లక్షలాది రూపాయలు చేతులు మారాయని బహిరంగ ఆరోపణలు కూడా వచ్చాయి. కొందరు నిర్మాణదారులు నియమ నిబంధనలను పక్కనపెట్టి అధికారుల సహకారంతో ఎటువంటి ప్లాను లేకుండా అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఎవరైనా నిలదీసి అడిగితే తమకు ఇంటి ప్లాను మంజూరు అయిందని చెబుతూ తప్పించుకుంటున్నారు. మరికొందరు అధికారులు మంజూరు చేసిన నకిలీ ఇంటి ప్లాను చూపించి తమ పని చేసుకుని పోతున్నారు. కబ్జా చేసిన భూములకు తప్పుడు పత్రాలు చూపించి అవి తమకి చెందిన గా చూపిస్తున్నారు. తర్వాత అక్కడ అనధికారికంగా ఎటువంటి అనుమతులు పొందకుండా నిర్మాణాలు చేపడుతున్నారు. అధికారుల సహకారం ఉంటే ఏమైనా చేయొచ్చు అనేదానికి స్టేడియం ఎదురుగా చేపడుతున్న అక్రమ నిర్మాణమే నిదర్శనంగా మారింది.

రెసిడెన్షియల్ ప్లాన్ల తో ఇక్కడ భారీగా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారు. ఉన్నతాధికారుల పేర్లు చెప్పి కిందిస్థాయి సిబ్బంది అడ్డంగా దోచేస్తున్నారు. అధికారులకు నిర్మాణ దారులకు బ్రోకర్లు ఈ మధ్య వర్తిత్వం చేస్తున్నారు. టిపిఓ కనుసన్నల్లో జోన్-2 లో భారీ అవినీతి దందా కొనసాగుతుందని ఆరోపణలు పెద్దఎత్తున వెల్లువెత్తుతున్నాయి. సచివాలయ సిబ్బంది కూడా వీరికి సహకరిస్తు ఉండటం విశేషం. అక్రమ ప్లాన్లతో ఈ నిర్మాణాలు సాగిస్తున్న వారికి అధికారులు పరోక్షంగా సహకరిస్తు ఉండటంతో నిర్మాణదారులు ఇష్టానుసారంగా రెచ్చిపోతూ భారీ భవంతులను నిర్మిస్తున్నారు. ఇక్కడ అధికారులకు అన్ని వివరాలు తెలిసినప్పటికీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. అధికారుల చేతి వాటంతో భవనాలు, కమర్షియల్ బిల్డింగ్ ల నిర్మాణాల జోరందుకున్నాయి. లంచాలకు అలవాటు పడ్డ అధికారులు నిర్మాణ దారులకు ఉచిత సలహాలు ఇస్తూ అడ్డంగా ఎలా నిర్మాణాలు చేపట్టాలో తెలియజేస్తున్నారు. ప్రతి నిర్మాణం దగ్గర నిర్మాణానికి అయ్యే మొత్తం ఖర్చును చూసుకొని దానికి తగినట్లుగా తమ వాటాను డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలో కూడా వస్తున్నాయి.

ఈ నేపథ్యంలోనే అక్రమ కట్టడాలపై సూర్య దినపత్రికలో వార్తా కథనాన్ని ప్రచురించడం జరిగింది. ఈ వార్తకు స్పందించిన అధికారులు మధురవాడలో స్టేడియం అనుకోని ఉన్న సమీప స్థలంలో అక్రమంగా నిర్మించిన కట్టడాన్ని కూల్చివేశారు.

## పట్టణంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే బేబినాయన



**బొబ్బిలి, జూలై 2, మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం, రాజానగర్ కాలనీలో "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమాన్ని బుధవారం ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) ప్రారంభం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బేబినాయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడిచిన సందర్భంగా గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సుపరిపాలన-తొలి అడుగు కార్యక్రమాన్ని బొబ్బిలి పట్టణంలోని రాజానగర్ కాలనీ లో పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మండల పట్టణ పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇన్చార్జ్ లు ప్రతి బూత్ లో డోర్ టు డోర్ సందర్శించాలని సూచించారు. సంవత్సరకాలంగా కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను ప్రజలకు చేరవేయాలని ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ వాళ్ళ సమస్యలు పరిష్కరించే దిశగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొబ్బిలి పట్టణ చైర్మన్ శ్రీ రాంబర్కి శరత్, టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## ముగిసిన మహిళా సర్పంచ్‌ల శిక్షణ కార్యక్రమం



**బొబ్బిలి, జూలై 2: మేజర్ న్యూస్:** గత మూడు రోజులుగా బొబ్బిలి మండల పరిషత్ సమావేశం హాలులో జరుగుతున్న మహిళా సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమాలు ముగిసాయని ఎంపిడిఓ పి. రవికుమార్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో బొబ్బిలి, తెర్లాం, రామభద్రపురం, బాడంగి మండలం నుంచి మహిళా సర్పంచ్ లు పాల్గొన్నారు. అలాగే ఈ కార్యక్రమంలో శిక్షణ ఇచ్చిన వారిలో ఆర్ఎన్ఎల్ తులసి, పాల్గొన్నారు. బొబ్బిలి మండల పరిషత్ సమావేశం హాలులో మహిళా సర్పంచ్ లకు రెండవ విడత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని ఎంపిడిఓ పి రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా ముఖ్యన కార్యనిర్వాహణ అధికారి విజయనగరం వారి ఆదేశాల మేరకు 3 వ తేదీ గురువారం నుంచి 5 వ తేదీ శనివారం వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఈ శిక్షణ కార్యక్రమంలో దత్తిరాజేరు, మెంటాడ, గజపతినగరం మహిళ సర్పంచ్ లు పాల్గొంటారని తెలిపారు.

(మొదటి పేజీ తరువాయి)

## వినాయకుడి పేరుతో వ్యాపారం

వినాయక విగ్రహం ఏర్పాటు చేయడం వలన ప్రమాదాలు జరిగితే బాధ్యత ఎవరిదని పలువురు ప్రశ్నిస్తున్నారు. గతంలో కూడా విగ్రహం కూలిపోయే ప్రమాదం ఉందని అంచనాకు వచ్చిన తర్వాత పోలీసు అధికారులు నిమజ్జనం దగ్గర ఉండి చేయించడం అందరికీ తెలిసిందే. ప్రచార సాధనాలలో ముమ్మర ప్రచారం చేస్తూ భక్తులను నమ్మిస్తున్నారు. సరైన పార్కింగ్ వసతులు లేక పోవడంతో దైవ దర్శనానికి వచ్చే భక్తులు వాహనాలు నిలిపేందుకు ఇక్కట్లు పడుతున్నారు. ప్రాంగణంలో ఎక్కడపడితే అక్కడ రకరకాల స్టాల్స్ పెట్టడంతో భక్తుల రాకపోకలకు కూడా ఇబ్బందులు కలుగుతున్నాయి. పోలీస్, జీవీఎంసీ, ఫైర్ శాఖల అధికారులు వసతులు ఉన్నాయా లేదా అని చూడకుండా అనుమతులు ఇస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎక్కడైనా ప్రభుత్వ శాఖల అధికారులు అన్ని విధాల పరిశీలించి ఆపై అనుమతులు ఇవ్వాలని భక్తులు కోరుతున్నారు.

## డబుల్ డెక్కర్ బస్సులు

విహారయాత్రికుల కొరకు హాఫ్ ఆన్ -హాఫ్ ఆఫ్ పేరుతో డబల్ డెక్కర్ బస్సులు సిటీ ఆఫ్ డెస్టినీ అయిన విశాఖ నగరంలో అందుబాటులోకి రానున్నాయన్నారు. అందుబాటులో ఉన్న రెండు డబుల్ డెక్కర్ బస్సులలో అన్ని సౌకర్యాలను , బస్సులకు సంబంధిత చార్జింగ్ స్టేషన్ ను క్షుణ్ణంగా పరిశీలించి బస్సుల ట్రయల్ రన్ ను నిర్వహించారు. త్వరలో అందుబాటులోకి రానున్న డబుల్ డెక్కర్ బస్సులు విశాఖపట్నం కి సరికొత్త బ్రాండింగ్ ను తీసుకొస్తాయని, టూరిజం ద్వారా విశాఖ నగరం మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ బస్సులన నిర్వహణపై ప్రత్యేక కార్యచరణ చేపట్టాలని, అలాగే ప్రయాణికులకు, విహారయాత్రికులకు బస్సులను తరచుగా అందుబాటులో ఉండేటట్లు నిర్వహణ చేపట్టాలన్నారు. గ్రేటర్ విశాఖపట్నం స్మార్ట్ సిటీ కార్పొరేషన్ లిమిటెడ్, టూరిజం శాఖ, సంయుక్తంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ వారి సౌజన్యంతో అందుబాటులోకి రానున్న ఈ డబుల్ డెక్కర్ బస్సులు త్వరలో విశాఖ నగరంలో అధికారికంగా ప్రారంభం కానున్నాయన్నారు. అనంతరం జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ మాట్లాడుతూ విశాఖ నగర ప్రజలకు, నగరానికి విచ్చేస్తున్న తీర్థ, విహారయాత్రికులకు ఈ డబుల్ డెక్కర్ బస్సులు మరింత సౌకర్యవంతంతో, ఆకర్షణీయతతో కూడిన ఆహ్లాదకర ప్రయాణానికి అనువుగా ఉంటాయన్నారు. ఈ బస్సులను స్కూల్ పిల్లల ఎక్స్పీరియన్స్ ట్రిప్పుల ప్రయాణానికి వినియోగిస్తే బాగుంటుందని ప్రత్యేక కార్యదర్శి కి తెలిపారు. సాంకేతికతతో కూడిన ఈ ఎలక్ట్రికల్ డబుల్ డెక్కర్ బస్సులను ప్రజలు వినియోగించుకునేందుకు సౌకర్యవంతంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టూరిజం అధికారి మాధవి, జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి, పర్యవేక్షక ఇంజనీర్ పి వి వి సత్యనారాయణ రాజు, స్మార్ట్ సిటీ మేనేజర్ ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో అంతర్జాతీయ టూరిజం ప్రాజెక్టులు

సమీక్షించి తగిన సూచనలు చేశారు. విజయనగరం జిల్లా భోగాపురం మండల పరిధిలో నిర్మించబోయే ఒబేరాయ్ హెూటల్, విశాఖపట్టణం జిల్లా భీమిలి మండల పరిధిలోని అన్నవరంలో నిర్మించబోయే మై ఫెయిర్స్ హెూటల్ నిర్మాణాలకు అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరితగతిన చేపట్టాలని, నిర్ణీత సమయంలోగా ఆయా కంపెనీలకు భూమిని అందజేయాలని ఉమ్మడి జిల్లాల రెవెన్యూ అధికారులను ఆదేశించారు.

కనెక్టింగ్ రోడ్లను వేయాలని, విద్యుత్ సౌకర్యం కల్పించాలని సూచించారు. గోస్తనీ నది నుంచి పైప్ లైన్ల ద్వారా ఆయా హెూటళ్ల తాగునీటి అవసరాలకు తగ్గట్టుగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భూసేకరణ ప్రక్రియ, ఇతర సాంకేతిక అంశాలను త్వరితగతిన పూర్తి చేయాలని, ఇతర అంశాల్లో ఆయా కంపెనీల యాజమాన్యాలకు నిబంధనలకు అనుగుణంగా ఉమ్మడి జిల్లాల అధికారులు పూర్తి సహాయ, సహకారాలు అందించాలని సూచించారు. అనంతరం విశాఖపట్టణం జిల్లాలో చేపట్టబోయే టూరిజం ప్రాజెక్టులు, పర్యాటక శాఖ పరిధిలో ఉన్న భూముల క్రమబద్ధీకరణ అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. భవిష్యత్తులో వినూత్న రీతిలో పర్యాటకులను ఆకర్షించే విధంగా ప్రాజెక్టులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. నగర పరిధిలోకి వచ్చే పర్యాటకులకు స్థానిక టూరిస్ట్ స్పాట్లు తెలిసేలా విరివిగా హెూర్డింగ్లు పెట్టాలని, ఎక్కడికక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని చెప్పారు. అడ్వెంచర్, వాటర్ స్పోర్ట్స్, క్రూయిజ్, ఇతర విభిన్న టూరిజం ప్రాజెక్టుల గురించి అందరికీ అవగాహన కలిగే అధికార యంత్రాంగం వినూత్న రీతిలో చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. పర్యాటకుల సంఖ్య పెరిగేలా, స్థానికంగా ఎక్కువ రోజులు గడిపేలా చర్యలు తీసుకోవాలన్నారు. హెూటళ్లలో ఆక్యుపెన్సీ పెరిగేలా చర్యలు చేపట్టాలని సూచించారు. సమీక్షలో భాగంగా ఆర్కె బీచ్, రుషికొండ, మధురువాడ, భీమిలి, కాపులుప్పాడ, దబ్బంద, ఎండాడ, యారాడ తదితర ప్రాంతాల్లో చేపట్టబోయే ప్రాజెక్టులపై, భూసేకరణ ప్రక్రియపై జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పెషల్ సీఎస్ కు వివరించారు. ఈ సమావేశంలో విశాఖపట్టణం జిల్లా కలెక్టర్ తో పాటు, వీఎంఆర్డీఏ కమిషనర్ కె. విశ్వనాథన్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, జేసీ కె. మయూర్ అశోక్, విజయనగరం జేసీ సేతుమాధవన్, ఒబెరాయ్, మై ఫెయిర్స్ హెూటళ్ల ప్రతినిధులు శంకర్, మనోజ్, విజయనగరం ఆర్డీవో కీర్తి, భీమిలి ఆర్డీవో సంగీత్ మాథుర్, టూరిజం ఆర్డీ జగదీశ్, టూరిజం అధికారిణి మాధవి, విద్యుత్ శాఖ ఎస్.ఈ. శ్యాంబాబు, వివిధ విభాగాల ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంవీ ఎంప్రెస్ షిప్

నిలిచింది. ఈ సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ మరియు జిల్లా పాలనా యాంత్రాంగం సంయుక్తంగా ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కేంద్ర పోర్టు నౌకా జలరవాణా శాఖామంత్రి శర్బానంద సోనోవాల్ వర్చువల్ గా క్రూయిజ్ షిప్ ను జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ నగరం పర్యాటక అభివృద్ధి మరియు ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. దేశవ్యాప్తంగా క్రూయిజ్ టూరిజం ను అభివృద్ధి పరచడంలో కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని కేంద్ర పోర్టులు నౌకా జలరవాణా శాఖ సహాయ మంత్రి శంతను ఠాకూర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలియజేసి రాష్ట్రంలో క్రూయిజ్ టూరిజాన్ని అభివృద్ధి చేయడంలో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం పర్యాటక సర్క్యూట్లు మరియు హబ్‌లను అభివృద్ధి చేయడంపై చురుకైన చర్యలు చేపట్టిందని రాష్ట్ర పర్యటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. భవిష్యత్‌లో విశాఖపట్నంలో ఇంకా చాలా క్రూయిజ్ షిప్‌లు వస్తాయని ఆకాంక్షించారు. ఎం.వి. ఎంప్రెస్ ఫ్లాగ్ ఆఫ్ కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ క్రూయిజ్ టూరిజం చరిత్రలో ఒక చారిత్రక ఘట్టమని కేంద్ర పోర్టు నౌకా మరియు జలరవాణా షాఖ కార్యదర్శి టీకే రామచంద్రన్ అన్నారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయగలదని, మారీటైం ఇండియా విజన్ కు అనుగుణంగా ఉందని తెలియజేశారు.

విశాఖపట్నం పోర్ట్‌కి మరిన్ని క్రూయిజ్ లైనర్లు రావాలని ఆకాంక్షిస్తూ, అందుకు గానూ రాష్ట్ర ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని పర్యాటక అండ్ సాంస్కృతిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదరి అజయ్ జైన్ తెలిపారు.

విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్పర్సన్, డా. ఎం. అంగముత్తు, ,మాట్లాడుతూ ప్రధానమంత్రి క్రూయిజ్ టూరిజం అభివృద్ధి లక్ష్యాన్ని గుర్తుచేస్తూ, ముఖ్యమంత్రి ఆలోచన ప్రకారం ప్రతి 50 కిలోమీటర్లకు ఒక సముద్ర సంబంధిత కేంద్రంగా, షిప్ బిల్డింగ్, స్కిల్ డెవలప్‌మెంట్, కోస్టల్ లేదా క్రూయిజ్ టూరిజం కేంద్రాలుగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. ప్రతి సంవత్సరం 5,000 మంది విద్యార్థులకు క్రూయిజ్ ఆధారిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ కల్పించి, వారిని ఉపాధి అవకాశాలకు సిద్ధం చేస్తామని వెల్లడించారు. దీనివల్ల తీరప్రాంతాల సమాజ ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా, రాష్ట్ర ప్రభుత్వంతో మరియు కేంద్ర మంత్రిత్వ శాఖలతో కలిసి ఆంధ్ర ప్రదేశ్‌కు ప్రత్యేక క్రూయిజ్ డైలాగ్ నిర్వహించాలని ప్రణాళిక ఉందన్నారు. కార్యక్రమంలో భాగంగా, ఎం.వి. ఎంప్రెస్ షిప్‌లో ప్రయాణించే కుటుంబాలకు బోర్డింగ్ పాస్‌లు అందజేశారు. ఈ కార్యక్రమానికి విశాఖపట్నం పార్లమెంట్ సభ్యులు ఎం. శ్రీభరత్, రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేశ్, విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, టూరిజం ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఐఏఎస్, విశాఖ జిల్లా కలెక్టర్ ఎం. హరేందిర ప్రసాద్, హాజరయ్యారు.




## ఘనంగా ప్రారంభమైన సుపరిపాలనలో తొలి అడుగు



**నర్సీపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ప్రారంభమైన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నర్సీపట్నం నియోజకవర్గంలో ఘనంగా ప్రారంభమైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో బూత్ కన్వీనర్లు, ఇన్‌చార్జ్‌లు, మండల నాయకుల సమక్షంలో శివపురంలోని లియో గ్రాండ్ వేదికగా ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్పీకర్ తనయుడు, కౌన్సిలర్ చింతకాయల రాజేష్ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ప్రజలకు సమర్థవంతమైన పాలన అందించేందుకు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి, గత ఏడాది కాలంలో ప్రభుత్వం చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించడంతో పాటు వారి సమస్యలను తెలుసుకోవాలనే ఉద్దేశ్యంతో నిర్వహించబడుతోందని అన్నారు. కూటమి ప్రభుత్వం గత ఏడాది కాలంలో పింఛన్లు పెంచి నెలకు 64 లక్షల మందికి రూ.2720 కోట్ల మేరగా పంపిణీచేసిందని, ఏడాదిలో మొత్తంగా రూ.34 వేల కోట్ల వ్యయం జరిగినట్టు చెప్పారు. అలాగే, 16,347 పోస్టులతో డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయడం ద్వారా మొదటి సంతక హామీని నెరవేర్చిన ప్రభుత్వం ఇదేనని తెలిపారు. దీపం-2 పథకం కింద మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం ద్వారా ఇప్పటివరకు కోటి సిలిండర్లు పంపిణీ కాగా, ఈ పథకం అమలుకు ఏటా రూ.2684 కోట్లు ఖర్చవుతోందన్నారు. గత ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్టును రద్దు చేయడం, అధికారంలోకి రాగానే రోడ్లపై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని చేపట్టి ఇప్పటివరకు రూ.1200 కోట్లతో 20 వేల కి.మీ. రోడ్లను బాగుచేయడం, 203 అన్న క్యాంటీన్లతో పాటు మరో 61 అన్నా క్యాంటీన్లు సిద్ధంగా ఉండటం, చెత్త పన్ను రద్దు చేసి పేరుకుపోయిన 83 లక్షల మెట్రిక్ టన్నుల చెత్తను తొలగించడం వంటి కీలక చర్యలు చేపట్టినట్టు వివరించారు. అనకాపల్లి జిల్లాలో రూ.1.85 లక్షల కోట్లతో ఎనిపిసి గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుకు శంకుస్థాపన జరగడం, విశాఖ స్టీల్ ప్లాంట్‌కు రూ.11,400 కోట్లు కేంద్ర ప్యాకేజ్ మంజూరు కావడం, విశాఖపట్నాన్ని కేంద్రంగా మార్చి సౌత్ కోస్ట్ రైల్వే జోన్ ఏర్పాటు చేయడం, జనరల్ మేనేజర్‌గా సందీప్ మాథుర్ నియామకం వంటి అంశాలు ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని పేర్కొన్నారు. నర్సీపట్నం నియోజకవర్గంలోని గ్రామాల్లో సీసీ రోడ్లు, బిటుమిన్ రోడ్లు, కల్వర్టులు, స్మశానాల అభివృద్ధి, సాగునీటి పథకాలు, పాఠశాలల అభివృద్ధి, మున్సిపాలిటీలో రోడ్ల నిర్మాణం వంటి అభివృద్ధి పనులకు ఇప్పటివరకు రూ.118 కోట్లను ఖర్చు చేసి ప్రజలకు మెరుగైన వసతులు కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాండవ ప్రాజెక్ట్ చైర్మన్ కరక సత్యనారాయణ, జడ్పిటిసి సభ్యురాలు సుకల రమణమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ, నాలుగు మండలాల టీడీపీ అధ్యక్షులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ కలిసిన శేఖర్



**పరవాడ, జూలై 2, మేజర్‌న్యూస్:** తాడేపల్లి క్యాంపు కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసిన పెందుర్తి నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు పెదిశెట్టి శేఖర్. ఈ సందర్భంగా పెందుర్తి నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీని బలోపేతం చేసేందుకు కష్టించి పని చేయాలని అధినేత జగన్మోహన్ రెడ్డి ఆదేశించారని శేఖర్ తెలిపారు. జగన్ కలిసిన వారిలో శేఖర్ తో పాటు ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి తదితరులు ఉన్నారు.

## రైతులకు విత్తనాల పంపిణీ



**సబ్బవరం, జూలై 2, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం మొగలిపురం గ్రామంలో ఈరోజు రైతులకు ఖరీఫ్ సీజన్ కు సంబంధించి వరి విత్తనాలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏపీ ఆయిల్ ఫెడ్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు గండి బాబ్జి విచ్చేశారు. రైతులకు విత్తనాలు పంపిణీ చేశారు. మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జి మాట్లాడుతూ.. సబ్సిడీపై ప్రభుత్వం అందించే వరి విత్తనాలను రైతులు ఉపయోగించుకోవాలని సూచించారు. కూటమి ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీ మేరకు వారికి అవసరమైన విత్తనాలు, ఎరువులు నిర్ణీత సమయంలో సరఫరా చేస్తుందన్నారు. ఎన్నికల్లో రైతాంగానికి ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ పథకాన్ని త్వరలో అమలు చేయనున్నట్లు గండి బాబ్జి పేర్కొన్నారు. "సబ్సిడీపై ఇచ్చిన విత్తనాలు."ఎం టి యు 1224(మైత్రి సాంబ) 25 కేజీలు-850/-, బి పి టి 3291(సోనా మసూరి)-30 కేజీలు-970/-, బిపిటి 5204(సాంబమ సూరి) 25 కేజీలు-830/-, ఎం టి యు 1121(శ్రీ ధృతి) 30 కేజీలు-970/-,మొదలగు రకాలు సబ్సిడీపై అందించడం జరిగింది..

## అంతర్జాతీయ సహకార దినోత్సవం



**సబ్బవరం, జూలై 2, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామంలో అంతర్జాతీయ సహకార దినోత్సవం సందర్భంగా సబ్బవరం శ్రీ దుర్గాంబ పిఏసిఎస్ యొక్క ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. ఈ కార్యక్రమంలో సంఘం యొక్క పర్సన్ ఇంచార్జ్ పి వీఎస్ శాస్త్రి, సంఘం సీఈవో గొంప రమణ, సిబ్బంది జి దేవుడు, రామకృష్ణ, రాజు, శేఖర్, రామకృష్ణ మరియు సంఘ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలి




**నర్సీపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** ధరలు భారీగా పెరిగిపోయి ప్రజలు బ్రతకడం ఇబ్బందిగా ఏర్పడిన పరిస్థితుల్లో విద్యుత్ చార్జీలు పెంచి ప్రజల నెత్తిన పెద్ద భారం కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని సిపిఐ నాయకులు అన్నారు. ప్రజలపై పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీల భారాన్ని తొలగించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. స్థానిక బ్యాంక్ కాలనీ వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, కేంద్ర బిజెపి ప్రభుత్వం ఏకపక్ష నిర్ణయాలతో అదానీ స్మార్ట్ మీటర్లు కుంభకోణం, బిజెపి రాష్ట్ర ప్రభుత్వాలు తప్ప, ప్రతిపక్ష పార్టీల రాష్ట్ర ప్రభుత్వాలకు అదానీ, మోడీ జోడీలతో ఒప్పందం చేసుకొని ప్రజలను, చిన్న పరిశ్రమలను వ్యవసాయ రైతాంగాపై అధిక భారం పడుతుందని మండిపడ్డారు. రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఈనెల 5న అనకాపల్లి జిల్లా కేంద్రం, నర్సీపట్నం డివిజన్ కేంద్రం ఈ రెండు చోట్ల విద్యుత్ కార్యాలయాల వద్ద ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అదానీ స్మార్ట్ మీటర్లు ఒప్పందం రద్దు చేసే వరకు మేధావులు, ప్రజలు, పార్టీ నాయకులు, సభ్యులు ఈ ఆందోళనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాలేపల్లి వెంకటరమణ, జి.గురుబాబు, సీనియర్ నాయకులు శివలంక కొండలరావు, జిల్లా సమితి సభ్యులు గుడాల రాధాకృష్ణ, చోడే శ్రీనివాసరావు, అంకంరెడ్డి చిన్నయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సరకాలం కూటమి పాలనపై ఇంటింటా కరపత్రాలు పంపిణీ





**నర్సీపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** ఏపీ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం సంవత్సర పాలనపై "సుపరిపాలనలో తొలి అడుగు" ఇంటింటా ప్రచార కార్యక్రమం బుధవారం నర్సీపట్నం మున్సిపాలిటీ 26వ వార్డులో ప్రారంభమైంది. స్పీకర్ సతీమణి చింతకాయల పద్మావతి, తనయుడు రాజేష్ ఈ కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రచారం నిర్వహించారు. వర్షాన్ని సైతం లెక్కచేయకుండా "సుపరిపాలనలో తొలి అడుగు" ఉద్దేశాన్ని వివరించారు. పథకాలు అమలుపై ముద్రించిన కరపత్రాలను అందజేశారు. ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, వారి సమస్యలపై సమాచారాన్ని సేకరించారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు ఆదేశాల మేరకు ప్రతి ఇంటికి డోర్ టు డోర్ కార్యక్రమాన్ని నిర్వహించామన్నారు. కూటమి ప్రభుత్వ తొలి సంవత్సరానికి ప్రజలు మంచి స్పందన ఇస్తున్నారని తెలిపారు. ప్రస్తుతం అమలవుతున్న సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా, "తల్లికి వందనం" ద్వారా అర్హత ఉన్న ప్రతి తల్లి బ్యాంక్ ఖాతాల్లో పిల్లల సంఖ్యను అనుసరించి నిధులు జమవుతున్నాయని పేర్కొన్నారు. అలాగే, దీపం పథకం, డీఎస్సీ ద్వారా యువతకు ఉద్యోగాలు, ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, త్వరలోనే రైతు భరోసా నిధులు అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. అన్న క్యాంటీన్ల స్థాపన, 4000 రూపాయల పింఛన్ పంపిణీ కూడా జరుగుతోందని పేర్కొన్నారు. నర్సీపట్నం మున్సిపాలిటీలో గతంలో సమస్యల సమయంలో రూ. 21 కోట్లతో సిసి రోడ్లు, డ్రైనేజీ, స్మశానాల అభివృద్ధి చేపట్టామని చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొరుప్రోలు శ్రీను, వార్డు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షాకాలంలో పరిశుభ్రంగా ఉండాలని సూచన

### జిల్లా పంచాయతీ అధికారి సందీప్




**కశింకోట, జూలై 2, మేజర్‌న్యూస్:** వర్షాకాలంలో అందరూ పరిశుభ్రంగా ఉండాలని జిల్లా పంచాయతీ అధికారి సందీప్ అన్నారు. మండలంలోని బయ్యవరం గ్రామాన్ని బుధవారం ఉదయం జిల్లా పంచాయతీ అధికారి సందర్శించారు. గ్రామ వీధుల్లో తిరిగి రోడ్లను పరిశీలించారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో శానిటేషన్ సరిగా జరుగుతుందా లేదా అని ఆరా తీశారు. పారిశుద్ధ్య కార్మికుల పనితీరును గ్రామస్తులు అడిగి తెలుసుకున్నారు. చెత్త సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలించి అక్కడ జరుగుతున్న పనితీరును తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం బయ్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. వర్షాకాలంలో విద్యార్థులు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు. బురదలో నడిచేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అంటురోగాలు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఈ. సందీప్ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జివి రమణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ ఆరిపాక వీరబ్రహ్మం, బయ్యవరం పంచాయతీ కార్యదర్శి డి. బాబురావు, తాళ్లపాలెం పంచాయతీ కార్యదర్శి ఎన్. సత్యారావు, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలోనే సంక్షేమం, అభివృద్ధి



**పూసపాటిరేగ, జూలై 2, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది వ్యవధిలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని ప్రగతి పదంలో నడిపించారని మార్కెఫెడ్ రాష్ట్ర చైర్మన్, నెల్లిమర్ల తెదేపా నియోజకవర్గం ఇంచార్జ్ కరోతు బంగారు రాజు అన్నారు. నియోజకవర్గంలో తొలిరోజైన బుధవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా పూసపాటిరేగ మండలంలోని కనిమెల్ల గ్రామంలో ఇంటింటి ప్రచారాన్ని బంగారు రాజు తెలుగు తమ్ముళ్లతో కలిసి నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలతో పాటు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. స్వాతంత్ర దినోత్సవ రోజున కూడా మహిళలకు ఇచ్చిన మాట ప్రకారం ఉచిత బస్సు ప్రయాణించే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని, మహిళలను అన్ని రంగాల్లో ఉన్నత స్థితిలోకి తీసుకువెళ్లడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా బంగారాజు ఇంటింటి ప్రచార కార్యక్రమంలో దిశా నిర్దేశం చేశారు. అదేవిధంగా పాడో అగ్రహారం పంచాయతీలో కూడా తెలుగు తమ్ముళ్లు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించగా క్లస్టర్, బూతు స్థాయిలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చంద్రన్న పాలనలో రాష్ట్రానికి పూర్వ వైభవం:ఎమ్మెల్యే కిమిడి



**చీపురుపల్లి జూలై 2 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలనలో అభివృద్ధి పరుగులుతీస్తూ రాష్ట్రానికి పూర్వవైభవం తీసుకువస్తారని స్థానిక ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు చెప్పారు. తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండలంలోని నిమ్మలవలస, గుణిదాం గ్రామాల్లో ఆయన బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యుత్తమ పాలన అందజేస్తున్న ముఖ్యమంత్రిగా కేంద్ర స్థాయిలో చంద్రబాబు నాయుడుకి గుర్తింపు లభిస్తుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు సూపర్ సిక్స్ పథకాలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ప్రజల కష్టాలకు చేరువగా వారి సమస్యలను తెలుసుకుంటూ ఎప్పటికప్పుడు సుపరిపాలన కొనసాగిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రధానమంత్రి మోడీ సైతం చంద్రబాబు పరిపాలనకు కితాబ్ నిచ్చారని ఆయన చెప్పారు. ప్రజలకు ఇచ్చిన హామీల మేరకు ఇప్పటికే సంక్షేమ పథకాలను అమలు జరిపి రాష్ట్రంలో మహిళలకు రైతులకు ఇచ్చిన వాగ్దానాలను చంద్రబాబు నిలబెట్టుకున్నారన్నారు. ఈ సందర్భంగా ఏడాది కాలంలో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలను, పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో చీపురుపల్లి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రౌతు కాము నాయుడు, దన్నాన రామచంద్రుడు, మొగసాల రమేష్, అమ్మారావు, లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.




## గ్రామాలకు మౌలిక సౌకర్యాలు కల్పిస్తాం: మంత్రి శ్రీనివాస్



**గంట్యాడ, (విజయనగరం) జూలై 2, మేజర్ న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ఎంఎస్ఎమ్ఈ, సెర్ప్, ఎన్నారై వ్యవహారాల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ అన్నారు. మధుపాడ గ్రామస్తుల 30 ఏళ్ల కలను నెరవేరుస్తూ, విశాఖ మేయర్ పీలా శ్రీనివాసరావుతో కలిసి గంట్యాడ మండలంలో నిర్మించిన రెండు రహదారులను బుధవారం మంత్రి ప్రారంభించారు. కృష్ణాపురం హెడ్ వాటర్ వర్క్స్ నుంచి మధుపాడ జంక్షన్ వరకు రూ.134.83 లక్షలతో నిర్మించిన రహదారిని, అదేవిధంగా మధుపాడ జంక్షన్ నుంచి విజయనగరం రహదారి వరకు రూ. 129 లక్షలతో నిర్మించిన రహదారిని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామస్తుల ఏళ్లనాటి కలను నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. సుమారు 30 ఏళ్లు నుంచీ ఈ రహదారి మరమ్మతులకు గురికావడంతో, గ్రామస్తులు చాలా ఇబ్బంది పడ్డారని చెప్పారు. వారి సమస్యలను దూరం చేయడానికి విశాఖ కార్పొరేషన్ సహకారంతో ఈ రహదారిని నిర్మించడం జరిగిందని చెప్పారు. దీనిని సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు మాట్లాడుతూ, మధుపాడ గ్రామస్తుల సమస్యలను తెలుసుకొని ఈ రహదారిని నిర్మించడం జరిగిందన్నారు. విశాఖ నగరానికి తాటిపూడి నుంచి త్రాగునీటిని తీసుకోవడం జరుగుతోందని అందుకు కృతజ్ఞతగా సమీప గ్రామమైన మధుపాడకు ఈ రహదారిని నిర్మించామని చెప్పారు. మరో రెండు కిలోమీటర్ల మేర నిర్మించాల్సిన రహదారిని కూడా త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. డిసిసిబి చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు కిమిడి నాగార్జున మాట్లాడుతూ, మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు నాయకత్వంలో జిల్లా అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఇచ్చిన ఆదేశాల మేరకు, సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ నీలకంఠేశ్వర రెడ్డి, ఎంపీడీవో రమణమూర్తి ఇతర అధికారులు, కూటమి నాయకులు కొండపల్లి కొండలరావు, భాస్కర్ నాయుడు, రవికుమార్, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాల నియంత్రణ



**నెల్లిమర్ల, జూలై 2, మేజర్ న్యూస్:** సీసీ కెమెరాల ఏర్పాటుతో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్టపడుతుందని ఎస్ఐ బి గణేష్ అన్నారు. నెల్లిమర్ల మండలం పూతికపేటలో జనసేన నాయకులు యడ్ల గోవిందరావు, పతివాడ శ్రీనివాసరావు బుధవారం ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్ఐ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేస్తే అపరిచిత వ్యక్తులు సమాచారం తెలుసుకోవడం పాటు దొంగతనాలను నిరోధించొచ్చని చెప్పారు. ఒక్కో సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని తెలిపారు. మిగతా ప్రాంతాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని కోరారు.

## లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టాలి

### విజయనగరం జిల్లా ఎస్పీ వకుల్ జిందల్



**విజయనగరం క్రైమ్, జూలై 2, మేజర్ న్యూస్:** విజయనగరం జిల్లాలో ఈ నెల 5న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే విధంగా సంబంధిత పోలీసు అధికారులు, సిబ్బంది అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ - ఈ నెల 5న జిల్లాలోని వివిధ న్యాయ స్థానాల్లో నిర్వహించే జాతీయ లోక్ అదాలత్లో ఎక్కువ కేసులు పరిష్కారం (రాజీ) అయ్యే విధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పోలీసు స్టేషను పరిధిలో నమోదైన కేసుల్లో ఇరు వర్గాలు రాజీ అయ్యేందుకు అవకాశం ఉన్న కుటుంబ వివాదాలు, ఆస్తి తగాదాలు, చిన్న క్రిమినల్ కేసులు, ట్రాఫిక్ కేసులు, ఇతర కాంపౌండు కేసులను ముందుగా గుర్తించాలన్నారు. ఆయా కేసుల్లో ఇరు వర్గాలతో సంప్రదించి, సమావేశాలు నిర్వహించి, వారు రాజీ అయ్యే విధంగా మానవతా దృక్పదంతో వ్యవహరించాలన్నారు. ఇందుకుగాను పోలీసు స్టేషను స్థాయిలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రతీ రోజూ లోక్ అదాలత్లో పరిష్కారమయ్యే కేసులను సంబంధిత అధికారులను పర్యవేక్షించాలని, ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలన్నారు. కేసుల్లోని ఇరు వర్గాలపై ఒత్తిడి లేకుండా, సహకారాత్మక వాతావరణంలో రాజీ అయ్యేలా వారిని ప్రోత్సహించాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేస్తే కేసులు త్వరగా, సానుకూలంగా రాజీ అయ్యే అవకాశాలు పెరుగుతాయన్నారు. ఎక్కువ కేసులు లోక్ అదాలత్లో పరిష్కారమయ్యే విధంగా చర్యలు చేపట్టడం వలన న్యాయ వ్యవస్థపై భారం తగ్గి, బాధితులకు సత్వర న్యాయం లభిస్తుందన్నారు. అదే విధంగా నాన్ బెయిలబుల్ వారెంట్లను ఎగ్జిక్యూట్ చేయడంలో సంబంధిత పోలీసు అధికారులు చొరవ చూపాలన్నారు. వారంట్లను ఎగ్జిక్యూట్ చేసేందుకు ప్రత్యేక బృందాలు నియమించి, వారంట్లు ఎగ్జిక్యూట్ అయ్యే విధంగా చూడాలన్నారు. ఎగ్జిక్యూట్ అవ్వని నాన్ బెయిలబుల్ వారంట్లలో వారికి ష్యూరిటీగా నిలిచిన వ్యక్తులను ఆయా కోర్టుల్లో హాజరుపర్చాలని, వారిపై తదుపరి చర్యలు న్యాయ స్థానాలు తీసుకొనే విధంగా సంబంధిత పోలీసు అధికారులు చర్యలు చేపట్టాలని అధికారులను జిల్లా ఎస్పీ వకుల్ జిందల్ ఆదేశించారు.

## డెంగీ జ్వరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**కొత్తవలస, జూలై 2, మేజర్ న్యూస్:** మండలంలోని వియ్యంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల 8 సచివాలయాల ప్రజలు వర్షాకాలం లో సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గునియా, వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యాధికారి తెలిపారు. వైద్యాధికారి ఆదేశాలు మేరకు తుమ్మికాపల్లి లో సిబ్బంది, ఆశ వర్కర్స్ డెంగీ వ్యాధి మాసోత్సవ అవగాహనా ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. హెల్త్ అసిస్టెంట్ ఎల్. సత్యారావు ప్రజలు కి ఆరోగ్య విద్య అందిస్తూ ఇంటి ముందు నీరు నిల్వ ఉండరాదని, ప్రతీ వారం గోలేలు, కుండీలు కడిగి అరబెట్టాలని, ఫ్రైడే డ్రై డే పాటించాలని తెలిపారు. డెంగీ దోమలు మంచి నీటిలోనే పెరుగుతాయని, పగలే కుడతాయని తెలిపారు. ఇంటి పరిసరాలలో టైర్లు,కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ డబ్బాలు ఉండరాదని తెలిపారు. పీహెచ్సి లో టైఫాయిడ్, మలేరియా, డెంగీ టెస్ట్ లు అందుబాటులో ఉన్నాయని, తెలిపారు. పరిసరాల పరిశుభ్రత - మనందరి బాధ్యత, దోమలు పుట్టరాదు - కుట్టరాదు, దోమతెరలు వాడండి -డెంగీ వ్యాధిని నివారించండి. ఫ్రై డే డ్రై డే పాటించండి -దోమలు నుండి రక్షణ పొందండి. ఈ కార్యక్రమం లో హెల్త్ సూపర్ వైజర్ ఈశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్ సత్యారావు, ఎమ్. ఎల్. హెచ్. పి. కామేశ్వరి, ఏ. ఎన్. ఎమ్. జ్యోతి, ఆశ వర్కర్స్ వెంకట లక్ష్మి, జగదీశ్వరి, విజయలక్ష్మి, దత్తి లక్ష్మి, 104 సిబ్బంది పాల్గొన్నారు.




## పేదప్రజలకు "సీఎం సహాయ నిధి" ఒక వరం



**శ్రీకాకుళం టౌన్, జూలై 2, మేజర్‌న్యూస్:** స్థానిక విశాఖ కోలనీ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు. శంకర్, అర్హులకు సీఎం సహాయ నిధిని అందజేసి మాట్లాడుతూ అత్యవసర వైద్య చికిత్స అవసరమైతే, పేదలకు సాయం అందించటంలో ముఖ్యమంత్రి నారా.చంద్ర బాబు నాయుడు, ప్రత్యేక ద్రుష్టి సారిస్తున్నారని, రాష్ట్రంలోని పేద, మధ్యతరగతి కుటుంబాలు సీఎంఆర్ఎఫ్‌తో లబ్ది పొందాయని, ఆరోగ్య శ్రీ పరిధిలో లేని చికిత్సలు, ఆర్థిక స్థోమత లేని పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందన్నారు. ప్రాణాపాయంలో ఎవరున్నా సరే.. వైద్య చికిత్స అత్యవసరమని గుర్తించిన ప్రజా ప్రభుత్వం ఎల్వోసీల జారీని వేగవంతం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావటం, పేద ప్రజలకు భరోసా అని, సీఎం సహాయ నిధిని వైద్య నిమిత్తం ఖర్చు చెయ్యాలని, పేద ప్రజలకు సీఎం సహాయ నిధి ఒక వరమన్నారు. సీఎం సహాయ నిధిలో భాగముగా పదమూడు మంది లబ్ధిదారులకు 7,46,851 రూపాయల చెక్కులను అందించారు. అనంతరం లబ్ధిదారులు మాట్లాడుతూ ఆర్థిక స్థోమతలేని మాకు సహాయాన్నందించిన రాష్ట్ర ముఖ్యమంత్రికి, అందుకు సహకారాన్నందించిన నియోజకవర్గ ఎమ్మెల్యే గొండు. శంకర్ కు ప్రత్యేక ధన్యావాదాలని భావోద్వేగంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబ సభ్యులు, నగర, మండల, గ్రామ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, డివిజన్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## వంశధార నీటిని విడుదల చేసిన జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు



**నరసన్నపేట, జూలై 2, మేజర్‌న్యూస్:** హీరమండలం వంశధార ప్రాజెక్టు గొట్టా బ్యారేజి నుంచి ఎడమ ప్రధాన కాలువ ద్వారా గేట్లు ఎత్తి సాగు నీటిని పాతపట్నం శాసన సభ్యులు మామిడి గోవింద రావు, నరసన్న పేట శాసన సభ్యులు బగ్గు రమణ మూర్తితో కలసి జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ఉదయం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ కు వ్యవసాయ పనులకు రైతులకు ఇబ్బందులు లేకుండా సకాలంలో సాగునీరు అందిస్తున్నట్లు తెలిపారు. ఎడమ ప్రధాన కాలువ నుంచి సుమారు 500 క్యూసెక్ ల నీటిని విడుదల చేసినట్లు స్పష్టం చేశారు. సాగు నీటి సమస్య లేకుండా శివారు ప్రాంతాలకు అందే విధంగా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం గొట్టా బ్యారేజ్ నీటి నిల్వలు, ఔట్ ఫ్లో నీటి పారుదలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, వంశధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ రవీంద్ర బాబు, బిఆర్ వంశధార ప్రాజెక్ట్ సూపరిండెంట్ స్వర్ణ కుమార్, ఆర్డీవో ఎం .కృష్ణ మూర్తి, నీటి సంఘం అధ్యక్షులు యేళ్ళ నాగేశ్వర రావు, టెక్కలి, నరసన్న పేట బిఆర్ వంశధార ప్రాజెక్ట్ కార్యనిర్వహక ఇంజనీర్లు శేఖర్ బాబు, సీతారాం నాయుడు, డి ఈ సరస్వతి, తదితరులు, పాల్గొన్నారు.

# నిర్దేశిత లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



**హీరమండలం/శ్రీకాకుళం, జూలై 2, మేజర్‌న్యూస్:** ప్రజలకు రెవిన్యూ సేవలు అందించడంలో నిర్దేశించిన లక్ష్యాలను చిత్తశుద్ధితో సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. సారవకోట మండలం కలట గ్రామంలోని విజయ గార్డెన్స్ కళ్యాణ మండపంలో టెక్కలి డివిజన్లోని తాసిల్దార్లు, ఉప తాసిల్దార్లు, హెచ్.డి.టీలు, ఆర్ ఎస్ డిటీలు, మండల సర్వేయర్లు, వి.ఆర్.ఓ లతో రెవెన్యూ అంశాలపై డివిజన్ స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలాల వారిగా ప్రజా సమస్యల పరిష్కార వినతులు , 22 ఎ నిషేధ భూముల వివరాలు , ఇళ్ల స్థలాల రీ వెరిఫికేషన్, తదితర రెవిన్యూ అంశాల ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతీ ఒక్కరికి అందించడానికి మొదటి ప్రాధాన్యమివ్వాలన్నారు. సమస్యల పరిష్కార వేదికలో (పీజీ ఆర్ ఎస్) ప్రజల నుండి వచ్చిన వినతులను క్షేత్రస్థాయిలో ఎంత వరకు పరిష్కరించినది, పరిష్కారం చూపవలసినవి మండల గ్రీవెన్స్ మానిటరింగ్ అధికారి ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రతి రోజు పర్యవేక్షించాలని ఆదేశించారు. విఆర్వోలు క్షేత్ర స్థాయిలో ఫిర్యాదుదారునికి నోటీస్ అందజేసి సమస్య పరిష్కరించాలని అన్నారు. 22 ఎ నిషేధ భూములను గుర్తించి పరిష్కారానికి నివేదిక అందజేయాలని సూచించారు. 22 ఏ ఎటువంటి కేసులు పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. ఇండ్ల స్థలాల రీ వెరిఫికేషన్ ను పక్కాగా పూర్తిచేయాలని, ఇండస్థలాల కొరకు ఎన్ని దరఖాస్తులు పెండింగ్లో ఉన్నవి, అందుబాటులో ఉన్న భూమి వివరాలను సిద్ధం చేయాలని తాసిల్దార్లను ఆదేశించారు. రీ సర్వేలో ల్యాండ్ ఎల్ పి ఎం (ల్యాండ్ పాస్ మ్యాప్) గుర్తించి అవగాహన కల్పించాలన్నారు. రైతుకు భూ హద్దులు నిర్ణయించుకొని ఎల్ పి ఎం లు చేసుకోవడం వలన రైతు సంక్షేమానికి ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు వర్తిస్తాయని అన్నారు. దీనిపై ఎ డి సర్వే డి ఐ ఓ లకు, గ్రామ, మండల సర్వేయర్లకు స్పష్టమైన సూచనలు అందించారు. ఏ పి సేవ మీ సేవ లో ఏమైనా సాంకేతిక సమస్యలు తలెత్తితే తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను సూచించారు. రెవెన్యూ అంశాలు సత్వర పరిష్కారానికి క్షేత్ర స్థాయి నుంచి ప్రతీ ఒక్కరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ సహాయ కలెక్టర్ డి.పృధ్వీరాజ్ కుమార్, జిల్లా భూ సర్వే , రికార్డులు నిర్వహణ అధికారి కె .రమేష్, ఆర్డీవో ఎం.కృష్ణ మూర్తి, కె.ఆర్.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పద్మావతి, డివిజన్ స్థాయి అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# గ్రామాల్లో కనీస మౌలిక సదుపాయాలు కల్పించలేదు

- గత ఐదేళ్లలో కేసులు తప్ప అభివృద్ధి, సంక్షేమం శూన్యం
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- కూటమి ప్రభుత్వం రాకతో గ్రామాల్లో పండుగ వాతావరణం
- రూ. 7.25 లక్షలతో శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేసిన మంత్రి

**కోటబొమ్మాళి, జూలై 2, మేజర్‌న్యూస్:** ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం నియోజకవర్గంలో ప్రతి గ్రామానికి అవసరమైన, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని చెప్పడం జరిగిందని, అవి ఒక్కొక్కటి అమలు చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి , సంతబోమ్మాళి మండల పరిధిలో పలు గ్రామాలకు అనుసంధానంగా రహదారులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని,అన్నారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధికి నోచుకోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం పల్లెలకు పూర్వ వైభవం తీసుకురావడానికి ప్రాధాన్యతనిస్తోందని, అందులో భాగంగానే మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తోందని ఆయన స్పష్టం చేశారుబ. కోటబోమ్మాళి, సంతబోమ్మాళి పరిధిలో విస్తృతంగా పర్యటించారు. గడిచిన ఐదేళ్లలో కేసులు తప్ప, అభివృద్ధి, సంక్షేమం, అనే మాట ఎక్కడా కూడా లేదని విమర్శించారు. ఎ శాఖ చూసిన అప్పులు తప్ప మరేమీ లేదని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల్లో పండగ వాతావరణం వచ్చిందని చెప్పారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు. టెక్కలి నియోజకవర్గం సంతబోమ్మాళి, కోటబొమ్మాళి మండలాల పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. సంతబోమ్మాళి మండల లక్ష్మీపురం పంచాయితీ పరిధిలో అంతర్గత రహదారులు నిర్మాణంకు రూ. 4.10 కోట్లతో సీసీ రహదారులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా జాతీయ రహదారి నుండి పాతపంచాయితీ భవనం వరకు సీసీరహదారి పనులకు రూ. 60 లక్షలతో ప్రారంభోత్సవం చేశారు. తర్లిపేట గ్రామ పంచాయితీ పరిధిలో రూ.53 లక్షలతో నిర్మాణం చేపట్టిన సీసీ రహదారి ప్రారంభించారు.కాపుగోదావలస గ్రామంలో అంతర్గత రహదారులు 38 లక్షలతో ప్రారంభోత్సవం చేశారు. కాపుగోదయ్యవలస గ్రామ పరిధిలో రూ. 1.65 లక్షలతో సీసీ రహదారి పనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో పీఎసీఎస్ మాజీ అధ్యక్షులు కింజరాపు హరివర ప్రసాద్, రహదారులు మరియు, భవనాల శాఖ అధికారులు తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



## న్యూడ్ ఫొటోస్ చూపించి బెదిరిస్తున్న
# నిందితుడు అరెస్టు

- యువతి..తల్లికి ఆ ఫొటోస్ పంపించి బెదిరింపులు
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు
- నిందితుని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలించిన పోలీసులు



**విశాఖపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** సోషల్ మీడియా వేదికగా మహిళలకు వేధింపులు ఎక్కువయ్యాయి. వారి ఫోటోలను మార్ఫింగ్ చేసి వారికి పంపించి డబ్బులు ఇవ్వాలంటూ బ్లాక్మెయిల్ చేయడం చేస్తున్నారు. అలాగే పరిచయం ఉన్న వ్యక్తులు కూడా కాలేజీ విద్యార్థినిలను లేదా వివాహితులను వారికి తెలియకుండా న్యూడ్ ఫొటోస్, వీడియోస్ తీసి బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇలాగే ఓ నిందితుడు ఒక విద్యార్థిని ఇన్స్టాగ్రామ్ ద్వారా పరిచయం చేసుకుని ఆమె ఫోటోలు మార్ఫింగ్ చేసి ఆ ఫోటోలను ఆమె తల్లికి పంపించి డబ్బులు డిమాండ్ చేశాడు. లేదంటే ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పెడతానని బెదిరించాడు. దీంతో బాధితురాలు తల్లి సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేసింది. పోలీస్ కమిషనర్ డ్యాక్టర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, సైబర్ క్రైమ్ పోలీసు లు రంగవల్లికి దిగి నిందితుని అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. ఇక వివరాల్లోకి వెళితే విశాఖ నగరానికి చెందిన ఒక మహిళకు గుర్తు తెలియని ఒక వాట్సాప్ నెంబర్ నుంచి వాళ్ళ అమ్మాయికి సంబందించిన ఫొటోస్ వచ్చాయి అవి చూసి భయానికి లోనైనా ఆమెకు, నేను అడిగిన డబ్బులు ఇవ్వకపోతే ఈ యొక్క ఫోటోలు మార్ఫింగ్ చేసి అందరికీ పంపిస్తానని బెదిరింపు మెసేజ్లు వచ్చాయి, దాంతో బాధితురాలు భయానికి గురి సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంబించిన పోలీసులు బాధితురాలు యొక్క కూతురు ఇంటర్మీడియట్ చదువుతున్న సమయమంలో తనకి సీనియర్ యొక్క ఇన్స్టాగ్రామ్ నుంచి పరిచయం అయి మాటలతో మబ్య పెట్టి న్యూడ్ వీడియో కాల్ చేయించుకొని ఆ యొక్క కాల్ ను రికార్డు చేసుకొని తరువాత బాధితురాలి తల్లి నెంబర్ కి డబ్బులు కోసం అ ఫొటోస్ పంపించి బెదిరిస్తున్నట్లు తెలుసుకున్నారు. నిందితుడు కోన సీమ జిల్లా కు చెందిన వ్యక్తిగా గుర్తించి సదరు వ్యక్తిని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించారు.

**అప్రమత్తంగా ఉండాలి..**పరిచయం లేని వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరిస్తున్నారు. ఎవరికైన అపరిచిత వ్యక్తుల నుంచి సోషల్ మీడియాలో ముఖ్యంగా టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, ఫేస్బుక్, వాట్సప్ నందు రిక్వెస్ట్ వచ్చిన యాక్సెప్ట్ చేయకుండా ఉండాలని, అలానే మన సోషల్ మీడియా ఎకౌంటు లను ప్రైవేటు లో పెట్టుకోవాలి అని సూచిస్తున్నారు. అపరిచిత వ్యక్తులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తెలియని వ్యక్తులతో సాంగత్యం పనికి రాదని, తెలియని లింక్ పై క్లిక్ చేయవద్దని పేర్కొన్నారు. సైబర్ క్రైమ్ పిర్యాదుల కొరకు సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ , లేదా టోల్ ఫ్రీ నెంబర్: 1930 లేదా కమిషనర్ ఆఫ్ పోలీస్: 7995095799 నుంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయగలరని తెలిపారు.

## నేడు 38వ వార్డులో తొలి అడుగు కార్యక్రమం



**విశాఖపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తొలి అడుగు కార్యక్రమాన్ని 38వ వార్డులో విజయవంతం చేయాలని వార్డు కార్పొరేటర్ గోడి విజయలక్ష్మి నరసింహ చారి పిలుపునిచ్చారు. గురువారం గోషా ఆసుపత్రి జంక్షన్ నుంచి తొలి అడుగు కార్యక్రమం ప్రారంభమవుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ వస్తున్నట్లు చెప్పారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకువెళ్లే దిశగా ఈ కార్యక్రమాన్ని వార్డులోని పార్టీ శ్రేణులంతా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. అలాగే భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం చేపట్టబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను తామంతా కలిసికట్టుగా ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్టు తెలిపారు.

## బెంగాలీ అసోసియేషన్
## 50 కుటుంబాలు జనసేనపార్టీలో చేరిక



**విశాఖపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** నగరంలోని 38వ వార్డు లోని బెంగాలీ అసోసియేషన్ కు చెందిన 50 కుటుంబాలు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నాయి. బుధవారం సీతంపేటలో గల జనసేనపార్టీ నగర కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే, జనసేన పార్టీ నగర అధ్యక్షులు వంశీ కృష్ణ శ్రీనివాస్ సమక్షంలో వారంతా పార్టీలోకి చేరారు. వారందరికీ ఎమ్మెల్యే వంశీ పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్బంగా బెంగాల్ అసోసియేషన్ అడ్వైసర్ షేక్ రాజహ్ ఉల్లా హక్ మాట్లాడుతూ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ చేసే అభివృద్ధి పనులకు, సేవ కార్యక్రమాలకు, స్వచ్ఛందంగా మా బెంగాలీ అసోసియేషన్ జనసేనపార్టీ లోకి చేరినట్టు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే వంశీ కృష్ణ మాట్లాడుతూ ముందుగా పార్టీలో జాయిన్ అయినవారందరికి ధన్యవాదములు తెలియచేసారు, భవిష్యత్తు లో దక్షిణ నియోజకవర్గం లో మరిన్ని అభివృద్ధి పనులు, సేవ కార్యక్రమాలకు చెప్పడతామని అన్నారు. రానున్న రోజుల్లో సౌత్ నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గం గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో జనసేన పార్టీ సౌత్ ఇంచార్జి శివప్రసాద్ రెడ్డి, వార్డు ఇంచార్జ్ కొల్లి సింహాచలం, మాజీ కార్పొరేటర్ బోదిలపాటి ఉమా, జనసేన వార్డ్ అధ్యక్షులు వెంకట్ అరుణ్, జనసేన నాయకులు హరికృష్ణతోపాటు వార్డు లోని జనసైనికులు, వీరామహిళలు పాల్గొన్నారు.

## ముడసర్లోవ రిజర్వాయర్ కాలువ పూడికతీత పనులు పరిశీలన

**జోన్ – 2 కమిషనర్ కనకమహాలక్ష్మి**





**ఆరిలోవ, జూలై 2, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ, 13వ వార్డు పరిధిలో గల ముడసర్లోవ రిజర్వాయర్ కాలువ పూడికతీత పనులను ప్రారంభించారు. బుధవారం జోన్ –2 జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మి,ఎ. యం. హెచ్ వో డాక్టర్. కిషోర్ కుమార్ పరిశీలించారు. ఎటువంటి వ్యర్ధాలు పడేయకుండా చూడాలని ఆదేశించారు. కమిషనర్ తో పాటు వాటర్ సప్లై శేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మృతి చెందిన హోమ్ గార్డ్ కుటుంబానికి ఆర్థిక సాయం



**విశాఖపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో మృతి చెందిన హొంగార్డు గంటి శ్రీనివాసరావు కుటుంబానికి హొంగార్డు లు అందరూ అండగా నిలబడ్డారు. తమ ఒక్కరోజు వేతనాన్ని ఆ కుటుంబానికి అందజేశారు.ఈ ఏడాది జనవరి 29న హొంగార్డు గంటి శ్రీనివాసరావు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. అతని భార్య గంటి ప్రసన్న కుమార్ కి హొంగార్డ్స్ ఒక్కరోజు వేతనం రూ. 6,85,860/- రూపాయిలు చెక్ అందజేయడం జరిగింది. అలాగే మార్చి 3న పదవి విరమణ పొందిన మరో హొంగార్డు ఈ.సత్యనారాయణ కుటుంబానికి హొంగార్డ్స్ ఒక్క రోజు వేతనం రూ. 6,99,350లు రూపాయిలు చెక్ అందజేశారు.సిపి చేతుల మీద అందుకోవడం తో హొంగార్డు కుటుంబాలు హర్షం వ్యక్తం చేశారు. సీపీ శంఖబ్రత బాగ్చీ కి అభినందనలు తెలియజేశారు.

## వామనవతారంలో జగన్నాథుడు



**భీమునిపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** జగన్నాథస్వామి రథోత్సవంలో భాగంగా బుధవారం వామన అవతారంలో దర్శనమిచ్చారు. తెల్లవారుజామున ఆలయ వంశపార అర్చకులు లక్ష్మీ నరసింహ ప్రసాదాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శివ కేశవ ఆలయ సముదాయ ఎగ్జిక్యూటివ్ అథారిటీ రొంపిచర్ల సింగరాచార్యులు వామనఅవతారం గురించి వివరించారు. భీమునిపట్నం గ్రామంలో శ్రీ జగన్నాథ స్వామి దేవాలయంలవామనావతారం అవతారక్రమనిక పరిణామ క్రమంలో సృష్టి యాదిలో ప్రథమావతారమైన వేదనారాయణ రెండవది అయిన విదో ద్వారక మత్స్య నారాయణ పునసృష్టి కొరకు ఉభయచరమైన కూర్మనారాయణ వరాహకల్పారంభమున వరాహవతారము హిరణ్య కశ్యప వధ కొరకు నరసింహ అవతారం భూదేవిని హింస పెడుతున్న రాక్షస సమూహాన్ని పాతాళమునకు తరిమివేయుటకు వామనావతారము యూనిసంభవుడు శ్రీ వామనుడు అవతారం అని తెలిపారు.

## బడి- ఈడు పిల్లలు బడిలోనే ఉండాలని డ్రైవ్

**భీమునిపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** ఎన్రోల్మెంట్ డ్రైవ్ 2025- 26 విద్యా సంవత్సరంలో భాగంగా విశాఖపట్నం జిల్లా సమగ్ర శిక్షా అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డాక్టర్ జె చంద్రశేఖర్ రావు, ఏ ఐ ఎస్ సి ఓ జి. శ్రీనివాస రావు, భీమునిపట్నం మండల విద్యాశాఖ అధికారిని శివరాణి, సెక్టోరల్ అధికారులు, ఏం. పి. పి. ఎస్. కె. దిబ్బడిపాలెం ఉపాధ్యాయులు మరియు సిఆర్పిలు కలిసి కే. దిబ్బడిపాలెం గ్రామంలో బడి–ఈడు కలిగిన పిల్లలు అందరూ బడిలోనే ఉండాలని నినాదాలు చేస్తూ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా పిల్లలు ఉండవలసింది పనిలో కాదు బడిలో అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది.



## తాటిపూడి రిజర్వాయర్ వద్ద తారు రోడ్లును ప్రారంభించిన మంత్రి శ్రీనివాస్, మేయర్ పీలా



**విశాఖపట్నం, జూలై 2, మేజర్ న్యూస్:**విశాఖ నగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు అవసరమయ్యే మౌలిక వసతులు కల్పనకు జీవీఎంసీ యంత్రాంగం కృషి చేస్తుందని నగర మేయర్ పీలా శ్రీనివాసరావు పేర్కొన్నారు. బుధవారం ఆయన విజయనగరం జిల్లా మధుపాడ గ్రామం కృష్ణాపురం వాటర్ హెడ్ వర్క్స్ వద్ద సుమారు రూ.2.64 కోట్ల జీవీఎంసీ నిధులతో పున:నిర్మాణం చేపట్టి అభివృద్ధి పరచిన తారు రోడ్లను రాష్ట్ర చిన్న మధ్య తరహా పరిశ్రమల శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ విశాఖ నగర ప్రజలకు అవసరమయ్యే మంచినీరు తాటిపూడి రిజర్వాయర్ ద్వారా సరఫరా అవుతుందని అందులో భాగంగా కృష్ణాపురం హెడ్ వాటర్ వర్క్స్ వద్ద పున:నిర్మాణం చేపట్టి అభివృద్ధి పరచిన తారు రోడ్లను ప్రారంభించామని, కృష్ణాపురం హెడ్ వాటర్ వర్క్స్ నుండి మధుపాడ గ్రామం వరకు సుమారు రూ. 134.83 లక్షల అంచనా వ్యయంతో అభివృద్ధి పరచిన తారు రోడ్డును మధుపాడ జంక్షన్ నుండి తాటిపూడి రిజర్వాయర్ ప్రధాన రహదారి వరకు సుమారు రూ.129 లక్షల అంచనా వ్యయంతో మరొక తారు రోడ్డు ను ఎం ఎస్ ఎం ఈ మంత్రితో కలిసి ప్రారంబించామన్నారు. అనంతరం ఎంఎస్ఎమ్ఈ మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పాడైన పట్టణ గ్రామీణ రోడ్లు పునర్నిర్మాణానికి, నూతన రోడ్లు నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే పనులు ప్రారంభించి నిర్మాణాలు చేపట్టిందన్నారు. సుమారు రూ.2.64 కోట్లతో తాటిపూడి రిజర్వాయర్, మధుపాడ గ్రామం, కృష్ణాపురం వాటర్ హెడ్ వర్క్స్ వరకు తారు రోడ్లు పున:నిర్మించి నేడు వాటిని ప్రారంభించామని తెలిపారు. అనంతరం నగర మేయర్ తాటిపూడి వాటర్ హెడ్ పైప్ లైన్ పనులను పరిశీలించి అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కార్యనిర్వాహక ఇంజనీరు మురళీకృష్ణ, పలువురు నాయకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు: ఎమ్మెల్యే గంటా



**విశాఖపట్నం, జూలై 2, మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు భరోసా ఇచ్చారు. సుపరిపాలన – తొలి అడుగు కార్యక్రమాన్ని బుధవారం భీమిలి మండలం అన్నవరం, ఎర్రయ్యపాలెంలో ఆయన ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి టీడీపీ అమలు చేస్తున్న పథకాలు, అభివృద్ధి గురించి ఎమ్మెల్యే వివరించారు. పెన్షన్లు, తల్లికి వందనం, మత్స్యకార భరోసా.. తదితర పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అర్హత ఉన్నప్పటికీ తల్లికి వందనం ఇవ్వలేదని ఒక మహిళ ఫిర్యాదు చేయగా.. ఎందుకు ఇవ్వలేదో తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి వినతిని పరిశీలించి పరిష్కరించాలన్నారు. అనంతరం స్థానిక అంగన్వాడీ కేంద్రంలో వంట పాత్రలను పంపిణీ చేశారు. భీమిలి నియోజకవర్గంలో మొత్తం 146 కేంద్రాలకు వంట సామాగ్రి అందిస్తున్నట్టు అధికారులు చెప్పారు. అంగన్వాడీలో సరఫరా చేస్తున్న చిక్కీ, ఖర్జూరం రుచి చూసి ఎమ్మెల్యే గంటా సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మణరావు, చిన్న అప్పన్న, సరగడ అప్పారావు, గాడు అప్పలనాయుడు, గంటా నూకరాజు, పొట్నూరు రాము, బి.ఎల్లయ్య, మొల్లి లక్ష్మణరావు, వాండ్రాసి అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూపై ప్రజలలో విస్తృతంగా అవగాహన కల్పించండి

### జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్






**విశాఖపట్నం, జూలై 2, మేజర్ న్యూస్:** జాతీయ డెంగ్యూ మాసోత్సవాలు సందర్భంగా నగర ప్రజలకు డెంగ్యూ పై అవగాహన కల్పించాలని జీవీఎంసీ మలేరియా అధికారులను ఆదేశించడం అయినదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ బుధవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. జులై 1 నుండి జూలై 31 వరకు జాతీయ డెంగ్యూ మాసోత్సవాలు సందర్భంగా జీవీఎంసీ మలేరియా విభాగం, జిల్లా మలేరియా విభాగం సంయుక్తంగా ప్రజలలో డెంగ్యూ నివారణ పై అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారని తెలిపారు. నెల రోజులు పాటు సచివాలయాల పరిధిలో గల వార్డు సచివాలయం కార్యదర్శులు డెంగ్యూ నివారణ పై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించ ఆదేశించడమైనదని తెలిపారు. డెంగ్యూ వ్యాధిని కలుగచేసే వైరస్ ఎడిస్ ఈజిప్ట్ అనే దోమకాటు ద్వారా వ్యాప్తి చెందుతుందన్నారు. ఈ దోమ ఇంటి చుట్టుపక్కల ఉండే మంచినీటి నిల్వ ఉన్నచోట్ల గుడ్లు పెట్టి లార్వా, ప్యూపా గా మారి చివరకు దోమగా వృద్ధి చెంది మనిషిని పగటిపూట కుట్టి డెంగ్యూ వ్యాధిని కలుగజేస్తుందన్నారు. వర్షాకాలంలో డెంగ్యూ దోమలు ఎక్కువగా వృద్ధి చెందుతాయని, అందుకు ప్రజలు డెంగ్యూ నివారణ పై అవగాహన కలిగియుండాలన్నారు. వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని, ఇంటిలో ప్రతి మూడు రోజులకు ఒక్కసారి మంచి నీటిని మార్చాలని, ఇంటిపైన వాటర్ ట్యాంకులకు పూర్తిగా మూతలు బిగించి ఉంచాలని, కొబ్బరి బొండాలు, ఖాళీ సీసాలు, ఫ్రిడ్జ్ వెనుక భాగములో ఉన్న నీటి నిల్వలు,పూల కుండీలలో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, దోమతెరలు ఉపయోగించాలని, కాళ్లు, చేతులకు పూర్తిగా కప్పే దుస్తులు ధరించాలని, ఇంటి కిటికీలకు మెస్స్ లు అమర్చాలని తెలిపారు. జీవీఎంసీ ప్రజా ఆరోగ్య విభాగంలోని మలేరియా సిబ్బంది డోర్ టు డోర్ వెళ్లి ఇంటి పరిసరాలను పరిశీలించి ప్రజలకు డెంగ్యూ వ్యాధి నివారణ, తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేలా చర్యలు చేపట్టాలని జీవీఎంసీ ప్రజారోగ్యపు అధికారులను, బయాలజిస్ట్ ను ఆదేశించామని కమీషనరు తెలిపారు.

### పాపికొండల

## యాత్రకు బ్రేక్..!!



**విశాఖపట్నం, జూలై 2, మేజర్ న్యూస్:** గోదావరి నదికి వరద ఉధృతి పెరుగుతున్న నేపథ్యంలో పాపికొండల విహారయాత్రను నిలిపివేస్తూ జలవనరులశాఖ ఆదేశాలు జారీ చేసింది. వర్షంతోపాటు గోదావరిలో నీటిమట్టం పెరుగుతున్న కారణంగా ముందస్తు జాగ్రత్తగా ఈ..నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. యాత్ర ప్రారంభమయ్యే తదుపరి తేదీని త్వరలోనే వెల్లడిస్తామని వివరించింది.

## జీవీఎంసీ కమిషనర్‌ను కలిసిన పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల



**విశాఖపట్నం, జూలై 2, మేజర్ న్యూస్:** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కేతన్ గార్గ్ ను జనసేన పార్టీ ఉమ్మడి విశాఖపట్నం రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛాన్ని అందించారు. ఈ సందర్భంగా వారిరువురూ విశాఖ నగర అభివృద్ధి పై, నగర ప్రజలకు కల్పించే మౌలిక వసతులు, అందించే సంక్షేమ కార్యక్రమాలు తదితర అంశాలపై వారు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ దల్లి గోవిందరాజు, జనసేన పార్టీ ఫ్లోర్ లీడర్ భీశెట్టి వసంతలక్ష్మి, కార్పొరేటర్ కందుల నాగరాజు పాల్గొన్నారు.

### శానిటరీ సెక్రటరీ బదిల్లీనూ

## ఎమ్మెల్యేల సిఫార్సులు?



- **వందలాది రికమండేషన్లతో నలిగిపోతున్న అధికారులు**
- **పట్టించుకోని యంత్రాంగం**

**(మేజర్ న్యూస్, సిటీ బ్యూరో)**

సచివాలయ సెక్రటరీల బదిలీల్లో సిబ్బంది చేతివాటమే కాదు ఎమ్మెల్యేల సిఫారుసుల లేఖలూ అధికారులకు నరకం చూపిస్తున్నాయి. వాస్తవానికి ర్యాంకుల ప్రాతిపదికన బదిలీల్లో నియమాలు పాటించాలని ఏపీ ప్రభుత్వమే ఆదేశించింది. అయితే కొన్ని సచివాలయాల్లో ఆధార్ సెంటర్లు లేవు, మరికొన్ని చోట్ల డేటా ఎంట్రీ పని తక్కువగానే ఉంటోంది. దీంతో అలాంటి చోటకు తమకు బదిలీ చేయించాలంటూ అభ్యర్థులు నేతల చుట్టూ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో పని దొంగలంతా తప్పించుకునేందుకు ప్రజాప్రతినిధుల కాళ్ల వేళ్లా పడుతున్నారనే ఆరోపణలున్నాయి. నిజంగా అలాంటి వాళ్లకు స్థానిక ఎమ్మెల్యేలు సిఫారుసు లేఖలిస్తే ప్రభుత్వ లక్ష్యాలే దెబ్బతింటాయని అధికారులే చెబుతున్నారు. కొంతమంది మహిళా పోలీస్ సెక్రటరీలు విశాఖ సిటీలోనే ఉండేలా చూడాలంటూ, ర్యాంకు ఆధారంగా కాకుండా రికమండేషన్ ఉంటే చాలంటూ నేతల చుట్టూ ప్రదక్షిణాలు చేసుకుంటున్నట్టు తెలిసింది. దీని వల్ల అర్హులంతా అనర్హుల్కెపోయే ప్రమాదం ఉంది. ప్రజలకు పారదర్శక సేవలందిలా సిఫార్సులు చేస్తే ఫరవాలేదు గానీ, ఖాళీగా ఉండే పోస్టుల్ని భర్తీ చేసేందుకు ఎమ్మెల్యేలు రికమండేషన్ చేయడమేంటంటూ కొంతమంది బాధిత సెక్రటరీలు అధికారుల దృష్టికి తీసుకు వెళ్తున్నారు. స్థానిక సిబ్బంది చేతివాటానికే బెంబేలెత్తిపోతున్న తాము అనర్హులకు ఎమ్మెల్యేలు చేస్తున్న సిఫారుసుల్ని చూసి మరింత ఆందోళనకు గురవుతున్నామని బాధితులు చెబుతున్నారు. జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో బదిలీలకు సంబంధించి ఎమ్మెల్యేల సిఫారుసు లేఖల జాబితా చాంతాడంత కనిపిస్తోందని చెబుతుండడమే దీనికి ఉదాహరణ. అధికార యంత్రాంగం చర్యలు చేపట్టి సచివాలయ సెక్రటరీ బదిలీల్ని పారదర్శకంగా చేపట్టాలని బాధితులు డిమాండ్ చేస్తున్నారు.

## జర్నలిస్ట్ పట్ల దురుసుగా ప్రవర్తించిన ఎస్ఐపై చర్యలు తీసుకోవాలి



**పార్వతీపురం, జులై 2, మేజర్ న్యూస్ :** విధి నిర్వహణలో ఉన్న 10టివీ స్టాఫ్ రిపోర్టర్ ఎంఎంఎల్ నాయుడు పై విజయనగరం టూ టౌన్ ఎస్ఐ మురళి దురుసుగా ప్రవర్తించడాన్ని, నిరసిస్తూ పార్వతీపురం మన్యం జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేఖరులు జిల్లా కలెక్టర్ కి బుధవారం వినతిపత్రం అందజేశారు. ఇటీవల విజయనగరం పట్టణంలో వృద్ధ దంపతుల పై దాడి జరిగిన నేపథ్యంలో ఆవార్తను ప్రసారం చేసేందుకు వీలుగా జర్నలిస్టు నాయుడు వీడియో తీస్తుండగా, ఎస్ఐ మురళి అభ్యంతరం తెలపడమే కాకుండా, దురుసుగా ప్రవర్తిస్తూ జర్నలిస్టు చేతిలో ఉన్న మొబైల్ ను లాక్కోవడం జరిగింది. ఈ చర్యను నిరసిస్తూ ఎస్ఐ పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని, కోరుతూ పార్వతిపురం మన్యం జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేసిన జిల్లా ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా, ఈ సందర్భంగా జర్నలిస్ట్ లు మాట్లాడుతూ వార్త సేకరణ సమయంలో, జర్నలిస్టు పై జరిగిన ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నాము. ఎస్ ఐ మురళి మీడియా స్వేచ్ఛను హరించేందుకు ప్రయత్నించారన్నారు. ఇటువంటి సంఘటనల వలన ప్రజలలో పోలీస్ వ్యవస్థపైనమ్మకంసన్న గిల్లుతుందన్నారు. ఫోన్ ను లాక్కోవడం తో పాటు జర్నలిజం వృత్తిని కించపరుస్తూ వాఖ్యలు చేయడం హేయనీయమన్నారు. ఈ సంఘటన పై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి ఎస్ఐ మురళిపై పోలీస్ ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నామన్నారు. జర్నలిస్టులు ఇచ్చిన వినతి పత్రాన్ని జిల్లా కలెక్టర్ శాఖపరమైన అధికారులకు పంపిస్తానని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో పార్వతిపురం మన్యం జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు పాల్గొన్నారు.

## షర్మిలమ్మ రాకతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులలో నూతనోత్సాహం



**గుమ్మలక్ష్మీపురం, జూలై 2 (మేజర్ న్యూస్) :** ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసీసీ) అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి రాష్ట్రవ్యాప్త పర్యటనలతో కాంగ్రెస్ పార్టీ నాయకులలోనూ, క్షేత్రస్థాయి కార్యకర్తల్లోనూ, నూతనోత్సాహం పెల్లుబుకుతోందని కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు తెలిపారు. ఈ మేరకు ఆయన కురుపాం నియోజకవర్గ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఇటీవల జిల్లాల కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశాలలో పాల్గొని, పార్టీ అధ్యక్షురాలుగా షర్మిలమ్మ పార్టీ బలోపేతానికి అందించిన భవిష్యత్తు ప్రణాళిక, సూచనలతో క్రింది స్థాయి కార్యకర్తలలో సైతం ఆత్మస్థైర్యాన్ని పెంపొందింప జేసాయని పేర్కొన్నారు. వెరసి, అన్ని వర్గాల ప్రజలలో షర్మిలమ్మ నాయకత్వానికి మద్దతు లభ్యమవుతుందని, ముఖ్యంగా మహిళలు వైయస్ రాజశేఖర్ రెడ్డి అందించిన 'సంక్షేమ పాలన' మళ్లీ రావాలంటే రాష్ట్ర ముఖ్యమంత్రిగా షర్మిలమ్మే ఇందుకు సమర్ధురాలని భావిస్తున్నారన్నారు. కాగా, అధ్యక్షురాలు షర్మిలమ్మ పిలుపందుకొని, తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం (రాజమండ్రి) లో అరకు పార్లమెంట్ అధ్యక్షులు శతక బుల్లిబాబు, మన్యం డిసిసి ఇన్చార్జ్ శ్రీనివాస్ సమక్షంలో ఆమెకు ప్రత్యక్షంగా కలసి కురుపాం నియోజకవర్గ పార్టీ పరిస్థితులపై వివరించినట్లు చిన్నారావు తెలిపారు.




## ఎమ్మెల్యే విజయ్ చంద్రకు బ్రహ్మరథం పట్టిన బంటువాని వలస గ్రామ ప్రజలు



**పార్వతీపురం, జూలై 2, మేజర్ న్యూస్ :** సుపరిపాలన తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం కోసం గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్రకు పార్వతీపురం మండలం బంటువానివలస గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోకి ప్రవేశించగానే వందలాది మంది యువకులు, మహిళలు ఎమ్మెల్యేకు బ్రహ్మరథం పట్టారు అడుగడుగునా మహిళలు మంగళ హారతులు ఇచ్చి నీరాజనాలు పలికారు. టిడిపి నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో ఇంటింటికి తిరిగిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర గత ఏడాది కాలంగా తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రభుత్వం ఇంకా చేయాల్సిన కార్యక్రమాల గురించి ప్రజలను అడిగి వివరాలు సేకరించారు ఎమ్మెల్యే కార్యక్రమంలో బంటు వానివలస ప్రజలందరూ ఉత్సాహంగా పాల్గొని సంఘీభావం పలకడంతో ఆయన హర్షం వ్యక్తం చేశారు అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ఏడాది పాలన గతంలో ఎన్నడూ లేని విధంగా అత్యంత గొప్పగా సాగిందని పేర్కొన్నారు. తెల్లవారుజామునే ఇంటింటికి పెన్షన్ పంపిణీ చేసి తమకు తామే సాటిగా ప్రభుత్వం నిలిచిందన్నారు. గత ప్రభుత్వం కేవలం వెయ్యి రూపాయలు పెన్షన్ పెంచడానికి ఐదేళ్లు కాలయాపన చేసిందని, చంద్రబాబు మాత్రం పదవి చేపట్టిన ఉత్తర క్షణంలో 3000 పెన్షన్ 4000 కు 5000 పెన్షన్ 10000 కు 10000 పెన్షన్ 15 వేలకు పెంచి వృద్ధులు, వికలాంగులు, దివ్యాంగుల పట్ల తనకున్న అభిమానాన్ని చాటుకున్నారని వెల్లడించారు. ప్రతి నెల ఒకటో తేదీన అందరికీ పెన్షన్లు ఉద్యోగులకు జీతాలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ మాత్రమేనని స్పష్టం చేశారు. అలాగే తల్లికి వందనం పేరుతో ప్రతి ఇంట్లోనూ పిల్లలందరికీ 15000 చొప్పున తల్లులు ఖాతాల్లో డబ్బులు జమ చేశారని తెలిపారు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లోనూ విరివిగా పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని తెలిపారు. అమరావతి పోలవరం పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామం చేయనున్నామని తెలియజేశారు. గ్రామాల్లో పర్యటిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకుల పట్ల ప్రజలు చూపుతున్న ఆదరాభిమానాలు చంద్రబాబు ప్రభుత్వం సాధించిన విజయాలకు చిహ్నాలుగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే విజయ్ చంద్ర తెలియజేశారు.

## రాయితీపై పశువుల దాణా పంపిణీ చేసిన ఎమ్మెల్యే జగదీశ్వరి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 2 (మేజర్ న్యూస్):** గుమ్మలక్ష్మీపురంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి బుధవారం రాయితీపై పశువుల దాణా పంపిణీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పశువుల ఆరోగ్యం, ఉత్పత్తులు కాపాడడానికి పాడి రైతులకు సబ్సిడీపై నాణ్యమైన దాణా సరఫరా చేస్తున్నామని తెలిపారు. పాడిరైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పాడి అభివృద్ధికి కృషి చేస్తూ ఆర్థికంగా బలోపేతం అవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అడ్డాకుల నరేష్, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కద్రక మల్లేశ్వరరావు, పోలూరు శ్రీనివాసరావు, పశువైద్యాధికారి లక్ష్మణరావు, పశు సంవర్ధక శాఖ, సచివాలయ, రైతు సేవా సిబ్బంది పాల్గొన్నారు.

## గొట్టివలస సబ్ సెంటర్‌ను తనిఖీ చేసిన జిల్లా ఉప వైద్యాధికారి



**గరుగుబిల్లి, జూలై 2, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని గొట్టివలస ప్రాథమిక ఉప ఆరోగ్య కేంద్రంను పార్వతీపురం మన్యం జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ కె.వి.ఎస్ పద్మా వతి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఉప ఆరోగ్య కేంద్రముకు సంబంధించిన రికార్డుల ను పరిశీలించి తగు సూచనలు, సలహాలను అందజేశారు. ఈసంద ర్భంగా గర్భిణీల రిజిస్ట్రేషన్ సక్ర మంగా చేయడంతోపాటు, వ్యాక్సి నేషన్ కి వచ్చిన బాలింతలతో వారికి అందుతున్న హెల్త్ సర్వీ సెస్ గురించి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పద్మా వతి మాట్లాడా రు. అదే విధంగా అబా ఐడి క్రియేట్ చేయాలని సూచించా రు. పైలెట్ ప్రోగ్రాం అయిన జననీ మిత్ర అప్లి కేషన్ పరిశీలించారు. అనమియా యాక్షన్ కమిటీలో భాగంగా రక్తం తక్కువగా ఉన్న గర్భిణీలకు ఎలాంటి ఆహారం తీసుకోవాలో సూచించ డంతోపాటు ఎనీమియా తగ్గుటకు ఏ విధమైన చర్యలు తీసుకోవాలో సిబ్బందికి తెలియజేశారు. ఈకార్య క్రమంలో వైద్య అధికారి డాక్టర్ ఎస్ సంతోష్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దుమ్మంగి పంచాయతీలో పర్యటించిన ఎంపీడీవో

**గుమ్మలక్ష్మీపురం, జూలై 2 (మేజర్ న్యూస్):** దుమ్మంగి పంచాయతీ ప్రజలు ప్రతిరోజు కాలువలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తమ ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఎంపీడీవో త్రివిక్రమ రావు కోరారు. గ్రామపంచాయతీలలో ఉన్న ప్రజలు తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసి పంచాయతీలో ఉన్న గ్రీన్ అంబాసిడర్లకు ప్రతిరోజు అందివ్వాలని తెలిపారు. పంచాయతీలో ప్రతిరోజు గ్రీన్ అంబాసిడర్ లో ఆటో రిక్షాలపై వస్తున్నారని వీరికి ప్రజలు పూర్తిగా సహకరించి తడి చెత్త పొడి చెత్త లను వేరువేరుగా అందిస్తే గ్రీన్ అంబాసిడర్లు డంపింగ్ యార్డ్ కి తీసుకువెళ్తారని అన్నారు. డంపింగ్ యార్డ్ లో నిర్దేశించిన ప్రదేశంలో ఆ చెత్తను వేరువేరుగా వాళ్ళు దింపుతారని అన్నారు. పంచాయతీలో సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంటును అతి త్వరలో వాడుకలోకి తీసుకువస్తామని అన్నారు. అలాగే పంచాయతీలో ఉన్న రక్షిత మంచినీటి పథకం ట్యాంక్ ను క్లోరినేషన్ చేయించి పరిశుభ్రమైన నీటిని ప్రజలకు అందించారు. అలాగే గ్రామంలో ఆశ వర్కర్లు కూడా ఉన్నారని ఏదైనా ఆరోగ్య విషయాల్లో సలహాలు సూచనలు



చేస్తారని అన్నారు. రోజుకు రెండుసార్లు రక్షిత మంచినీటి పథకం ట్యాంకును నింపాలని, ప్రజలకు అందుబాటులో ప్రతిరోజు నీటిని అందించాలని తెలిపారు. ఈయన వెంట పంచాయతీ కార్యదర్శి, ఏఈ పంచాయతీరాజ్ కె. మురళీధర్ రావు, సర్పంచ్ పాలక క్రాంతి కుమార్ తదితరులు ఉన్నారు.

జనం కోసమే
సూర్య
www.suryaa.com
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం
మరింత సమాచారం అందించాల్సిన వారు
ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం..
బి. శ్రీనివాసరావు
ఉత్తరాంధ్ర ఇన్‌చార్జ్
9110383594

## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే జగదీశ్వరి



గుమ్మలక్ష్మీపురం, జూలై 2 (మేజర్ న్యూస్). తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం కురుపాం నియోజకవర్గ కేంద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం అనే కార్యక్రమంలో ప్రభుత్వ విప్ మరియు కురుపాం ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై, ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకున్నారు. అలాగే వారి యొక్క సమస్యలు తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కూటమి ప్రభుత్వం పనితీరుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ హామీలలో భాగంగా ఇప్పటికే అమలు చేసిన పథకాలు గుర్తుచేస్తూ రానున్న రోజుల్లో మిగిలిన వాటిని కూడా అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు, కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని ప్రమాదాలపై విద్యార్థినులకు అవగాహన సదస్సు



సీతంపేట, జూలై 2, మేజర్ న్యూస్: ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల, పూతికవలసపాఠశాల లో బుధవారం అగ్ని ప్రమాదాలపై పాలకొండ అగ్ని మాపక అధికారి జామి సర్వేసరరావు బాలికలకు అవగాహన కల్పించారు మంటలు ఏర్పడినప్పుడు ఆ మంటలు నుండి మండే స్వభావము ఉన్న వస్తువులను వేరు చేసి మంటలను నిర్మూలించే పద్ధతి స్టార్వేషన్ పద్ధతి, మంటలకు ఆక్సిజన్ అందకుండా చేసి మంటలను నిర్మూలించే పద్ధతి బ్లాంకెటింగ్ పద్ధతి, మండే వస్తువు యొక్క వేడి తగ్గించి మంటలను నిర్మూలించే పద్ధతి కూలింగ్ పద్ధతి, మంటలను కొట్టి ఆర్పే పద్ధతి బీటింగ్ పద్ధతుల పైన తర్ఫీదు ఇవ్వడమైనది. అలానే నాలుగు వైపులా మూసి ఉన్న గదిలో అగ్ని ప్రమాదము సంభవించినప్పుడు పొగతో నిండి ఉన్న ఆ గదిలో ఎవరైనా చిక్కుకున్న వారిని సురక్షితముగా వెలుపలకు తీసుకుని వచ్చే పద్ధతి ఏదేని కార్యాలయము లేదా సంస్థల్లో ప్రమాదము సంభవించిన ఆ ప్రమాద స్థలము నుండి తమతో పాటు నడవలేని, స్పృహ లేని వారిని తరలించే నాలుగు చేతుల పద్ధతి, వీపుమీద మోసుకుని పోవుట, బ్లాంకెటింగ్ లిఫ్ట్, నడుము లోతు కంటే నీటిలోనికి వెళ్లరాదని అలాగే ప్రమాదవశాత్తు ఊపిరితిత్తుల్లో నీరు చేరిన వారికి షాపర్ పద్ధతి ద్వారా నీటిని బయటకు వచ్చే విధంగా చేయు పద్ధతిని, పొగ పీల్చడం వలన ఊపిరి ఆడకుండా ఉన్న వారికి కృత్రిమ శ్వాస అందించే పద్ధతి సిల్వస్టర్‌పై బాలికలకు అవగాహన కల్పించారు

## గుమ్మలక్ష్మీపురం పరిధికి రెగ్యులర్ ఏటీడబ్ల్యూఓని నియమించండి

గుమ్మలక్ష్మీపురం, జూలై 2. (మేజర్ న్యూస్): పార్వతీపురం ఐటిడిఏ పరిధిలో గుమ్మలక్ష్మీపురం మండల పరిధికు సహాయ గిరిజన సంక్షేమ అధికారిని నియమించాలని, ప్రస్తుతం పనిచేసిన ఏ టి డబ్ల్యు ఓ అధికారిని విశాఖపట్నం బదిలీ అయ్యారన్నారు. బదిలీ జరిగి సుమారు 15 రోజులు అవుతున్నా ఇంకా ఇక్కడ గుమ్మలక్ష్మీపురం పరిధికి అధికారిగా నియమించలేదని, ఇప్పటికే గిరిజన సంక్షేమ పాఠశాల వసతి గృహాలకు విద్యార్థులకు పర్యవేక్షణలో లేదని వెంటనే రెగ్యులర్ అధికారిని నియమించాలని గిరిజన విద్యార్థి సంఘం అధ్యక్షుడు పల్ల సురేష్, తదితరులు కోరుతున్నారు.

## క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా అందరి లక్ష్యం కావాలి

### పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర



పార్వతీపురం, జూలై 2, మేజర్ న్యూస్ : చిన్నప్పటినుండి బాల బాలికలకు క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా లక్ష్యం కావాలని ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర విద్యార్థులకు పిలుపునిచ్చారు. పార్వతీపురం చైతన్య పాఠశాల నిర్వహించిన క్లీన్ ఇండియా గ్రీన్ ఇండియా కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని, విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. అలాగే పాఠశాల ఆవరణలో పరిసరాల పరిశుభ్రతను పరిశీలించారు. అనంతరం జరిగిన సభలో విద్యార్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే విజయ్ చంద్ర మాట్లాడుతూ భావితరాలకు మంచి వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాల్సి ఉందన్నారు. ఇందుకోసం విరివిగా మొక్కలు నాటడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీటి వనరులను పెంపొందింప చేయడం వంటి కార్యక్రమాలు తప్పనిసరిగా చేపట్టాలని విద్యార్థులకు సూచించారు. అలాగే చిన్నప్పటినుండి పర్యావరణంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఉద్బోధించారు. పాఠశాలల్లో పర్యావరణం, పరిసరాల శుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం, ఐక్యత వంటి అంశాలపై ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని సూచించారు. కార్యక్రమంలో చైతన్య పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గుమ్మిడిగేడ్డ ప్రాజెక్టు విస్తరణ పనులు చేపట్టాలి

### జిల్లా కలెక్టర్‌ని కలిసి వివరించిన వీరేష్ చంద్ర దేవ్.



గుమ్మలక్ష్మీపురం, జూలై 2 (మేజర్ న్యూస్): కురుపాం, గుమ్మలక్ష్మీపురం లో వున్న గిరిజన రైతులకు సాగునీరు అందించే గుమ్మిడి గడ్డ ప్రాజెక్టు విస్తరణ పనులను చేపట్టాలని టిడిపి రాష్ట్ర కార్యదర్శి వి.వీరేష్ చంద్ర దేవ్ జిల్లా కలెక్టర్ శ్యాం ప్రసాద్ ని బుధవారం కలిసి కోరారు.అలాగే గుమ్మిడి గడ్డ పనులను వేగవంతం చేసి గిరిజన రైతులకు సాగునీరు అందించాలని కలెక్టర్ ను కోరారు.

## బాడంగి అంబేద్కర్ గురుకులంలో ప్రవేశాలకు ఆహ్వానం

బాడంగి, జూలై 2, మేజర్ న్యూస్: స్థానిక డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో, 2025%-%26 విద్యాసంవత్సరానికి సంబంధించి, 5వ తరగతి మరియు ఇంటర్మీడియట్ ప్రవేశం పొందుటకు విద్యార్థులకు అదనంగా ప్రత్యేక అవకాశాలు ప్రభుత్వం కల్పించిందని ప్రిన్సిపల్ గర్భాపు వరప్రసాద్ తెలిపారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎంపీసీ, బైపీసీ గ్రూపులలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుటకు ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు నోటిఫికేషన్ విడుదల చేయబడింది. అర్హత కలిగిన విద్యార్థులు తమ ఆధార్ కార్డు మరియు పాఠశాల స్టడీ సర్టిఫికెట్లు క్యాస్ట్ ఇన్కమ్ తదితర సర్టిఫికెట్లులతో హాజరుకావాలని కోరారు 5వ తరగతికి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ప్రవేశం కొరకు? 4 మరియు 5 తేదీల్లో నా మొదటిఇంటర్ కోర్సులు ప్రవేశం కొరకు? 6 మరియు 7 తేదీలలో అర్హత కలిగిన ఆసక్తి ఉన్నా విద్యార్థులు బాడంగి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ గురుకులం పాఠశాల మరియు కళాశాలలో ఆయా తేదీలలో సర్టిఫికెట్స్ తో సంప్రదించాలని ఆయన కోరారు.

## సర్పంచులకు శిక్షణ కార్యక్రమం పూర్తి




మక్కువ , జూలై 2, (మేజర్ న్యూస్):మహిళా సర్పంచులకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా బుధవారం నాటితో శిక్షణ కార్యక్రమం పూర్తి కావడం జరిగిందని మక్కువ ఎంపీడీవో డిడి స్వరూప రాణి తెలిపారు. ఈ మేరకు పార్వతీపురం ఎంపీడీవో కార్యాలయంలో మక్కువ , పాచిపెంట , సాలూరు మండలాలకు చెందిన మహిళ సర్పంచ్లకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచుకు నిర్వహించిన ప్రత్యేక శిక్షణ కార్యక్రమం మక్కువ ఎంపీడీవో తో పాటు డిప్యూటీ ఎంపీడీవో సాలూరు , డిప్యూటీ ఎంపీడీవో బలిజిపేట వారి ఆధ్వర్యంలో బుధవారంతో విజయవంతంగా ముగిసినట్లు ఎంపీడీవో తెలిపారు.

## రక్షిత మంచినీటి పథకం క్లోరినేషన్‌కు చర్యలు



గరుగుబిల్లి, జూలై 2, మేజర్ న్యూస్: గ్రామ పంచాయతీల్లో పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచడంతో పాటు మంచి నీటి పథకాలలో క్లోరినేషన్ చేయించాలని ఇంచార్జ్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాలి అర్జునరావు,మండల ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు అన్నారు. మండల పరిధిలోని పెదగుడబ గ్రామంలో బుధవారం రక్షిత మంచినీటి పథకం క్లోరినేషన్ పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఇంచార్జ్ ఎంపీడీవో అర్జునరావు,ఈ ఓ పి ఆర్ డి గోపాలరావులు మాట్లాడుతూ గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశుధ్యం మెరుగు పరచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.రక్షిత మంచి నీటి పథకాలు ,మంచి నీటి బోరు బావులు, సమీపంలో మురుగునీరు నిల్వ ఉండకుండా ఉండేలా చర్యలు చేపట్టాల్సి ఉందని తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శిలు అల్లు రమేష్ నాయుడు, దత్తి సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యాలయంలో మిగులు సీట్ల భర్తీకి చర్యలు



పూసపాటిరేగ, జూలై 2, మేజర్ న్యూస్: మండలంలోని పాత కుప్పర్ల గురుకుల విద్యాలయంలో మిగిలిన సీట్లకు భర్తీకి చర్యలు తీసు కుంటున్నట్లు గురుకుల విద్యాలయ ప్రధాన ఆచార్యులు అప్పారావు ఓ ప్రకటనలో తెలిపారు. 5వ తరగతి తో పాటు ఇంటర్మీడియట్ లో మిగిలిన సీట్లకు గాను ఎస్సీ, ఎస్టీ అభ్యర్థుల నుంచి సీట్లను భర్తీ చేయడం జరుగుతుందన్నారు. గురువారం నుంచి రెండు రోజులు పాటు మిగిలిన సీట్లు భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా విద్యాలయంలో ప్రవేశించే వారికి నేరుగా గురుకుల విద్యాలయానికి ధ్రువపత్రాలను తీసుకురావాలన్నారు. ఆంగ్ల మాధ్యమంలో ఉన్న ఈ విద్యాలయంలో ఉచిత వసతి తో పాటు నాణ్యమైన భోజన సదుపాయం నిష్ణాతులైన ఉపాధ్యాయులతో కార్పోరేట్ విద్యను అందించడం జరుగుతుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ అప్పారావు స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ఓ ప్రకటనలో తెలిపారు.

## ఎస్ఐపై తక్షణమే చర్యలు తీసుకోండి

### ఎస్పీకి ఫిర్యాదు చేసిన జర్నలిస్టులు



**విజయనగరం టౌన్ , జూలై 2, మేజర్ న్యూస్:** సీనియర్ జర్నలిస్ట్, 10టీవీ స్టాఫ్ రిపోర్టర్ ఎం.ఎం.ఎల్.నాయుడుపై విజయనగరం టూ టౌన్ ఎస్ ఐ మురళి దౌర్జన్యం చేయడాన్ని విజయనగరం జిల్లా కేంద్ర మీడియా ప్రతినిధులు మరోసారి తీవ్రంగా ఖండించారు.ఈ మేరకు బుధవారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ని కలిసి,ఎస్ఐ మురళి తీరును వివరించి తక్షణమే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 27న పూల్ బాగ్ అయ్యప్పనగర్ లో ఓ రిటైర్డ్ అధికారిపై దుండగులు దాడి చేసిన ఘటనను జర్నలిస్ట్ నాయుడు కవరేజ్ చేస్తుండగా ఎస్ ఐ మురళి దురుసుగా వచ్చి, చేతిలో మొబైల్ లాక్కోవడమే కాకుండా మీడియాను తూలనాడుతూ, బెదిరింపులకు పాల్పడ్డారని ఎస్పీకి తెలిపారు. వెంటనే జర్నలిస్టులంతా జిల్లా కలెక్టర్ బీ ఆర్ అంబేద్కర్, అడిషనల్ ఎస్పీ సౌమ్యలతకు ఫిర్యాదు చేయడంతో పాటు జర్నలిస్ట్ నాయుడుపై జరిగిన దాడిని ఉమ్మడి విజయనగరం జిల్లాలోని జర్నలిస్టులు, ప్రజా సంఘాలు తీవ్రంగా ఖండించినట్లు పేర్కొన్నారు. అయితే ఈ ఘటన జరిగి ఐదు రోజులు గడిచినా, ఎస్ఐ మురళిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో మరోసారి జిల్లా కేంద్ర వర్కింగ్ జర్నలిస్టులంతా ఎస్పీని కలిసి, విషయాన్ని వివరించారు. అలాగే ఈ వ్యవహారానికి సంబంధించి సోషల్ మీడియాలో మీడియాకి వ్యతిరేకంగా ఎస్.ఐ మురళి చేసిన అభ్యంతరకర కామెంట్స్ ను కూడా ఎస్పీ దృష్టిలో పెట్టారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు శివ ప్రసాద్, జి.కోటేశ్వరరావు మాట్లాడుతూ పోలీస్ శాఖ అంటే మీడియాకు ఎంతో గౌరవమని, వారితో మీడియా ఎప్పుడూ సోదర భావంతో ఉంటుందన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ ని చెబుతూ, మీడియా ప్రతినిధులపై ఇలా దౌర్జన్యం చేస్తే ఎలా అని ప్రశ్నించారు. ఎస్.ఐ మురళిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, లేకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. జర్నలిస్టుల ఫిర్యాదుపై ఎస్పీ వకుల్ జిందాల్ సానుకూలంగా స్పందించారు.ఈ విషయం ఇప్పటికే తన దృష్టికి వచ్చిందన్నారు. ప్రస్తుతం ఎస్.ఐ పై విచారణ జరుగుతుందని, త్వరలోనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**సీతానగరం జులై 2 మేజర్ న్యూస్:** సీతానగరం జిల్లా పరిషత్ పాఠశాలలో ఇటీవల బదిలీ పై వివిధ పాఠశాల కు వెళ్ళిన ఉపాధ్యాయు లకు పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఇల్లా ప్రసన్న లక్ష్మి, ఆధ్వర్యంలో వీడ్కోలు సభను నిర్వహించి ఘనంగా సత్కరించడం జరిగింది . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు సేవలను కొనియాడారు . అనంతరం పి. డి. యం.శ్రీనివాసరావు, అలక జగన్నాథరావు, గుల్ల జగన్మోహనరావు, పి. తిరుపతి . బి. శంకరరావులను విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయిని బి. మాధవి పాఠశాల స్టాఫ్ సెక్రటరీ డి. రామారావు సీనియర్ ఉపాధ్యాయులు గంట సోమశేఖరరావు పి. రామక్రిష్ణ జి.నాగరాజు మరియు కొయ్యాన శ్రీరాములు.బుడితి ధనుంజయ పాల్గొన్నారు.

## వీరసాగరం గ్రామంలో 'పొలం పిలుస్తుంది' కార్యక్రమం



**బాడంగి, జూలై 2, మేజర్ న్యూస్:** మండలంలోని వీర సాగరం గ్రామంలో'పొలం పిలుస్తుంది' కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి గొడ్ల సూర్యప్రకాశ్ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన రైతులతో సమావేశమయ్యారు అనంతరం ఆయన గ్రామంలోని పొలాలను సందర్శించి పలు పంటల పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరి నారుమాళ్ల యాజమాన్యం, కలుపు నివారణపై రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రస్తుతం వర్షాల కారణంగా నారుమాళ్లలో నీరు నిల్వ ఉండకుండా బయటకు పోవడానికి తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. ఇది నారుమళ్ల ఆరోగ్యవంతమైన ఎదుగుదలకు అత్యవసరమని అన్నారు.వరి ఎద సాగు చేసే రైతులు వర్షానంతరం మొదటి దఫా ఎరువులుగా ఎకరానికి 50 కిలోల డి ఏ పి,25 కిలోల యూరియా,10%-%15 కిలోల పొటాష్ ఎరువులు అందించాలన్నారు.ఇక మొక్కజొన్న, ప్రత్తి, అపరాలు, కూరగాయల పంటల విషయంలోనూ నీరు నిలిచేలా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. వీటిలో పోషక అవసరాలను తీర్చేందుకు ఎకరానికి 20%-%25 కిలోల యూరియా,5%-%10 కిలోల పొటాష్ ఎరువులు వాడాలని తెలిపారు. లేదా ప్రత్యామ్నాయంగా 5 గ్రాముల 19-19-19 మిశ్రమ పొడిని లీటరు నీటికి కలిపి పిచికారీ చేయవచ్చని వివరించారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఏ ఈ ఓ పి.సతీష్, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామ పెద్దలు, పలువురు రైతులు పాల్గొన్నారు.రైతులలో అవగాహన పెంచేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని ఎం ఏ ఓ తెలిపారు.

## భవన నిర్మాణ కార్మికులకు రక్షణ ఏది?

### బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాము



**సీతానగరం జూలై 2, మేజర్ న్యూస్:** భవన నిర్మాణ కార్మికుల కోసం 1214 మెమోను రద్దుచేసి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, మండల కేంద్రంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రాయిపల్లి రాము అన్నారు ఈ మేరకు ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలో నిర్మాణరంగం విస్తృతంగా పెరిగిందని, ప్రమాదాలు కూడా అదే మాదిరిగా పెరిగాయని అందుకు తగు రక్షణ ప్రభుత్వాలు కల్పించడం లేదని, కార్మిక శాఖ అధికారులు తనిఖీలు లేకపోవడంతో, ఆ శాఖ ఉత్సవ విగ్రహంల తయారయిందని, నాసిరకం పనులతో కార్మికులు ప్రాణాలు కోల్పోతున్నారని, కార్మికుల సంక్షేమానికి ఏర్పాటు చేసిన బోర్డును నిర్వీర్యం చేస్తున్నారని, సంక్షేమ బోర్డులో కార్మికుల పిల్లల చదువులు ఖర్చు, ప్రసూతి, ప్రమాద బీమా లాంటి అనేక ప్రయోజనాలు ఉన్నాయని, కార్మికుల సంక్షేమానికి ఏర్పాటు చేసిన నిధిని ఇతర పథకాలకు దారిమళ్లిస్తున్నారని ఏద్దేవా చేశారు, అంతటితో ఆగక 12 మెమోను జారీ చేసి సంక్షేమాన్ని నిలిపేసారని, ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని, ఈనెల జూలై 9న జరుగు దేశ వ్యాప్త సమ్మెలో భవన నిర్మాణ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి తోలాపు రమేష్, మండల కమిటీ సభ్యులు ఆర్, శంకరరావు, శ్రీను పాల్గొన్నారు.

## సచివాలయం ఉద్యోగులు, సిబ్బందితో సమీక్ష సమావేశం

### పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ శరత్



**బొబ్బిలి, జూలై 2: మేజర్ న్యూస్:** బొబ్బిలి పట్టణం లో వర్షాకాలం ను దృష్టిలో పెట్టుకొని కాలువలో పూడికలు తీయడం, శానిటేషన్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్మన్ ఆర్ శరత్ కుమార్ తెలిపారు.ఈ మేరకు బుధవారం అన్ని సచివాలయాల వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు మరియు పబ్లిక్ హెల్త్ సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వర్షాలు కురుస్తున్నందున సచివాలయ పరిధిలో సీసీ డ్రైన్ బ్లాక్స్ ను పరిశీలించి వాటిని వెంటనే క్లియర్ చేయవలసిందిగా ఆదేశించి ఉన్నారు. మరియు కాలువల్లో ఉన్న కూడికను ఎప్పటికప్పుడు త్వరితగతింగా తొలగించాలని శానిటేషన్ సిబ్బందికని ఆదేశించారు.అలాగే ప్రతి రోజు దోమలు నివారణ పై ఫాగింగ్ చేయాల్సింది గా ఆదేశించారు. అలాగే ప్రతిరోజు ఉదయం పూట కాలువలపై మలాతీయన్ స్ప్రే చేయాలని శానిటేషన్ సిబ్బంది కి ఆదేశిస్తు ,బొబ్బిలి పట్టణ ప్రజలకు శానిటేషన్ పై ఎటువంటి ఇబ్బంది కలగకుండా తగు చర్యలు తిసుకోవాలని ఆదేశి%శీ%చడమైనది .ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రక్తహీనత నివారణలో పురోగతి ఉండాలి

### డీఎం&హెచ్ఓ భాస్కరరావు



**పార్వతీపురం రూరల్, జూలై 02, మేజర్ న్యూస్ :** రక్తహీనత నివారణ ధ్యేయంగా జిల్లాలో చేపడుతున్న ఎనీమియా ఏక్షన్ కమిటీల ద్వారా పురోగతి సాధించే దిశగా కార్యాచరణ చేయాలని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్. భాస్కరరావు స్పష్టం చేశారు. తాళ్లబురిడి, పెదబొండపల్లి లో నిర్వహించిన ఎనీమియా ఏక్షన్ కమిటీలను(ఎఎసి) బుధవారం పర్యవేక్షణ చేశారు.రక్తహీనత నివారణకు ఏ విధమైన కార్యాచరణ చేపడుతున్నారు, చేసిన కమిటీ తీర్మానం,రక్తహీనత గా గుర్తించిన గర్భిణీ,బాలింతల వివరాలు ఎఎసి రికార్డులో పరిశీలించారు.గతనెలలో రక్తహీనత నివేదికల్లో ప్రస్తుతం పురోగతిపై ఆరా తీశారు. అనంతరం గర్భిణీ,బాలింతలకు తగు సూచనలు,జాగ్రత్తలు తెలియజేశారు.పౌష్టికాహారం ఆవశ్యకతపై వివరించి అంగన్వాడీ కేంద్రం నుండి అందజేస్తున్న టిహెచ్ఆర్ సద్వినియోగం చేసుకోవాలని, కిల్కారీ మొబైల్ సందేశాన్ని పాటించాలని సూచించారు.ఐరన్ మాత్రలు క్రమం తప్పకుండా వేసుకోవాలన్నారు.గర్భిణీ ఆరోగ్యాన్ని నిరంతరం పర్యవేక్షణ చేయాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు. డిఎంహెచ్ఓ ద్వారా గర్భిణీలకు పౌష్టికాహారం అందజేశారు.అనంతరం గర్భిణీలకు నిర్వహించిన శ్రీమంతాలు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఎన్సీడి%ఢ%ఆర్బిఎస్కె జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్మోహనరావు,డిపిఎంఓ డా పిఎల్ రఘుకుమార్, వైద్యాధికారులు డా కౌశిక్, డా ధరణి,పంచాయతీ సెక్రటరీ సి హెచ్.లక్ష్మి,సూపర్వైజర్స్ వెంకటనాయుడు,జయలక్ష్మీ రవణమ్మ,వైద్య,అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

## 8న ఆర్డీవో కార్యాలయం వద్ద జరుగు ధర్నాను జయప్రదం చేయండి



**పాలకొండ, జూలై 2, మేజర్ న్యూస్:** రాష్ట్ర పార్టీ పిలుపులో భాగంగా ఈనెల 8వ తేదీ స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద భారత కమ్యూనిస్టు పార్టీ తరఫున పేదల సమస్యలపై జరుగు ధర్నాను జయప్రదం చేయాలని నియోజకవర్గ సమితి కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గతంలో వైఎస్ఆర్ ప్రభుత్వం పేదలకు గ్రామీణ ప్రాంతంలో రెండు సెంట్లు పట్టణ ప్రాంతంలో సెంటు నివాస యోగింగా లేవని ఎద్దేవ చేస్తూ ఎన్నికల ముందు నేటి కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు,పట్నం ప్రాంతంలో రెండు సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయటమే కాకుండా ఇంటి నిర్మాణానికి యూనిట్ కాస్ట్ పెంచుతామని హామీ ఇచ్చారు.ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పిలుపులో భాగంగా పాలకొండ నియోజక వర్గం పరిధిలో ఉన్న లబ్ధిదారులతో కలసి ఈనెల 8వ తేదీన శ్రీ కోట దుర్గమ్మ వారి ఆలయం నుండి ప్రధాన రహదారి మీదుగా ఆర్డీవో కార్యాలయం వద్ద ధర్నాను నిర్వహిస్తున్నామని అప్పలనాయుడు తెలిపారు. ప్రధానంగా పాలకొండ పట్నంలో జగనన్న కాలనీలో భూగర్భజాల లేని చోట సుమారు 1100 మందికి ఇళ్ల స్థలాలు మంజూరు చేసి,బలవంతంగా కొంతమంది చేత ఆనాడు ఇల్లు కట్టించిరి. అక్కడ ఉన్న వారికి నేటికి మౌలక సదుపాయాలు కల్పించలేదని, ఇల్లు కట్టుకున్నట్టుకు డబ్బులు లేక పునాదులతోనే ఆగిపోయాయని ఇంటి స్థలం, యూనిట్ విలువ సరిపోకపోవడంతో చాలామంది పేదలు నేటికీ పనులు ప్రారంభించలేదని ఈ నేపథ్యంలో గతంలో ఇచ్చిన హామీ మేరకు లబ్ధిదారునికి ఒక్కంటికి రెండు సెంట్లు చెప్పున్నా ఇంటి స్థలం ఇవ్వాలని,పునాదులతో ఆగిపోయిన వారి ఇళ్ల నిర్మాణానికి కావలసిన డబ్బులను ప్రభుత్వం మంజూరు చేయాలని,ఆకాలనీ తోపాటు గారమ్మ కాలనీ,ఎన్ఎస్ఎన్ కాలనీ,గాయత్రి కాలనీ తదితర పట్టణ చివర ప్రాంతంలో ఏర్పడిన కాలనీలకు మౌలిక వసతులు రోడ్లు,కాలువలు,త్రాగునీరు కల్పించాలని ఆయన కోరారు. వస్తున్న వర్షాకాలం నేపథ్యంలో డ్రైనేజీ సమస్యకు మరియు దోమల నివారణ చర్యలను చేపట్టాలని ఇందుకోసం జరుగుతున్న ధర్నాలో పట్నంలో ఉన్న బాధ్యత ప్రజల పెద్ద ఎత్తున భాగస్వామి కావాలని అప్పల నాయుడు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడిన భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ్యులు,సీనియర్ న్యాయవాది ఉత్తరావల్లి మురళీమోహన్ మాట్లాడుతూ ప్రతి మూడేళ్లకు ఒకసారి పార్టీ గ్రామస్థాయి శాఖ నుండి మండల, జిల్లా,రాష్ట్ర,జాతీయ మహాసభలు జరుపుకొని ఆనాటి వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉద్యమాలను రూపుకల్పం చేసుకొని తదుపరి తాడిత,పీడిత, కార్మిక,కర్షక ప్రజల పక్షాన ఉద్యమాలకు కార్యాచరణ రూపొందించుకొని ముందు నడుచుకోవటానికి మహాసభలు ఎంతో దోహదం చేస్తాయని అందులో భాగంగా ఈ నెలలో గ్రామ మండల శాఖలు తో పాటు వచ్చే ఆగస్టులో జరుగు జిల్లా,రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయడానికి నిర్మాణాత్మకమైన శక్తిగా పెరగడానికి కార్యకర్తలంతా కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. పాలకొండ నియోజకవర్గం పరిధిలో భామిని,వీరఘట్ట మండలం నర్సిపురంలో గ్రామంలో ఉన్న అన్ని వర్గాల చెందిన పేదలకు మనిషి ఒక్కంటికి సుమారు ఎకరా చప్పున్నా భూములను ప్రభుత్వం 2008-09లో 151 మందికి పట్టాలు ఇచ్చినప్పటికీ నాటి నుండి నేటి వరకు ఆ భూములను పేదలకు పంచి ఇవ్వకపోవడంతో కొంతమంది దురాక్రమం చేస్తూ పంటలను పండించు కుంటున్నారని దీనిపై ఈ మధ్యకాలంలో వీర ఘట్టం మండల తాసిల్దార్ వద్ద లబ్ధిదారులతో పార్టీ ఆందోళన చేసిందని అప్పలనాయుడు గుర్తు చేశారు.వైయస్సార్ ప్రభుత్వం హయాంలో ఎస్సీ, ఎస్టీల గృహాలకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా విద్యుత్ అందించినప్పటికీ వాటి యొక్క విద్యుత్ బిల్లులను నేటి కూటమి ప్రభుత్వం పేదల నుంచి ముక్కు పిండి వసూలు చేస్తున్నదాన్ని భారత కమ్యూనిస్టు పార్టీ వ్యతిరేకిస్తున్నది ఆనాటి కరెంటు బిల్లుల వసూలను తక్షణమే నిలిపివేయాలని ఈ సమస్యపై ఈ నెల 8వ తేదీన పాలకొండ సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాకు పెద్ద ఎత్తున పేదలు హాజరై ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమానికి భారతదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మరియు జిల్లా ఇన్చార్జి అయిన గుజ్జుల ఈశ్వరయ్య హాజరవుతున్నారని ధర్నాకు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొవాలని మరోసారి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాలకొండ మండలకార్యదర్శి ద్వారపూడి అప్పలనాయుడు,సీతంపేట మండలకార్యదర్శి కూరంగి జగదీష్,వీరఘట్ట మండల కార్యదర్శి కోటిపాం త్రినాధ తదితరులు పాల్గొన్నారు.

## పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేసిన పీఓ అశుతోష్ శ్రీవత్సవ



**గుమ్మలక్ష్మీపురం, జూలై , (మేజర్ న్యూస్):** గుమ్మ లక్ష్మీ పురం మండలంలో గల పలు గిరిజన సంక్షేమ పాఠశాలలు, వసతి గృహలను, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను పార్వతీ పురం ఐటీడీఎ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా గుమ్మ లక్ష్మీపురంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలను సందర్శించిన ఆయన అనంతరం భద్రగిరిలోని గిరిజన సంక్షేమ బాలుర జూనియర్ కళాశాలని, కొత్తగూడలోని గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి తనిఖీ చేశారు. అక్కడి తరగతి గదులను పరిశీలించిన ఆయన అక్కడి విద్యార్థులు, తల్లిదండ్రులతో ముచ్చటించారు. తదుపరి వంటశాలల సౌకర్యాలను, నిర్దేశించిన మెనూ ప్రకారం ఆహార నాణ్యతను, స్టాక్ రిజిష్టర్లను పరిశీలించి సమీక్షించారు. అనారోగ్యంతో బాధపడుతున్న విద్యార్థులతో మమేకమై వైద్య సిబ్బందికి, ప్రధానోపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అలాగే పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల్లో పారిశుధ్యం తప్పనిసరిగా చేయాలని, ప్రతిరోజూ శుభ్రం చేయాలని పీఓ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో ఏటిడబ్ల్యూ ఓ కే. చంద్రబాబు నాయుడు, తహాశీల్దార్ ఎన్. శేఖరం, ఎంపీడీవో త్రివిక్రమ రావు, గిరిజన సంక్షేమ శాఖ మరియు ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ ఏడాది పాలనపై “తొలి అడుగు”

### కొప్పల వెలమ కార్పొరేషన్ డైరెక్టర్ మధు ఆధ్వర్యంలో కార్యక్రమం



**గరుగుబిల్లి, జూలై 2, మేజర్ న్యూస్:** కూటమి ప్రభుత్వ ఏడాది పాలన విజయాలపై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం అమలు చేసిన పథకాలపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం చేపడుతున్నారు. ఈనేపథ్యంలో బుధవారం మండల పరిధిలోని నాగూరు గ్రామంలో రాష్ట్ర కొప్పుల వెలమ సంక్షేమము మరి యు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మరియు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు అక్కేన మధుసూదన రావు కార్యక్రమంను ప్రారంభించారు. సుపరిపాలనలో తొలిఅడుగు కార్య క్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అమలు చేసిన పథకాల గురించి వివరించారు. ఇంటింటి ప్రచార కార్యక్రమం అనం తరం రాష్ట్ర కొప్పుల సంక్షేమం మరి యు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ సంవత్సరంలో ప్రభుత్వం ఎన్ని కల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజల యొక్క సంతృప్తి స్థాయిని ఇంటింటికి వెళ్లి అడిగి తెలుసుకోవడం జరుగు తుందన్నారు.అదేవిధంగా సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు కృషి చేయడం జరుగుతుందని మధుసూదనరావు పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయ మని తెలిపారు.ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ అని ఈమేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథ కాలు అందించిన ఘనత కూటమి ప్రభుత్వంకే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏడాదిలో అభివృద్ధి మరియు సంక్షేమము రెండు కళ్ళుగా ఎన్నో అభివృద్ధి కార్య క్రమాలు చేయడం జరుగుతుంద న్నారు.ఈకార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్య కర్తలు, పాల్గొన్నారు.

## సోంబర మాస్టర్ గిరిజనాభివృద్ధికి కృషి చేయాలి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 2 (మేజర్ న్యూస్):** గిరిజన సంక్షేమ శాఖలో ఉపాధ్యాయులుగా పని చేస్తు సుదీర్ఘమైనటువంటి సేవలు అందించి ఇటీవల పదవి విరమణ చెందిన బిడ్డిక సొంబర మష్టారు తన పదవీ విరమణ అనంతరం గిరిజనాభివృద్ధికి కృషి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తోయక జగదీశ్వరి, పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి అశుతోష్ శ్రీవాత్సవ లు కొనియాడారు. ముందుగా సొంబర మాస్టారు దంపతులకి సాలువాతో సత్కరించి చిరు సన్మానం చేశారు. అనంతరం మాట్లాడుతూ, సొంబర మాస్టార్ శేష జీవితం ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు సుఖంగా జీవించాలని, మీ యొక్క వంశాభివృద్ధి జరగాలని కోరుకుంటూ, మీ పదవీ విరమణ జీవితం అద్భుతంగా ఉండాలని అన్నారు. అలాగే సవర భాషాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏటి డబ్ల్యూ ఓ చంద్రబాబు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి శ్రీనివాసరావు, ఎల్విన్ పేట సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, వర్తక సంఘం అధ్యక్షులు జి. హరిప్రసాదరావు, ఏపీ గిరిజన గురుకుల బాలుర కళాశాల ప్రిన్సిపాల్ యుగంధర్, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు, అధికారులకు అందుబాటులో ఉండి.. సమయపాలన పాటించాలి



**గుమ్మలక్ష్మీపురం, జూలై 2 (మేజర్ న్యూస్):** గిరిజన సహకార మార్కెటింగ్ సొసైటీ వీ సి, మేనేజింగ్ డైరెక్టర్ మరియు జిసిసి చైర్మన్ ల ఆదేశాలల మేరకు గిరిజన సహకార మార్కింగ్ సొసైటీ కు చెందిన డిఆర్ డిపో సేల్స్మెన్లు, డీలర్లు ప్రజలకు,అధికారులకు అనునిత్యం అందుబాటులో ఉండి సమయానుకూలంగా సేవలను పాటించాలని జిసిసి పార్వతిపురం డివిజనల్ మేనేజర్ జే.రామారావు అన్నారు. బుధవారం ఆయన రస్తా కుంటుబాయ్, కేదారిపురం, రెల్ల మరియు తాడికొండ డి.ఆర్.డిపో లను ఆకస్మికంగా తనిఖీ చేసి పలు సూచనలు సలహాలు చేశారు. ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు సమయం పాటిస్తూ రానున్న వర్ష కాలంలో బియ్యం మరియు నిత్యావసర సరుకులు జాగ్రత్తగా భద్రపరుచుకొని ఉంచాలని సెల్సేమెన్ లకి తగు సూచనలు చేశారు. ప్రజలకు నిత్యవసర సరుకులను పంపిణీలో ఎటువంటి అవతల చేయరాదన్నారు. ఈయన వెంట జి.ఎల్. పురం సొసైటీ బ్రాంచి మేనేజర్ యస్.రాము, రెల్లా సెల్సేమెన్ కె. భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీతంపేట ఐటిఐ విద్యార్థులు ఉదారత

### 30 బ్యాగుల రక్త దానం



**సీతంపేట జూలై 2 మేజర్ న్యూస్:** సీతంపేట ఏరియా హాస్పిటల్ వారి ఆధ్వర్యం లో బుధవారం సీతంపేట గవర్నమెంట్ ఐటీఐ కాలేజీ నందు స్వచ్ఛంద రక్త దాన శిబిరం సీతంపేట ఏరియా ఆసుపత్రి సిబ్బంది ఆధ్వర్యంలో ఏర్పాటు చేయబడిన దని ఏరియా ఆసుపత్రి సూపరేండెంట్ బి శ్రీనివాస రావు తెలిపారు. ఐటి ఐ విద్యార్థులు తమ ఉదారత తో 30 బ్యాగ్స్ రక్తం దానం చేశారని ఐటి ఐ ప్రిన్సిపాల్ గిరి తెలిపారు. ఈ కార్యక్రమం లో ఐటిఐ ఇన్స్ట ర్ పలువురు పాల్గొన్నారు

## మక్కువ టీడీపీ అధ్యక్షులుగా మళ్లీ వేణుగోపాలనాయుడే



**మక్కువ, జూలై 2,( మేజర్ న్యూస్) :** సాలూరు నియోజకవర్గం పరిధిలోగల మక్కువ మండల టీడీపీ అధ్యక్షులుగా గుళ్ల వేణుగోపాలనాయుడు మళ్లీ రెండవసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి నియోజకవర్గం పరిధిలో గల సాలూరు పట్టణంతో పాటు పాచిపెంట, మెంటాడ, మక్కువ మండలాల పార్టీ అధ్యక్షులను ప్రకటించారు. ఈ నేపథ్యంలో మక్కువ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రెండవ సారీ మళ్లీ గుళ్ల వేణుగోపాలనాయుడు నే నియామకం చేశారు. రెండవసారి మండల పార్టీ అధ్యక్షులుగా గుళ్ల వేణుగోపాలనాయుడు నియమించిన మంత్రి గుమ్మడి సంధ్యారాణికి మండలం నాయకులు, కార్యకర్తలు, అభిమాను అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రెండవసారి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన గుళ్ల వేణుగోపాలనాయుడు మాట్లాడుతూ.. మక్కువ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా రెండవసారి తమకు అవకాశం కల్పించిన ప్రియ అభిమాన మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో మళ్లీ మండల పార్టీ అధ్యక్షులు బాధ్యతలు అప్పగించినందుకు మండలంలో గల ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తమపై నమ్మకంతో ఉంచిన బాధ్యతను అహర్నిశలు కృషిచేసి పార్టీ అభివృద్ధికి నిరంతరం పని చేస్తారని ఆయన తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తల సమన్వయంతో పార్టీని మరింత బలోపేతం చేసి ముందు నడిపిస్తానని, రానున్న స్థానిక సంస్థ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం సాధించే దిశగా నాయకులు కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు అడుగులు వేస్తారని ఆయన తెలిపారు.

## సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ప్రజల వద్దకు తీసుకువెళ్లాలి: ఎమ్మెల్యే బేబినాయన





**బొబ్బిలి, జూలై 2, మేజర్ న్యూస్:** సుపరిపాలలో తొలి అడుగు" కార్యక్రమంపై బొబ్బిలి నియోజకవర్గ టీడీపీ నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ఆర్ వి ఎస్ కె కె రంగారావు (బేబినాయన) దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు మరియు టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం గడిచిన సంవత్సర కాలంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి మరియు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలను గురించి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం ద్వారా ప్రజల్లోకి తీసుకువెళ్లాలని తెలిపారు.బుడా చైర్మన్ తెంటు లక్ష్మునాయుడు మాట్లాడుతూ పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు, క్లస్టర్, యూనిట్ మరియు బూత్ ఇంచార్జ్ లు డోర్ టు డోర్ సందర్శించి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్.పి.భంజ్ దేవ్, శ్రీకాకుళం జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ శ్రీ చౌదరి అవినాష్, టీడీపీ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హైకోర్టు ఉత్తర్వులను అమలు చేయాలి

### సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి మన్మధరావు



**బలిజిపేట. జూలై 2 మేజర్ న్యూస్:** హైకోర్టు ఉత్తర్వులు పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ వారి లీగల్ ఉత్తర్వులు ప్రకారం బలిజిపేట మండలం అరసాడ జిల్లా పరిషత్ స్కూల్లో తొలగించిన వంటమలను నైట్ వాచ్మెన్ విధుల్లో చేర్చుకోవాలి, కోర్ట్ ఆర్డర్ కలెక్టర్ గారి లీగల్ నోటీసులు డిలే చేసి కొత్త వారికిఅకౌంట్లు ఓపెన్ చేయమని ఒత్తిడి చేస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి,(డి ఈ ఓ) రాజకుమార్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వై మన్మధరావు డిమాండ్ చేశారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ బలిజిపేట మండలం అరసాడ జడ్పీహెచ్ స్కూల్లో గత 22 సంవత్సరాలు నుండి వంట చేస్తున్న గిరిజన రజక మహిళలను కులం పేరుతో దూషిస్తూ రాజకీయ కక్షతో అన్యాయంగా గత సంవత్సరం తొలగించారు కలెక్టర్ గారిని డీఈఓ ని ఎమ్మార్వో ఎంపీడీవో ఎంఈఓ కి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న వీళ్ళ సమస్య పరిష్కారం కాలేదు, తప్పని పరిస్థితుల్లో హైకోర్టును ఆశ్రయించారు హైకోర్టు ఉత్తర్వులను ఇచ్చింది జిల్లా కలెక్టర్ లీగల్ సెల్ ఉత్తర్వులు ఇచ్చి మధ్యాహ్న భోజన పథకం కార్మికులను కొనసాగించాలని చెప్పారు జిల్లా విద్య అధికారి డీఈవో రాజ్ కుమార్ , సమస్యను పరిష్కారం చేయమని అడిగిన పరిష్కారం చేయకపోగా రాజకీయ ఒత్తిడి కి తలవొగ్గి వీళ్ళని స్కూల్లో జాయిన్ కాకుండా చూడమని డిలే చేయండి అని కొత్త వారి పేరా ఎకౌంటు ఓపెన్ చేయమని చెప్పడము అంటే డీఈఓ పై ఎంతలా రాజకీయ ఒత్తులు ఉన్నాయో అర్థం అవుతుంది, పైగా ఎంఈఓ ని బెదిరించి బలవంతంగా సంతకం చేయమని ఒత్తిడి చేయడం తగదు ఇప్పటికైనా కోర్ట్ ఆర్డరు కలెక్టర్ లీగల సెల్ ఉత్తర్వులను ప్రకారం పాతవారిని పనులు చేర్చుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం కొట్టిశ. కళావతి, గోడబ.చిన పార్వతి,గోడబ. పార్వతి, అరసాడ.అప్పిశెట్టి పాల్గొన్నారు

## కాలువలో పూడికలు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించిన కమిషనర్ రామలక్ష్మి



**బొబ్బిలి, జూలై 2, మేజర్ న్యూస్:** వర్షాకాలం దృష్టి లో పెట్టుకొని కాలువలో పూడికలు లేకుండా చూడాలని సిబ్బంది ని మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి ఆదేశించారు.ఉ మేరకు కమిషనర్ శ్రీమతి ఎల్. రామలక్ష్మి క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా శానిటరీ ఇన్స్పెక్టర్, పబ్లిక్ హెల్త్ మేస్త్రీలు మరియు వార్డు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీలతో మేధరబంధ జంక్షన్,మార్కెట్ రోడ్,రాజా నగర్ కోలని మరియు టి. బి.ఆర్ థియేటర్ రోడ్ జంక్షన్ నందు పర్యటించారు.అలాగే ప్రస్తుత వర్షాలు కురుస్తున్నందున చిన్న పెద్ద కాలువలో ఉన్న సిల్ట్ ను లేకుండా డ్రైన్ పద్ధతిలో పనులను పూర్తి చేయవలసిందిగా శానిటరీ ఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు. అనంతరం టీబీఆర్ థియేటర్, నంబియార్ వేణు రైస్ మిల్లు జంక్షన్ నందు ఉన్న కాలువలలో సిల్ట్ లు లేకుండా డ్రెయిన్ ఔట్ లెట్లను క్లియర్ చేయించి నీరు పారే విధంగాచూడవలసిందిగా,మార్కెట్ రోడ్ నందు చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తివేసి శుభ్రం గా ఉంచాలని మరియు రోడ్లు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించవలసిందిగా శానిటరీఇన్స్పెక్టర్ వారికి ఆదేశించారు.

## టీడీపీలో చేరిన బూర్జ వైసీపీ నాయకులు

### కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఎమ్మెల్యే విజయ్ చంద్ర





**సీతానగరం, జూలై, మేజర్ న్యూస్:** మండలం బూర్జ గ్రామానికి చెందిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం మధ్యాహ్నం ఆ గ్రామానికి చెందిన సుమారు 70 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలుగుదేశం పార్టీలో చేరగా, ఎమ్మెల్యే వారికి టిడిపి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా విజయ్ చంద్ర మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పెద్దఎత్తున ఇతర పార్టీల నాయకులు కార్యకర్తలు టిడిపిలో చేరుతున్నారని వెల్లడించారు. అభివృద్ధిని ఆకాంక్షించే నాయకులు ఎవరైనా టిడిపిలో చేరితే స్వాగతిస్తామని ఆయన తెలిపారు. పార్టీలో చేరిన నాయకులకు ఎల్లవేళలా అండగా ఉంటానని, టిడిపి అభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకుడు కార్యకర్తలు పాల్గొన్నారు

## సైనికుడికి బొబ్బిలి బ్రహ్మ కుమారిస్ ఘన స్వాగతం



**బొబ్బిలి, జూలై 2, మేజర్ న్యూస్:** బొబ్బిలి ప్రజా పితా బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వ విద్యాలయం సంస్థ కేంద్ర ఇంఛార్జ్ బి . కె . రాజేశ్వరి అక్కయ్య బుధవారం ఉదయం బ్రహ్మ కుమారిస్ దివ్యానుభూతి జ్ఞాన మందిరం బొబ్బిలి లో బీఎస్ఎఫ్ జవాన్ కు ఘన స్వాగతం చేశారు. బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో హెడ్ కానిస్టేబుల్ గా సేవ చేస్తున్న బొబ్బిలి బ్రహ్మ కుమారీస్ సంస్థకు చెందిన బి.కె.అప్పారావు సెలవులు పెట్టి వచ్చారు. ఆపరేషన్ సిందూర్ లో పాకిస్థాన్ ఆర్మీ తో ఎదురు కాల్పులు జరిపి మన భూభాగంలోకి మిలిటెంట్లు చొరబడనివ్వకుండా, కాపాడుతూ పాకిస్తాన్ డ్రోన్లను ధ్వంసం చేసి సిందూర్ ఆపరేషన్ లో భరత మాత బిడ్డ అని నిరూపించుకున్నారు.134 బెటాలియన్ బీఎస్ఎఫ్ లో విశేష సేవలను చేస్తున్న అప్పారావు వారి పరివారం తో సంతోషాన్ని పంచుకోవడానికి స్వగ్రామం బొబ్బిలి వచ్చారు. జమ్మూ &కాశ్మీర్ లో 15 సంవత్సరాల సర్వీస్ అనుభవం కలిగి ఉన్నారు. మిలిటెంట్లు ను ఎన్ కౌంటర్ చేయడం లో మంచి అనుభవం ఉంది. ఇటువంటి సైనికుడు ఉండటం ఎంతో సంతోషం బొబ్బిలి బ్రహ్మ కుమారీస్ సంస్థ సభ్యులు సన్మాన సత్ కార్యం చేసి అభినందనలు తెలియచేసారు. ఈ సందర్భంగా బీఎస్ఎఫ్ జవాన్ అప్పారావు మాట్లాడుతూ నేను ఆపరేషన్ సిందూర్ లో పాల్గొని నాతో ఉన్న సైనికులకు ఎటువంటి నష్టం కలగకుండా సక్సెస్ అవ్వడానికి ముఖ్య కారణం బ్రహ్మ కుమారీస్ సెంటర్ లో నేర్చుతున్న రాజ యోగ మెడిటేషన్ నేను రాజయోగ మెడిటేషన్ శిక్షణ తీసుకొని నిత్యం ఆచరించడం వలన నన్ను నేను కాపాడుకుంటూ, నా తోటి సైనికులను కాపాడుకోగలిగాను. నా ఆత్మ విశ్వాసం తో తోటి సైనికులకు ఆత్మ విశ్వాసాన్ని కలిగించి పాకిస్తాన్ తో కాల్పులు చేసి ఆపరేషన్ సిందూర్ సక్సెస్ చేసి మేం అంతా సేఫ్ గా సురక్షితంగా తిరిగి మీముందు నిలబడటానికి కారణం రాజ యోగ మెడిటేషన్ చేయడం .ప్రతి ఒక్కరూ ఈ రాజయోగ మెడిటేషన్ నేర్చుకొని వారి వారి ఆత్మ విశ్వాసాన్ని బలోపేతం చేసుకొని ఆరోగ్యంగా ఆనందంగా ఉంటూ ఏ పరిస్థితి నైనా ఎదురుకోవచ్చు అని చెపుతూ ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలియచేసారు.

## సమాజ సేవలో ఉపాధ్యాయుడు సత్యారావు




**రావికమతం, జులై 2, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ వృత్తి తో పాటు సమాజసేవలో కూడా సత్యా రావు మాస్టారు ముందున్నరని ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవి కితాబు ఇచ్చారు మండల కేంద్రం జిల్లా పరిషత్ హై స్కూల్ లో తెలుగు పండిట్ బంటు సత్యారావు పదవి విరమణ సందర్భంగా బుధవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో 38 సంవత్సరాలు కొనసాగిన సత్యారావుకు ఎటువంటి మచ్చ లేదన్నారు. వృత్తి తో పాటు ప్రవృత్తిగా సమాజంలో వివిధ వర్గాలకు సేవ చేసినందున పదవి విరమణ కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో అభిమానులు హాజరయ్యారని తెలిపారు. అంకితభావంతో పనిచేసిన ఏ వ్యక్తి కి అయినా ప్రజలు అభిమానిస్తారనీ సత్యారావు మాస్టారు పదవీ విరమణ కార్యక్రమం ఋజువు చేసిందన్నారు. తన పదవి కాలంలో సహకరించిన ఉపాధ్యాయులు, విద్యార్థులు,కు సత్యా రావు మాస్టారు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం వివిధ వర్గాలు కు చెందిన అభిమానులు సత్యారావు దంపతులను ఘనంగా సన్మానించారు.

## గిరిజన రైతులకు వరి విత్తనాలు పంపిణీ



**దేవరాపల్లి, జులై 2, మేజర్‌న్యూస్:** మండలంలోని చింతలపూడి సచివాలయంలో గిరిజన రైతులకు వరి విత్తనాలను పంపిణీ చేశారు. ఖరీఫ్ కాలంలో రైతులకు అవసరమైన విత్తనాలను సిద్ధం చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. సచివాలయం అగ్రికల్చర్ అధికారి డి. వరుణ్ ఆధ్వర్యంలో బుధవారం వరి విత్తనాల పంపిణీ జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి గ్రామ శాఖ అధ్యక్ష, ఉపాధ్యక్షులు దాసు, రమణ సావు జగన్నాథం, గ్రామ కమిటీ సభ్యులు, కార్యదర్శులు కొరతం లక్ష్మణ, మూలగుమ్మి నారాయణ, సావు శ్రీనివాసరావు, కథరాజు కృష్ణ, టోకూరు అప్పలరాజు, బూత్ కమిటీ ఇన్చార్జ్ దాసు, సింహాద్రి, గుంట శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గురువులకు సన్మానం



**దేవరాపల్లి, జులై 2, మేజర్‌న్యూస్:** మండలంలోని కాశీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత 8 సంవత్సరాలుగా పని చేసి గత నెలలో జరిగిన బదిలీలలో భాగంగా కొరువాడ, కోటపాడు, కోడూరు పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు సుజాత, రామలక్ష్మి, సూర్య లను మండల విద్యా శాఖాధికారిణి వి.ఉషారాణి , గ్రామ సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ ఆదిరెడ్డి వరలక్ష్మి, ఉపసర్పంచ్ ఆదిరెడ్డి సింహాచలం నాయుడు, ప్రధానోపాధ్యాయురాలు ఆర్. సుజాత ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అనంతరం నూతన ప్రధానోపాధ్యాయణి ఆర్.సుజాతను మండల విద్యాశాఖ అధికారిణి ఉషారాణి, గ్రామ ప్రెసిడెంట్, పేరెంట్స్ కమిటీ చైర్ పర్సన్ గ్రామ ఉపసర్పంచ్ సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ 2 ఉషారాణి మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయులే మార్గ సూచకులని , వారి అడుగుజాడల్లో నడుచుకుంటే మంచి ఉన్నత పౌరులుగా తయారవుతారని తెలిపారు. సుజాత, రామలక్ష్మిలు మాట్లాడుతూ విద్యార్థులతో వాళ్లకు గల సాన్నిహిత్యాన్ని గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాము, మాధవి, నారాయణ, ప్రకాష్, సత్యవతి, పూర్ణిమ, సూర్య ప్రభ, కొట్టాన రాంబాబు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

## మహిళ మెడలో బంగారుతాడు చోరీ

**కశింకోట, జూలై 2, మేజర్‌న్యూస్:** మహిళ మెడలో నాలుగుతులాల పుస్తెలతాడు గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు లాక్కొని పరారైనట్లు సీఐ అల్లు స్వామినాయుడు తెలిపారు. మంగళవారం సాయంత్రం స్థానిక సంత బయలు నుంచి చదరం సత్యవతి అనే మహిళ నడిచి వెళుతుండగా స్థానిక జియోమార్టు వద్ద నుండి ఇంటికి వెళుతుండగా బైక్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు అడ్డుకొని మెడలోని ఉన్న నాలుగు తులాలు పుస్తెలతాడును తెంపుకొని జాతీయ రహదారి వైపు పరారయ్యారు. బాధితురాలు సత్యవతి ఫిర్యాదు మేరకు ఎస్ ఐ కే లక్ష్మణరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమం



**దేవరాపల్లి, జులై 2, మేజర్‌న్యూస్:** మండలంలోని కొత్తపెంట, ములకలపల్లి గ్రామంలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం జరుగుతుందని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు పెద్దాడ వెంకటరమణ తెలిపారు. ఉదయం 9 గంటలకు ప్రారంభమైన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి హాజరుకానున్నట్లు తెలిపారు. అదే విధంగా మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ శాఖ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, క్లస్టర్ యూనిట్, బూత్ సెక్షన్ ఇంచార్జిలు తప్పనిసరిగా హాజరు కావాలని ఆయన కోరారు.

## వంగలిలో స్వచ్ఛత పక్వాడ




**సబ్బవరం, జూలై 2, మేజర్‌సూర్య:** సబ్బవరం మండలం వంగలి గ్రామపంచాయతీలో బుధవారం స్వచ్ఛత పక్వాడ కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఐ ఐ పి ఈ డైరెక్టర్ సాలివాహన్, రిజిస్టర్ రాంపాల్ దివేది, నోడల్ ఆఫీసర్ మురళి కృష్ణ , ఎం ఈవో రవీంద్ర బాబు, సర్పంచ్ ఆకుల శ్రీహేమ గణేష్ పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## బి ఎన్ రోడ్డు అభివృద్ధి పనుల్లో జాప్యం పట్ల ఎమ్మెల్యే అసంతృప్తి



**రావికమతం, జూలై 2, మేజర్‌న్యూస్:** నిధులు మంజూరై ఏళ్లు గడుస్తున్న బి ఎన్ రోడ్డు అభివృద్ధి పనులు పూర్తి చేయకపోవడంపై ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ రాజు అసంతృప్తి వ్యక్తం చేశారు. ఆర్ అండ్ బి సూపరిటెండెంట్ ఇంజనీర్ సుధాకర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విద్యాసాగర్ లతో కలిసి ఆయన బుధవారం చోడవరం నుంచి రోలుగుంట వరకు ఈ రోడ్డుపై ఏర్పడ్డ చెరువులను తలపిస్తున్న గుంతలు ను చూపించారు. నిత్యం ఈ రహదారిలో ప్రమాదాలు చోటు చేసుకోవడం, వాహనాలు కొరుకుపోతున్నందున తక్షణం రోడ్డు అభివృద్ధి పనులు చేపట్టాలని తెలిపారు. సాంకేతికపరమైన ఇబ్బందులు ఉన్నయెడల తాత్కాలికంగా నైనా చోడవరం నియోజకవర్గం పరిధిలో ఉన్న ఈ రహదారి లో ఏర్పడ్డ గుంతలను యుద్ధ ప్రాతిపదికన క్వారీ మెటల్ తో పూడ్చాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ రహదారిలో మేడివాడ వద్ద మోకాళ్లు లోతు ఉండి బురదతో కూడిన గుంతలో ఎమ్మెల్యే స్వయంగా నడిచి పాత చారులు ద్విచక్ర వాహనదారులు, భారీ వాహనాలు ఈ రహదారిలో ఏ విధంగా రాకపోకలు సాగించాలని ప్రశ్నించారు. ప్రజల్లో తిరుగుబాటు రాకముందే ఈ రహదారిని గుంతల రహితంగా తీర్చిదిద్దాలని ఆర్ అండ్ బి అధికారులను ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విశాఖ డైరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షుడు రాజానకొండ నాయుడు , తదితరులు పాల్గొన్నారు.

## దేవరాపల్లి హైస్కూల్లో కూలిన ప్రహరీ గోడ



**దేవరాపల్లి, జూలై 2, మేజర్‌న్యూస్:** దేవరాపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రహరీ గోడ మంగళవారం అర్ధరాత్రి సమయంలో కూలిపోవడంతో విద్యార్థులు, తల్లిదండ్రుల్లో తీవ్ర ఆందోళన నెలకొంది. ఐదు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు, బాలికల వసతి గృహ నిర్మాణ పనుల్లో భాగంగా గోడకు ఆనుకొని వేసిన మట్టి కారణంగా గోడ బలహీనమై కూలిపోయింది. విద్యార్థుల భద్రత కోసం తక్షణమే గోడ పునర్నిర్మాణం చేపట్టి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## కష్టం కాలంలో పార్టీకి వెన్నంటి ఉన్న కార్యకర్తలకు గుర్తింపు

### మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్



**రావికమతం, జూలై 2, మేజర్‌న్యూస్:** కష్ట కాలంలో పార్టీకి వెన్నంటి ఉన్న కార్యకర్తలు తాను చిరస్థాయిగా గుర్తుంచుకుంటానని అనకాపల్లి జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు, చోడవరం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలిపారు. మండల కేంద్రం తిరుమల ఫంక్షన్ హాల్ లో వైఎస్ఆర్సిపి మండల స్థాయి విస్తృత సమావేశం బుధవారం నిర్వహించారు. దీనిలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన వాలంటీర్లు వ్యవస్థ, సచివాలయాలు ఏర్పాటుతో కార్యకర్తలకు విలువ లేకుండా పోయిందని గుర్తించమన్నారు .ఈ కారణంగానే సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చవిచూసామని ఒప్పుకున్నారు. అడిగేవారికి అన్నం పెడితే గుర్తుంచుకుంటారని పార్టీ అధిష్టానం నిర్ణయానికి వచ్చిందన్నారు. ఈ కారణంగా జగన్మోహన్ రెడ్డి 2.0 లో పార్టీ కార్యకర్తలకు పెద్ద పేట వేస్తానని హామీ ఇచ్చిన విషయం తెలిసిందేనన్నారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు చోడవరం నియోజకవర్గంలో కూడా కష్టపడి పనిచేసే వారికి గుర్తింపు తగిన ఆర్థిక భరోసా కల్పించాలని నిర్ణయించమని చెప్పారు. కార్యకర్తలు కష్టాల్లో ఉన్నప్పుడు, ప్రతిపక్షం నుంచి దాడులకు గురైనప్పుడు మండల నాయకత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వీరి స్థాయి దాటిన దాడులను తిప్పి కొట్టేందుకు తాను సిద్ధంగా ఉంటానని తెలిపారు. ముఖ్యంగా అధికారం కోల్పోయినప్పుడు రాజకీయంగా ఎదిగేందుకు, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకునేందుకు ఆకాశం ఉంటుందన్నారు ఈ దిశగా యువత కృషి చేయాలని కోరారు. మనకున్న ఓటు బ్యాంకు తోపాటు తటస్థ ఓటర్లు ను ఆకట్టుకునే విధంగా ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు బాబు షూరిటీ – మోసం గ్యారంటీ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. సూపర్ సిక్స్ పథకాలలో ఆడబిడ్డ పథకం పి4 పథకానికి అనుసంధానం చేయడం , నిరుద్యోగ భృతి స్కిల్ డెవలప్మెంట్ కు ముడి పెట్టడం, మహిళలకు ఉచిత బస్సు ఆగస్టు 15 నుంచి అనీ ప్రకటించడం అది ఏ సంవత్సరం చెప్పకుండా ప్రజలను మోసం చేయడం, పై ఇంటింటికి వెళ్లి ప్రచారం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ముక్కా మహాలక్ష్మి నాయుడు, మాజీ జెడ్పిటిసి ఆసరి వాసు గోవిందరావు, ఎంపీపీ పైలరాజు కంచిపాటి జగన్నాథరావు, , గుమ్మడి సత్యదేవ, ఏడు వాకా సత్యా రావు, తలారి ఆదిమూర్తి, మచ్చ భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**ఆమదాలవలస, జూలై 2, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం గాజులకొల్లివలస సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 11కేవీ ఫీడర్లలో చెట్లు కొమ్మల తొలగింపు, విద్యుత్ లైన్ల మరమ్మత్తులు నిర్వహిస్తున్న కారణంగా శుక్రవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పైడి యోగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫీడర్ల పరిధిలో శుక్రవారం ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు గాజులకొల్లివలస, చిన్న జొన్నవలస, మునగవలస, అక్కులపేట, శ్రీనివాసాచార్యుల పేట, ఈసర్ల పేట, మండాది, రామచంద్రపురం, చిట్టి వలస, సైలాడ, ధన్నాన పేట, పొన్నంపేట, శ్రీహరిపురం, దివంజీపేట, తదితర గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని తెలియజేశారు. ఈ అంతరాయానికి విద్యుత్ వినియోగదారులు సహకరించాలని అన్నారు

## ఎడ్యుకేషన్ హబ్‌గా ఎచ్చెర్ల



**రణస్థలం, జూలై 3, మేజర్‌న్యూస్:** బుధవారం ఆంధ్రప్రదేశ్ సచివాలయం లో గౌరవ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ను ఎచ్చెర్ల శాసనసభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ( ఎన్ ఈ ఆర్ ) కలిశారు. ఈ సందర్భంగా నిరుద్యోగ యువత కోసం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు ఆవశ్యకత ను ఎమ్మెల్యే ఎమ్మెల్యే వివరించారు. రణస్థలం మండలం లో డిగ్రీ కాలేజ్ ఏర్పాటు పురోగతి గురించి నియోజకవర్గం లో ఉన్న విద్యాసంస్థలు ఐఐఐటి, అంబేద్కర్ యూనివర్సిటీ ల అభివృద్ధి కోసం గామీణ ప్రాంతం లో ప్రాథమిక పాఠశాల లు మెర్జింగ్ వలన ఎదురవుతున్న ఇబ్బందులు గురించి మంత్రి లోకేష్ బాబు దృష్టికి తీసుకొని వచ్చినట్లు ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు పేర్కొన్నారు. ఎచ్చెర్ల నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా తీర్చి దిద్ద దానికి తోడ్పాటు అందించాలని, నియోజకవర్గం పర్యటన కు రావలిసిందిగా విజ్ఞప్తి చేయగా సానుకూలంగా లోకేష్ స్పందించినట్లు తెలియజేసారు.

## పాఠశాలను తరలించరాదని ధర్నా



**ఆమదాలవలస, జూలై 2, మేజర్‌న్యూస్:** ఆమదాలవలస మండలం గాజుల కొల్లివలస మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను వేరొక పాఠశాలలో విలీనం చేయవద్దంటూ బుధవారం నిరసన చేపట్టారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులంతా కలిసి పాఠశాల గేటు ముందు విలీనం వద్దంటూ నిరసన వ్యక్తం చేశారు. 100 సంవత్సరాలు చరిత్ర కలిగిన పాఠశాలలో ప్రస్తుతం 30 మంది విద్యార్థులు చదువుతున్నారని, ఇటువంటి పాఠశాలను తరలించకుండా న్యాయం చేయాలని అధికారులను కోరారు. ఎన్నో ఏళ్ల చరిత్ర కలిగిన పాఠశాలను ఆరుగురు విద్యార్థులు ఉన్న ఆర్ఆర్ కాలనీ పాఠశాలలో 3,4,5 తరగతులను విలీనం చేయడం భావ్యం కాదన్నారు. ఈ సమస్య గురించి ప్రజా ప్రతినిధులకు, విద్యాశాఖ అధికారులకు విన్నవించడం జరిగిందని, పునః పరిశీలన చేసి పాఠశాలకు తగిన గుర్తింపు కలిగించాలని కోరారు.

## వైకాపా మండల ఉపాధ్యక్షుడిగా సన్యాసిరావు



**ఆమదాలవలస, జూలై 2, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆమదాలవలస మండల ఉపాధ్యక్షుడిగా కొత్తవలస గ్రామానికి చెందిన కూటికుప్పల సన్యాసిరావు నియామకం అయ్యారు. ఆముదాలవలస మండల పార్టీ కమిటీని పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం నియమించారు. ఈ కమిటీలో చీమలవలస ఎంపీటీసీ ప్రతినిధి, కొత్తవలస గ్రామానికి చెందిన సన్యాసిరావు నియామకం పొందారు. కమిటీలో ఉపాధ్యక్ష పదవిని ఎంపిక చేసినందుకు పార్టీ అధ్యక్షులు జగన్మోహన్ రెడ్డికి, జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణ దాస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, నియోజకవర్గ ఇన్చార్జ్ చింతాడ రవికుమార్ కు ధన్యవాదములు తెలియజేశారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతను పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తూ, ప్రజా సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని సన్యాసిరావు తెలియజేశారు. ఎంతో నమ్మకంతో అప్పగించిన బాధ్యతను గ్రామాల్లో పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు పనిచేస్తానన్నారు.


## సాగునీటి కాలువలో పూడికతీత పనులకు
## రూ. 42.80 లక్షలు మంజూరు



**ఆమదాలవలస, జూలై 2, మేజర్‌న్యూస్:** సరుబుజ్జిలి మండలం యరగాం -పురుషోత్తపురం ఓపెన్ హెడ్ వంశధార కాలువలో పూడికతీత పనులకు నిధులు మంజూరైనట్లు ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ కార్యాలయం నుంచి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాగునీటి కాలువలో 10 పనులు చేయడానికి జిల్లా మినరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 42.80 లక్షల రూపాయలు నిధులు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. వంశధార కాలువలో 10 పూడిక తీత పనులు చేయటం వలన రైతులకు సాగునీటి కష్టాలు తీరి, ఖరీఫ్ సీజన్ కు పూర్తిస్థాయిలో సాగునీరు అందించడానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. కాలువ పూడిక తీయత పనులకు నిధులు మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడుకు, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు స్థానిక ఎమ్మెల్యే, పీయుసీ చైర్మన్ కూన రవికుమార్ కృతజ్ఞతలు తెలియజేసినట్లు ఆ ప్రకటనలో పేర్కొనడం జరిగింది.

## బాబు ష్యూరిటీ - మోసం గ్యారెంటీ

**వైసీపీ మండల అధ్యక్షులు గండివలస పిలుపు.**



**కొత్తూరు, జూలై 2, మేజర్‌న్యూస్:** వైసిపి రాష్ట్ర అధ్యక్షులు వైయస్ జగన్ పిలుపు మేరకు జిల్లా కేంద్రం లో గురువారం తలపెట్టే బాబు ష్యూరిటీ -మోసం గ్యారెంటీ (చంద్రబాబు మేని పేస్టో గుర్తు చేస్తూ ) కార్యక్రమానికి మండలం నుండి వైసీపీ కార్యకర్తలు, నాయకులు తరలి రావాలని మండల పార్టీ అధ్యక్షులు గండివలస ఆనందరావుఒక ప్రకటన లో పిలుపు నిచ్చారు. అరసవెల్లి రోడ్ లో గల సన్ రైజ్ హోటల్ లో జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరుపుతుందని ఆయన అన్నారు. జిల్లా పార్టీ అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ అధ్యక్షతన జరిగే సమసవేశంలో రాష్ట్ర పార్టీ క్రమశిక్షణ సభ్యూరాలు రెడ్డి శాంతి పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి , ఎమ్మెల్సీ బొత్స సత్యన్నారాయణ, రీజనల్ కోఆర్డినేటర్ కూరసాల కన్నబాబు,పార్లమెంట్ నియోజకవర్గం పరిశీలకులు కుంభ రవిబాబు, పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. కావున వివిధ హోదాల్లో ఉన్న నాయకులు హాజరు కావాలని కోరారు.

## స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల

**14582 ఉద్యోగాల భర్తీకి ఆహ్వానం**



**శ్రీకాకుళం, జూలై 2, మేజర్‌న్యూస్:** స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ (ఎస్ఎస్సి) 2025 సంవత్సరానికి సంబంధించిన కంబైన్డ్ గ్రాడ్యుయేట్ లెవల్ (సీజీఎల్) పరీక్షల నోటిఫికేషన్ విడుదల చేసిందని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తెలిపారు. ఈ మేరకు దేశవ్యాప్తంగా కేంద్ర ప్రభుత్వ విభాగాల్లో గ్రూప్ 'బి' మరియు 'సి' పోస్టుల భర్తీకి ఈ నోటిఫికేషన్ జారీ అయిందని, మొత్తం 14582 ఖాళీలు ఉండగా, ఆగస్ట్ 13 నుంచి 30 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు జరగనున్నాయని అన్నారు.

**దరఖాస్తు చివరి తేదీ:** ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరి తేదీ జూలై 4 రాత్రి 11:00 గంటల వరకు కాగా, ఫీజు చెల్లింపునకు గడువు జూలై 5 రాత్రి 11:00 వరకు. దరఖాస్తు సవరణకు అవకాశం జూలై 9 నుంచి 11 వరకు ఇచ్చారని, ఈ నోటిఫికేషన్ ద్వారా 37 రకాల ఉద్యోగాలు భర్తీ కానున్నాయని అన్నారు. ఇన్కమ్ ట్యాక్స్ ఇన్‌స్పెక్టర్, సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్, పోస్టల్ అసిస్టెంట్, ట్యాక్స్ అసిస్టెంట్, ఆడిటర్ లాంటి పోస్టులకు అర్హతలు, ఫీజు, దరఖాస్తు విధానం మొదలైన వివరాల కోసం అభ్యర్థులు https://ssc.gov.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని లేదా మై ఎస్ ఎస్ సి మొబైల్ యాప్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చని కలెక్టర్ తెలిపారు.

## మంచినీటి పథకాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

**రూ. 77 లక్షల విలువైన పనులు ప్రారంభం**



**శ్రీకాకుళం, జూలై 2, మేజర్‌న్యూస్:** నియోజకవర్గ పరిధిలోని నైర లో సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని స్థానిక శాసనసభ్యులు గొండు శంకర్ పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ఈ మంచినీటి పథకం ద్వారా గతంలో 25 గ్రామాలకు నీటి సరఫరా జరగదని, దానిని 42 గ్రామాలకు విస్తరించడం జరిగిందని తెలిపారు. ఈ నేపథ్యంలో మరో 11 గ్రామాలకు నీటి సరఫరా విస్తరించాలని ఆదేశించారు. అదేవిధంగా రక్షిత మంచినీటి పథకం సులభంగా నిర్వహించడానికి వీలుగా పంప్ హౌస్ చుట్టూ రైలింగ్, మెట్లు ఏర్పాటు చేయాలని, పంప్ హౌస్ ఆపరేటర్ లు ఇతర సిబ్బందికి సకాలంలో వేతనాలు చెల్లించాలని ఆదేశించారు. గ్రామాలకు నీటిని సరఫరా చేసే పైపులైల మరమ్మత్తులను, ఇతర మరమ్మతులను వెంటనే చేపట్టాలన్నారు. మంచినీటి పథకం పరిశీలించి ఫిల్టర్లకు ఎటువంటి నష్టం లేని విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం నైర పంచాయతీ వెంకటాపురంలో పల్లె పండగ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొని 77 లక్షల రూపాయల విలువగల పనులను ప్రారంభించారు. అందులో 31 లక్షల రూపాయలతో నిర్మించిన ఆరు సిసి రోడ్లు, నాలుగు కిలోమీటర్ల మేర 46 లక్షల రూపాయలతో నిర్మించిన బీటీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ కార్యక్రమాలలో ఎంపీడీవో బి శైలజ, డిప్యూటీ ఎంపీడీవో కే సూర్యనారాయణ, ఆర్డబ్ల్యూఎస్ డిఇఇ, ఎఇఇలు, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, కాంట్రాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, శీర రమణ, అరవల రవీంద్ర, నైరా, అలికాం, బట్టేరు, శిలాగాం సింగవలస, బరైవాను పేట సర్పంచులు, తదితరులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ ఫిర్యాదులు తక్షణం పరిష్కరించాలి



**రావికమతం, జూలై 2, మేజర్‌న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక కు జిల్లా, డివిజన్ స్థాయి అధికారుల నుంచి వచ్చిన దరఖాస్తులను తక్షణం పరిష్కరించాలని తాసిల్దార్ అంబేద్కర్ ఆదేశించారు. తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం వీఆర్వోలకు నిర్వహించిన సమాజంలో ఆయన మాట్లాడుతూ. మండలానికి సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి, నర్సీపట్నం డివిజన్ కార్యాలయానికి పలువురు వివిధ సమస్యలపై ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదులు ఇచ్చారన్నారు. వీటిపై తగు చర్యలు నిమిత్తం ఇక్కడకు వచ్చిన వాటిని ఆయా వీఆర్వోలకు అందజేసిన విషయం తెలిసిందే అన్నారు. వీటిని తక్షణం పరిష్కరించాలని కోరారు. కుల ధ్రువీకరణ పత్రాలు విచారణ నిర్దేశించిన కాలంలో పూర్తి చేయాలని సూచించారు. నీటి తీరువ వసూలు చేయాలని తెలిపారు. ఇంకను రేషన్ కార్డు హోల్డర్ లో కొంతమంది ఈకేవైసీ చేయించుకోలేదని అటువంటి వారికి రేషన్ నిలిచిపోయే అవకాశం ఉన్నందున తక్షణం ఈ కేవైసీ చేయించుకునే విధంగా చైతన్యవంతులును చేయాలని చెప్పారు. రేషన్ కార్డుకు సంబంధించి చేర్పులు మార్పులు కొత్త కార్డు లకు అందిన దరఖాస్తులు వీఆర్వో లాగిన్ నుంచి ఎమ్మార్వో లాగిన్ కు పంపాలని తెలిపారు.

## బి.ఎన్ రోడ్డుపై నిలిచిన బురద నీరు మళ్లింపు



**రావికమతం, జులై 2, మేజర్‌న్యూస్:** మండలంలో గర్నికం పంచాయతీ పరిధిలో బి ఎన్ రోడ్డుపై నిలిచిపోయిన బురద నీటిని తాత్కాలిక డ్రైనేజీలోకి మళ్ళించారు. రహదారులపై నిలిచిపోయి రాకపోకలకు ఇబ్బందిగా నీటిని డ్రైనేజీల్లోకి మళ్లించాలని డిపిఓ ఆదేశాలు జారీ చేశారని డిప్యూటీ ఎండిఓ స్వామి తెలిపారు. ఈ మేరకు బుధవారం గర్ణికం గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్డుపై నిలిచిపోయిన నీటిని క్లాప్ మిత్రులచే తాత్కాలిక డ్రైనేజీలలోకి మళ్ళించమన్నారు. అంతకుముందు ఎండిఓ కే వెంకన్న బాబు , ఆధ్వర్యంలో రావికమతంలో పలు విధుల్లో చెత్తను, మద్యం దుకాణాలు ముందు ఉన్న ఖాళీ మద్యం సీసాలను సంపద తయారీ కేంద్రానికి తరలించమనీ తెలిపారు.

## మహిళల భద్రతపై అవగాహన



**డుంబ్రిగుడ, జూలై 2, మేజర్‌న్యూస్:** సమాజంలో మహిళలపై జరుగుతున్న దాడులపై తీసుకోవాల్సిన జాగ్రత్త భద్రత స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఎస్సై ఏపీ నాయుడు ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల విద్యార్థినిలు, మహిళలు, బాలికలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. మహిళలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలుపై ప్రతి ఒక్క మహిళలు అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. కళాశాల సిబ్బంది అప్పలనాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పరవాడలో పర్యటించిన గండి బాబ్జి



**పరవాడ, జూలై 2, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రతిష్మాత్మకంగా చేపట్టిన సుపరిపాలన తొలి అడుగు లో బాగంగా పెందుర్తి నియోజకవర్గ ఇన్చార్జి గండి బాబ్జీ ముఖ్య అతిథిగా విచ్చేసి మేజర్ పంచాయితీ పరవాడ గ్రామం లో ఇంటింటా తిరిగి ప్రజలకు అన్ని పథకాలు గురించి వివరించడం, అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు గురించి వారిని అడిగి తెలుసుకోవడం, వాటిని మరింత విస్తృతంగా అమలు చేసేందుకు ప్రజలందరికీ పరిపాలన ఎలా ఉంది ఇంకేం కావాలి అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఎందుకు నియోజకవర్గ పరిశీలకులు కోరాడ రాజబాబు , గండి వంశీ , శ్రీ పైల సన్యాసిరావు మాస్టరు , మాజీ జెడ్పిటిసి పైలా జగన్నాథరావు మాజీ ఎంపీపీ మాసవరపు అప్పలనాయుడు మండల టిడిపి అధ్యక్షులు వియ్యపు చిన్నా అనకాపల్లి వ్యవసాయమార్కెట్ మాజీ వైస్ చైర్మన్ కన్నూరు వెంకట రమణ, ఇందల కొండలరావు, గొర్లి శ్రీనివాస్,మచ్చా శివ, పైలా చిన అక్కునాయుడు , పైలా వరలక్ష్మి ,పైల రామచంద్ర రావు, వర్రి చంద్ర శేఖర్ పైల బుజ్జి ,గొర్లి శ్రీను, గండి లక్ష్మి, ఇందల లావణ్య,పైల కృష్ణ , గండి మహేష్, కోన కృష్ణ, ద్వారపూడి సంతోష్,ఆచంట రాజు, మొల్లి బాలాజీ, అనకాపల్లి గోవింద్,పోతల మాధవరావు ,గుదే శైలజ ,కార్యకర్తలు, మహిళలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలను తెలుసుకోవడమే సుపరిపాలనలో తొలి అడుగు : ఎమ్మెల్యే శంకర్



**శ్రీకాకుళం, జూలై 2, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ వారి సమస్యలను తెలుసుకోవడం కోసమే సుపరిపాలనలో తొలి అడుగు లక్ష్యమని శాసనసభ్యులు గొండు శంకర్ పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు చేపట్టిన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా బుధవారం రూరల్ మండలం నైర పంచాయతీ వెంకటాపురం గ్రామంలో పార్టీ శ్రేణులతో కలసి ఆయన పర్యటించారు. గ్రామంలో ఇంటింటికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిదంగా ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, తొలి ఏడాది సాధించిన అభివృద్ధిని వివరించారు. అనంతరం అయన మాట్లాడుతూ, అధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తుంటే, వైకాపా నేతలు అర్ధం లేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే ధైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్యకు వచ్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, బూత్ ఇంచార్జిలు. క్లస్టర్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలను- తొలి అడుగు ఇంటింటికి.



**గాజువాక, జూలై 2, మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు బుధవారం గాజువాక నియోజకవర్గం 67 వార్డులో సుపరిపాలన – తొలి అడుగు ఇంటింటికీ తెలుగుదేశం పార్టీ కార్యక్రమం కార్యకర్తల కోలాహలం మధ్య ప్రారంభమయ్యింది. జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఇచ్చిన ఆదేశాలు పురస్కరించుకొని ఈ కార్యక్రమం చేపట్టామని స్థానిక శాసనసభ్యులు, ఆంధ్రప్రదేశ్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు తెలిపారు. వార్డు పరిధిలోని జోగవానిపాలెంలో కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు తో కలిసి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి ఏడాది కాలంలో తాము చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ తూచా తప్పకుండా అమలు చేస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి అసమర్థత విధానాల వల్ల రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొందన్నారు. తల్లికి వందనము మరియు ఎన్టీఆర్ ఆసరా పింఛన్లు, పేదవాడికి మూడు ఉచిత సిలిండర్లు, అన్న క్యాంటీన్, గాజువాక భూ సమస్య పరిష్కారానికి 45 జీవో మరియు విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికులు, నిర్వాసితుల హక్కులు పరిరక్షించడానికి సుమారు 14 వేల కోట్ల రూపాయలతో ప్రత్యేకమైన ప్యాకేజీని తీసుకొచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్, వార్డు టిడిపి అధ్యక్షులు పల్లా రంగా యాదవ్, ప్రధాన కార్యదర్శి కొమ్మనాపల్లి సింహాచలం, జీవీఎంసీ కార్పొరేటర్లు కాకి గోవింద రెడ్డి, లేళ్ల కోటేశ్వరరావు, గంధం శ్రీనివాసరావు, బొడ్డు నరసింహ పాత్రుడు, రాష్ట్ర టిడిపి ప్రధాన కార్యదర్శి పుచ్చ విజయకుమార్, జిల్లా తెలుగు మహిళ అధ్యక్షురాలు సర్వసిద్ధి అనంత లక్ష్మి, పప్పు రాజారావు అధిక సంఖ్యలో 67వ తెలుగుదేశం పార్టీ నాయకులు, క్లస్టర్ ఇంచార్జ్ యూనిట్ మరియు పోలింగ్ బూత్ ఇన్చార్జిలు పాల్గొన్నారు.

## డ్రైన్‌లో వ్యర్థాలు తొలగించిన జీవీఎంసీ సిబ్బంది



**పెదగంట్యాడ, జూలై 2, మేజర్‌న్యూస్:**రానున్న వర్షాకాలం వలన పూర్వపు అనుభవాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలు ముంపునకు గురి కాకుండా చూడాలని 75,76వ వార్డు కార్పొరేటర్లు పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి మరియు గంధం శ్రీనివాస రావు ల వినతి మేరకు జీవీఎంసీ అధికారులు బుధవారం నాలుగు జేసీబీ లను పెట్టి గెడ్డ మొత్తము శుభ్రం చేశారు. ముఖ్యముగా స్టీల్ ప్లాంట్ కి వెళ్ళే రెండు బ్రిడ్జెస్ కింద పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను,డ్రైన్లోని మట్టిని తీయడం జరిగింది. ఈ సందర్భములో దగ్గర ఉండి పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్లు మాట్లాడుతూ జీవియంసి కమిషనర్ మరియు మేయర్ పీలా శ్రీనివాస రావు లకు ధన్యవాదాలు తెలిపారు. ప్రజలు కూడా సామాజిక బాధ్యతతో ఉండాలని ప్లాస్టిక్ వ్యర్థాలను,పాడైపోయిన బట్టలు,వస్తువులు,ఇతరత్రా వ్యర్థాలను కాలువలు, డ్రైన్లలో పడవేయకుండా మీ ఇంటి వద్దకు వచ్చే చెత్త సేకరించే జీవీఎంసీ సిబ్బందికి అందించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే ప్రభుత్వం ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధించిన దరిమిలా ప్లాస్టిక్ వాడకాన్ని మానుకోవాలని తద్వారా పర్యావరణాన్ని పరిరక్షించి దానిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. ఈ కార్యక్రమములో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి, జీవీఎంసీ అధికారులు, సిబ్బంది స్తానిక నాయకులు పెద్దాడ సోము నాయుడు,మొల్లి అప్పారావు,దొమ్మేటి సోము నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శక్తి యాప్ వినియోగ అవగాహన సదస్సు..




**నరసన్నపేట, జూలై 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు శక్తి టీం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. శక్తి యాప్ వినియోగం ద్వారా మహిళలకు, పిల్లలకు ఏ విధమైన రక్షణ కలుగుతుంది, యాప్ వినియోగం పై అవగాహన కల్పించారు. శక్తి టీం టెక్కుల సబ్ డివిజన్ సబ్ ఇన్స్పెక్టర్ బాలకృష్ణ ఆధ్వర్యంలో బుధవారం ఈ కార్యక్రమంలో నిర్వహించారు. అనంతరము డిగ్రీ కళాశాల ఆర్టీసీ కాంప్లెక్స్ పరిసర ప్రాంతాల్లో డ్రోన్ ఎగరవేసి ఆకతాయిలను పట్టుకోవడంతోపాటు, బహిరంగ మద్యం సేవించే వారిని అదుపులోకి తీసుకున్నారు. డ్రోన్ కెమెరా సహాయంతో పలు ప్రాంతాలలో గాలించారు. నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పెద్దాడ లత, అధ్యాపక బృందం శక్తి టీం టెక్కలి సబ్ డివిజన్ ఎస్ఐ బాలకృష్ణ, హెడ్ కానిస్టేబుల్ గిరిధర్, పోలీసులు శక్తి టీం పాల్గొన్నారు.

## మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థినులకు పోటీలు



**అరకులోయ, జూలై 2, మేజర్‌న్యూస్:** అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థినులకు పలు రకాల పోటీలను బుధవారం నిర్వహించినట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ పట్టాసి. చలపతిరావు తెలిపారు. కళాశాల ప్రాంగణంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతిని పురస్కరించుకొని విద్యార్థినులకు పోటీలు నిర్వహించామన్నారు. తన పర్యవేక్షణలో విద్యార్థినులకు డిబేట్,వ్యాసరచన,డ్రాయింగ్, వకృత్వ పోటీలను నిర్వహించినట్టు ఆయన చెప్పారు. ఈ పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారని,పోటీల్లో గెలిచిన విద్యార్థినులకు అల్లూరి సీతారామరాజు జయంతి రోజు బహుమతులు ప్రధానం చేస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా సమాజ సమస్యలపై తమ కళాశాలలో చదువుతున్న విద్యార్థినులకు అవగాహన కల్పించినట్టు పట్టాసి. చలపతిరావు చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె. శశి కుమార్,అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## సూపరిపాలనలో తొలి ఏడాది



**కొత్తూరు, జులై 2, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చినందుకు దేశం పార్టీ పిలుపు మేరకు సుపరి పాలనలో ఏడాది కార్యక్రమంలో భాగంగా మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కొత్తూరు లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు ఆగతముడి మాధవరావు, మాజీ సర్పంచ్ ఆగతముడి అరుణ్ కుమార్, మండల పార్టీ మాజీ అధ్యక్షులు మాతల గాంధీ, చోడవరపు రాము మొదటి రోజు ప్రచారం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ పథకాలు గూర్చి ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వం లో ఒక్కరికే అమ్మవడి వేశారని, కూటమి ప్రభుత్వంలో కుటుంబం లో ఎంతమంది ఆడ పిల్లలు ఉన్న తల్లికి వందనం ప్రభుత్వం ఇచ్చిందన్నారు. రైతుల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ వేస్తామన్నారు. గోకులాలు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ సందర్బంగా కూటమి అమలు చేస్తున్న పథకాలు ప్రజల ఆర్థికాభివృద్ధి దోహదపడతాయని అన్నారు. కార్యక్రమంలో ముగితి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులోకి సచివాలయంలో ఎరువులు



**రణస్థలం, జూలై 3, మేజర్‌న్యూస్:** రణస్థలం మండలం రణస్థలం గ్రామం లో బుధవారం గ్రామ సచివాలయం పరిధి లో రైతు భరోసా కేంద్రం వద్ద రైతుల కు ఉపయోగ పడేలా డి ఏ పి మరియు ఎరువులు అందుబాటులోకి వచ్చాయి. కూటమి ప్రభుత్వం కు రైతుల పట్ల చిత్తశుద్ధి ఉందని అన్నారు. సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు మరియు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజి నాయుడు రైతులకు ఎరువులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం మాజీ సర్పంచ్ మహదాసు రమణారావు , ఎంపీటీసీ ప్రతినిధి మజ్జి వెంకట రమణ , గుడిపాటి రామారావు , పెద్ది చిన్నారావు, గుడిపాటి ప్రదీప్ కుమార్, గొర్లె రమణ,శ్రీను , కృష్ణ, కోటి , కరిమజ్జి శ్రీను , కర్లీ సీతారాములు, మహంతి భాస్కరరావు,కరిమజ్జి అప్పలనాయుడు, గొర్లె శేషగిరి, బుడుమూరు దుర్గారావు మరియు అగ్రికల్చర్ అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శి మరియు రైతులు గ్రామ ప్రజలు పాల్గొనటం జరిగింది.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షులు మాధవన్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన దుక్క ఆదినారాయణ



**రణస్థలం, జూలై 3, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్ర ఆశాకిరణం, దృఢమైన నాయకత్వ పటిమ, గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీని సైతం మెప్పించగల వాక్పటిమ, తన తండ్రి గురువర్యులైన శ్రీ పి వి చలపతిరావు ఉద్యమ వారసుడు, క్రమశిక్షణ కలిగిన నిగర్వి, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రథసారథి పివిఎన్ మాధవ్ కు పదవీ స్వీకారనోత్సవం సందర్భంగా మంగళవారం విజయవాడలో ఎస్ ఎస్ కన్వెన్షన్ నందు పాల్గొని మాధవన్ కు రాష్ట్ర బిజెపి ఎస్సీ మోర్చా నాయకులుదుక్క ఆదినారాయణ శుభాకాంక్షలు తెలియ చేసారు.

## ఖరీఫ్ సీజన్‌కు ఇన్సూరెన్స్ చెల్లించేందుకు అవకాశం

**-వివరాలు వెల్లడించిన వ్యవసాయ అధికారి మోహనరావు**



**ఆమదాలవలస, జూలై 2, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజన్ సంబంధించి రైతులు ఇన్స్యూరెన్స్ ప్రీమియం చెల్లించుకుంటే ప్రకృతి వైపరీత్యాల సమయంలో బీమా పొందడానికి అవకాశం లభిస్తుందని ఆమదాలవలస మండల వ్యవసాయ అధికారి మెట్ట మోహనరావు బుధవారం తెలిపారు. వరి పంటకు ఒక ఎకరానికి 160 రూపాయలు చెల్లిస్తే 40000 రూపాయలు వరకు బీమా పొందుతారని తెలిపారు. దీనికి ఆగస్టు 15 లోగా ఇన్స్యూరెన్స్ తీసుకోవాలని సూచించారు. మొక్కజొన్న పంటకు ఒక ఎకరానికి 66 రూపాయలు చెల్లిస్తే 33000 రూపాయలు వరకు బీమాను రైతుల పొందుతారు అన్నారు. మొక్కజొన్న పంట కి 31 జూలై 31 లోగా ఇన్స్యూరెన్స్ చెల్లించాలన్నారు. ఇన్సూరెన్స్ చెల్లించే రైతులు మీసేవ, సిఎస్సి, బ్యాంక్, సచివాలయం లో డిజిటల్ అసిస్టెంట్ వద్ద ఇన్స్యూరెన్స్ కట్టుకోవచ్చునని తెలియజేశారు. బ్యాంక్ ద్వారా పంట రుణాలు తీసుకోని రైతులు ఇన్సూరెన్స్ కట్టుకోవాలన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## ‘బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ’



**పాతపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే శ్రీమతి రెడ్డి శాంతి పత్రికాముఖంగా మాట్లాడుతూ వైఎస్ఆర్సీపీ పార్టీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వర్యులు శ్రీ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు ‘బాబు ష్యూరిటీ – మోసం గ్యారెంటీ’ పేరుతో చంద్రబాబు మేనిఫెస్టోను గుర్తుకుతెస్తూ చేపట్టిన కార్యక్రమం రేపు, జులై 03 (గురువారం) నుండి ప్రారంభం కానుంది. ఈ సందర్భంగా, రేపు మధ్యాహ్నం 3:00 గంటలకు శ్రీకాకుళంలోని అరసవల్లి రోడ్ నందు గల సన్రైజ్ హొటల్‌లో జిల్లా పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడుతుంది. ఈ కార్యక్రమానికి పార్టీ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచ్ లు, అనుబంధ విభాగ అధ్యక్షులు, వైఎస్ఆర్సీపీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాల్సిందిగా కోరారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయడం ద్వారా చంద్రబాబు నాయుడు చేసిన మోసాల గురించిన వివరాలను తెలుసుకోవచ్చని తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థి వికాసం..



**నరసన్నపేట, జూలై 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం వి. ఎన్ పురం మోడల్ ప్రైమరీ పాఠశాలలో తన ఇద్దరు కుమార్తెలను ప్రవేశాలు కల్పించి ఆయన ఆదర్శవంతంగా నిలిచారు. ఆమదాలవలస మండలం మున్సిపల్ హైస్కూల్లో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పని చేస్తున్న ఎస్. దామోదర్ రావు తన ఇరువురి కుమార్తెలను బుధవారం విఎన్పురం పాఠశాలలో జాయిన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్యా బోధన అందుతుందని, శిక్షణ పొందిన ఉపాధ్యాయులచే విద్యా బోధన జరగడం వల్ల విద్యార్థులకు అర్థవంతమైన బోధన దొరుకుతుందని, ప్రభుత్వ ఉపాధ్యాయులలో ఒక అంశాన్ని వివిధ పద్ధతుల్లో బోధించగల శక్తి సామర్థ్యాలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థి వికాసం పెరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకంతో తన కుమార్తెలను విఎన్పురం మోడల్ ప్రైమరీ పాఠశాలలో జాయిన్ చేశానని అన్నారు. ప్రైవేట్ పాఠశాల వైపు పరుగులు పెడుతున్న తల్లిదండ్రులకు ఈ విషయం ఆలోచింపజేసేది గా ఉందని పలువురు ఉపాధ్యాయులు, విఎన్పురం పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు దామోదర్ రావు ను అభినందించారు..

## గిరిజన ప్రజలు సమస్యను పరిష్కరించండి



**మెలియాపుట్టి, జులై 2, మేజర్‌న్యూస్:** మెలియాపుట్టి మండలంలో గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఎంపీడీఓ. ఎన్.పి. పండా కు గిరిజన నాయకులు వినతి పత్రం బుధవారం అందజేశారు. ఎంపీడీవో మాట్లాడుతూ గిరిజన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘ నాయకులు సవర కుమార్, సవర శ్రీరామ్, సవర అశోక్,సవర కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమం పరిపాలనకు మూల స్తంభాలు టిడిపి యువ నాయకులు



**అనందపురం, జూలై 2, మేజర్‌న్యూస్:** సుపరిపాలనలో భాగంగా రాష్ట్ర కోటింగ్ ప్రభుత్వం తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్క పేదవారికి పథకాలు అందాలని ఉద్దేశంతో సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా వేగవంతంగా పథకాలు అమలుపరుస్తున్నామని టిడిపి వర్గం యువ నాయకులు గంటా. రవితేజ తెలిపారు. బుధవారం ఆనందపురం మండలం పెద్దిపాలెం చెన్నై కన్వెన్షన్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకుల సమక్షంలో హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన వెంటనే ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు దీపం పథకం కింద ఉచిత గ్యాస్ సిలిండర్లు తల్లికి వందనం , అన్నా క్యాంటీన్యువతకు ఉద్యోగాలు అలాగే అన్నదాత సుఖీభవ ఉచిత బస్సు కూడా ఆగస్టులో 15 నుండి ప్రారంభం చేపట్టనున్న నేపథ్యంలో ఏడాది కాలంలో అందించిన పథకాలు పేద ప్రజలకు అందుతున్నాయా లేదా అనే విషయంపై సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం చేపట్టారు. సంక్షేమం అభివృద్ధి పరిపాలన మూల స్తంభాలని కార్యకర్తలే పార్టీకి వెన్నెముకని ఈ సందర్భంగా తెలిపారు.

## డిప్యూటీ మేయర్ ఆదేశాలతో క్లీన్ అండ్ గ్రీన్



**పెదగంట్యాడ, జూలై 2, మేజర్‌న్యూస్:** గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ గాజువాక జోన్ పరిధిలోని 64 వార్డు గంగవరం గ్రామం లోని ఆసుపత్రిలో చెత్త, పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. దాంతో వార్డు కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ అయిన దల్లి గోవిందరెడ్డి స్పందించి జీవీఎంసీ సిబ్బందిని పంపి క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టారు. గంగవరం హాస్పిటల్ డాక్టర్ సాయినాథ్, గంగవరం గ్రామానికి చెందిన ఉమ్మడి అప్పారావు ఫిర్యాదు చేయడంతో హాస్పిటల్ ఆవరణలోని చెత్త, పిచ్చి మొక్కలు జెసిబి తో తొలగించారు. పిచ్చి మొక్కలు, పేరుకుపోయిన చెత్త వలన వైద్య సిబ్బంది,మరియు పేషెంట్స్ రాకపోకలకు ఇబ్బంది అవుతుందని తక్షణమే హాస్పిటల్ ఆవరణం శుభ్రం చేయించి గ్రౌండ్ సమతలంగా చేసి అందిస్తారని 64 వ వార్డు ప్రెసిడెంట్, విశాఖపట్నం జిల్లా మాజీ పార్లమెంట్ అధికార ప్రతినిధి చోడి పిల్లి ముసలయ్య కి డాక్టర్ సాయినాథ్ కోరారు. ఆయన వెంటనే ఈ విషయాన్ని నగర డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. డిప్యూటీ మేయర్ ఆదేశాలతో జీవీఎంసీ సిబ్బంది హుటాహుటిన ఆస్పత్రి ఆవరణ పరిశుభ్రం చేశారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, సచివాలయము జిఎంసి జీవీఎంసీ సిబ్బంది, కోటమి నాయకులు పాల్గొన్నారు. సమస్యను సత్వరమే పరిష్కరించిన డిప్యూటీ మేయర్ కు పలువురు కృతజ్ఞతలు తెలిపారు.

# మోడల్ స్కూల్ విద్యార్థులు.!మోసపోయారు

- ఎరక్క పోయి ఇరుక్కు పోయారు.!
- ప్రిన్సిపాల్ పై ప్రజాప్రతినిధుల ఆరోపణల పరంపర.
- తక్షణమే డీఈవో విచారణ చేపట్టాలని ప్రజాప్రతినిధులు ఫిర్యాదు.!
- వార్తలను ఖండించలేని నిస్సహాయ స్థితిలో ప్రిన్సిపాల్.!
- ఆత్మ రక్షణ కోసం తప్పుడు ప్రచారం.!

**మెరకముడిదాం, జూలై 2, మేజర్‌న్యూస్:** తమ పిల్లలు డాక్టర్లు,ఇంజనీర్లు కావాలని ఎంతో ఆశతో ఆరుగాలం కష్టించి పిల్లలను విద్యావంతులను చేసి, ఇప్పుడు తమ పిల్లల లక్ష్యసాధన నెరవేరే ఆశలు సన్నగిల్లడంతో, ఆ సమస్యతో బాధపడుతున్న బాధిత విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయం గర్భాం మోడల్ స్కూల్లో జాయిన్ కాబడిన కొందరు సీటు చేంజ్ కాని బాధిత విద్యార్థులు ను కలవర పెడుతుంది. తాము అనుకున్న సీటు రాకపోవడంతో ప్రిన్సిపాల్ చెప్పినట్లు వేరే గ్రూపులో జాయిన్ కాబడి ఇప్పుడు ఆ గ్రూపు నుండి బయటకు రావడానికి నానా తంటాలు పడుతున్నారు. ప్రిన్సిపాల్ పై వచ్చిన ఈ ఆరోపణలన్నిటిని పక్కన పెట్టేందుకు కొత్త ఎజెండాను ఎత్తుకున్నారు. “మా తాతలనాడు నేతులు తిన్నాము . ఇప్పుడు మా మూతులు మూ చూడండి అన్న చందంగా గర్భాం మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డి వి యస్ అరుణ వ్యవహరిస్తున్నారు. రెండు మూడు ఏళ్ల కిందట వచ్చిన ఫలితాలను చూపించి ప్రిన్సిపాల్ ఇప్పుడు జరిగినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారు. ఈ ఏడాది పదవ తరగతి పలితాలలో మోడల్ స్కూల్ అట్టర్ ప్లాపయింది. ఏకంగా మండలం లో మిగిలిన పాఠశాలతో పోటీ పడలేక మూడవ స్థానానికి పరిమితమైంది. ఇది నిజమా! కాదా! ఇక రెండో విషయం 534 బి సి డి ఉమెన్ కి సీటు ఇవ్వకుండా 519 ఓసి కి సీటు ఇవ్వటం నిజమా కాదా! బయటకు వచ్చింది. ఈ ఒక్కటి అయినా ఇలాంటివి ఇంకెన్ని జరిగాయో! ఆర్టీఐ సమాచారంతో అసలు రంగు బయటపడుతుంది. ఇక మూడో విషయం ఆరవ తరగతిలోనూ ,ఇంటర్ లోనూ రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించకుండా, తన ఇస్టాను సారంగా సొంత ఎజెండాతో సీట్లు భర్తీ చేయటం నిజం కాదా! దీనిపై ఒక అధికార పార్టీ నాయుకుడు, ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణపై ఆగ్రహం వ్యక్తం చేయటం నిజం కాదా! దీనిని ప్రిన్సిపాల్ కాదని ఖండించగలరా! తన అనుకున్న వారికి సీట్లు ఇవ్వించుకోడానికి డాక్టర్లు , ఇంజనీరులు అవ్వాల్సిన విద్యార్థుల జీవితాలు బుగ్గి పాలు అవ్వటం నిజం కాదా! మీకు ఎంపిసి ఇస్తాను , బైపీసీ ఇస్తానని వారికి ఆశ చూపి, ముందు మీరు సీఈసీ, ఎం ఈ సి లో జాయిన్ అవ్వండి తరవాత గ్రూప్ చేంజ్ చేస్తా అని విద్యార్థుల జీవితాలతో ఆటలాడు కోవడం నిజం కాదా! ఇవన్నీ ఆధారాలతో ఉన్నాయి. ఇప్పుడు గ్రూప్ చేంజ్ చేయక పోవడం తో పాపం ఆ విద్యార్థులు తల్లి దండ్రులు గగ్గోలు పెట్టడం నిజం కాదా! 6,7,8,9,10 మిగులు సీట్లు కోసం ఎగ్జామ్ పెట్టి తన అనుకున్న వారికి మెరిట్ వేసి సీట్లు యివ్వడం నిజం కాదా! ఆఖరికి కిందట ఏడాది డిప్యూటీ డిఇఓ సమక్షంలో విచారణలో సీట్లు భర్తీలో జరిగిన అవకతవకలపై ప్రిన్సిపాల్ తప్పుకు ఒప్పుకొని పిర్యాదు దారునికి సంజాయిషీ చెప్పి, క్షమాపణ పత్రం ఒక డిప్యూటీ డిఈఓ, ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులు, నలుగురు ఉన్నత పాఠశాలల హెడ్మాస్టర్లుతో పాటు మోడల్ స్కూలు నోడల్ అధికారి సమక్షంలో ప్రిన్సిపాల్ డివిఎస్ అరుణ సంజయిసీ యివ్వడం నిజం కాదా! ఇవన్నీ మరిచి ప్రిన్సిపాల్ ఇప్పుడు పత్రికలు కాని పత్రికలలో తన గురించి తాను “ప్రిన్సిపాల్ ఎటువంటి తప్పు చేయని ధైర్యశాలి అని 90 మంది పాస్ అయితే 96 పాసైనట్లు గా రాయించుకొని తప్పు మీద తప్పు చేస్తున్నారు. ప్రిన్సిపాల్ పై జిల్లా విద్యాశాఖ అధికారి తక్షణమే విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని పెద్ద ఎత్తున నాయకుల నుంచి విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రిన్సిపాల్ పై కొందరు నాయకులు బుధవారం జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసి విచారణ జరిపించాలని కోరడం జరిగింది. వీటన్నిటికీ ప్రిన్సిపాల్ ఖండన ఇవ్వగలరా! ఈ అపవాదులన్నింటి నుండి తప్పించు కోడానికి ఎప్పుడో 2022- 23, 2023-24 పలితాలు చూపించి ఘనా పాటినని చెప్పుకునే ప్రయత్నం లో బూస్టింగ్ వార్తలు రాయించే కోణం లో తనకు తానే అడ్డంగా దొరికి పోయారు. ప్రిన్సిపాల్ ఈ ఏడాది 98 మందికి 90 మంది పాసయితే 96 పాస్ అయినట్లు ప్రతీ రోజూ పత్రికలు కాని పత్రికలలో రాయించుకొని



అవి పెయిడ్ వార్తల ప్రిన్స్ పాలే ఒప్పుకున్నట్లు అయింది. ఈ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి కొన్ని పత్రికలు కాని పత్రికల్లో అబద్ధపు రాతలు రాయించుకోవడం పై తల్లిదండ్రుల మండిపడుతున్నారు. ఇలా గైతే మా పిల్లలు భవిష్యత్ ఏమిటని తల్లి దండ్రులు ప్రిన్సిపాల్ ను నిలదీస్తున్నారు.. తల్లి తండ్రులే కాదు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాస్ రావు సైతం ఇంకో సారి ఇలా జరిగితే ఊరుకోనని మండల సర్వసభ్య సమావేశంలో హెచ్చరించి, ఘాటైన వ్యాఖ్యలు చేసిన విషయం పాఠకులకు తెలిసిందే. సాక్షాత్తు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి. శ్రీనివాసరావు ఈ ఏడాది మోడల్ స్కూల్ ఫలితాలు తనను నిరాశపరిచాయని మండల సర్వసభ్య సమావేశంలో ప్రిన్సిపల్ డివిఎస్ అరుణపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం నిజం కాదా! ఇంతకన్నా ఇంకా ఏమి నిజాలు కావాలని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. తాను సీట్లు భర్తీ విషయంలో చేసిన తప్పులకు కప్పిపుచ్చు కోడానికి నానా తిప్పలు, తంటాలు పడుతూ ప్రిన్సిపాల్ అక్రమాలు, అవకతవలుకు అడ్డూ, అదుపూ లేదని అధికార పార్టీ మండల నాయకుడు ఒకరు “మేజర్ న్యూస్” కు తెలియజేశారు. ఈ విషయం పై ప్రిన్సి పాల్ పై మండల అధికార పార్టీ మండల నాయుకుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంఘటనలు ఆధారాలతో ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారి ఈ మొత్తం ఎపిసోడ్ పై విచారణకు ఆదేశించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకొనేటట్లు చూడాలని అధికార పార్టీ నాయకులు జిల్లా విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేయడం గమనార్హము.

## ప్రైవేట్ పాఠశాలలపై తీసుకుంటున్న ఏకపక్ష చర్యలపై రాష్ట్రవ్యాప్త నిరసన



భీమునిపట్నం, జూలై 02, మేజర్ న్యూస్: రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల తరపున, ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు పునరుద్ధరణను 8 సంవత్సరముల నుండి 10 సంవత్సరాలకు పొడిగించినందుకు మరియు ప్రతిభా అవార్డులలో మా విద్యార్థులను కూడ చేర్చినందుకు, తల్లికి వందనం పథకం మా తల్లిదండ్రులకు కూడా ఇచ్చినందుకు మన రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు. కొంతమంది అధికారులు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలపై అతిగా స్పందించడం మరియు పాఠశాలల పై 3 మెన్ కమిటీలు, తనిఖీలను అమలు చేయడం చాలా దురదృష్టకరం, కొన్ని ఏకపక్ష వార్తలు లేదా కొంతమంది వ్యక్తుల లేఖలు లేదా తప్పుడు ఫిర్యాదుల ఆధారంగా, ఎప్పటికప్పుడు నోటిసులను జారీచేయటం వాటిని వెంటనే అమలు చేయమనడం, కొంతమంది ఫీల్డ్ అధికారుల నుండి అగౌరవకరమైన సందేశాలు మరియు హెచ్చరికలు వంటి చర్యలు ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలలో తీవ్ర వేదనను కలిగిస్తున్నాయి మరియు వారి పరిపాలనకు అంతరాయం కలిగిస్తున్నాయి, తద్వార వారి సిబ్బంది, విద్యార్థులను కలవరపెడుతున్నాయి. కొంతమంది అధికారులు తీసుకున్న అన్యాయమైన మరియు ఏకపక్ష నిర్ణయాలు - ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలను ఆర్ టి ఈ 12.1.సి దరఖాస్తుదారులను తగిన ధృవీకరణ లేకుండా చేర్చుకోవాలని బలవంతం చేయడం, పాఠశాలలను షోకాజ్ నోటీసులతో వేధించడం, గుర్తింపును రద్దు చేస్తామని బెదరించడం వంటి చర్యలకు ప్రతిస్పందనగా రాష్ట్రంలోని అన్ని ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలలు గురువారం జులై 3, 2025న మూసివేయబడతాయి. ప్రభుత్వం మా వేదన అర్థం చేసుకుని, సమస్యలను పరిష్కరించాలని మరియు మా హక్కులను కాపాడవలెనని విజ్ఞప్తి చేస్తున్నాము. నియమాలను సరిగ్గా పరిశీలించకుండా ఎటువంటి నోటిసులు మరియు చర్యలకు ఉపక్రమించరాదని అధికారులను అభ్యర్థిస్తున్నాము. రాష్ట్రం పై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా ఆంధ్రప్రదేశ్లోని 55% కంటే ఎక్కువ మంది విద్యార్థులకు సేవలందిస్తున్న ప్రైవేట్ పాఠశాలల్లో దాదాపు 85% స్కూల్స్, ప్రభుత్వం చేసే ఖర్చులో (పిల్లవాడికి సంవత్సరానికి 90,000 రూపాయలు) మూడవ వంతు కన్న తక్కువ ఫీజులకే నాణ్యమైన విద్యను అందిస్తునందుకు మేము గర్విస్తున్నాము.

## పంచాయితీ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డీఎల్‌పీవో



**పాతపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** పాతపట్నం మేజర్ పంచాయితీ కార్యాలయాన్ని టెక్కలి డివిజన్ డీఎల్‌పీవో ఐ.వి.రమణ మంగళవారం ఆకస్మిక తనిఖీచేశారు.పంచాయితీ కార్యాలయంలో పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బంది పనితీరును అడిగితెలుసుకున్నారు.విధులు సక్రమంగా నిర్వహించాలని, సమయ పాలన పాటించాలని సూచించారు. పలు సూచనలు జారీ చేశారు. పంచాయితీ కార్యకలాపాలు సక్రమంగా జరిగేలా చూడాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా సేవలు అందించాలని డీఎల్‌పీవో ఆదేశించారు. ఆయనతో పాటు పంచాయితీ ఈవో రామచంద్రరావు,గుమస్తా రాజేష్ ఉన్నారు.

## ప్రభుత్వ పథకాలు అందరికీ అందచేస్తాం

**పలాస, జూలై 2, మేజర్‌న్యూస్:** పలాస నియోజకవర్గం మందస మండలం లో బుధవారం సుపరిపాలన తొలి అడుగు ప్రారంభ



కార్యక్రమంలో భాగంగా బోగాబంధ,కొంకడాపుట్టి గ్రామ పంచాయతీ లలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు భావన దుర్యోధన పాల్గొని లబ్ధిదారుల ఇళ్ల కు వెళ్లి అర్హులందరికీ ఇళ్ళు,పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వం పిలుపు మేరకు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని క్లస్టర్ ఇంచార్జి ముంజేటి చంద్రశేఖర్,సాలిన మాధవరావు,రట్టి లింగరాజు,తమిరి భాస్కరరావు, ముదుముంచి నవీన్ కుమార్,కొనారి తులసీ రావు,అడ్డి ఈశ్వరరావు,డోల తిరుపతి,కుదుళ్ల బాలరాజు,ససపల దీనబంద్,జన్ని చలపతి, దొంకురు బాలకృష్ణ, సవర శంకర్,మంగళ పాత్రో,కద్రక హరికృష్ణ లతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని పై టీడీపీ యాప్ లో ఫోటోలు అప్ లోడ్ చేయాలని బూత్ కన్వీనర్ల కు సూచించారు.ఈ సందర్భంగా భావన దుర్యోధన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి,సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని తెలిపారు.ఈ మండలం లో పలాస శాసనసభ్యులు గౌతు శిరీష ఏడాది కాలం నుంచి ప్రజలకు అవసరమైన రోడ్లు,త్రాగునీరు,సాగునీరు,కాలువలు అభివృద్ధి చేయిస్తున్నారని,మందస మండలం లో ఇప్పటి వరకు సుమారు 800 రేషన్ కార్డులు,270 కొత్త పెన్షన్లు అందించారని తెలిపారు.అలాగే అర్హులందరికీ ఇల్లు మంజూరు చేయిస్తామని అన్నారు.గత ఐదేళ్ళ వైసీపీ పాలన లో విధ్వంసం తప్ప అభివృద్ధి లేదని,నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు చూపించలేదని,ఇరిగేషన్ కి నిధులు మంజూరు చేయలేదని విమర్శించారు.నేడు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టిడిపికి చెందిన నాయకులు,క్లస్టర్లు,యూనిట్లు,బూత్ స్థాయి సభ్యులు ఇంటింటికీ వెళ్లి వెయ్యి రూపాయలు పెంచిన పెన్షన్ వల్ల సంతృప్తిగా ఉండా లేదా,దీపం పథకంలో గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం వల్ల సంతోషంగా ఉన్నారా లేదా అనేది తెలుసుకుని వారికి ఇంకా ఏమి కావాలో అది కూడా అడిగి ఈ వివరాలను పై టీడీపీ యాప్ ద్వారా అధిష్టానానికి పంపించాలని చెప్పారు.ఏడాది పాలనలో ఇలా ఏ ప్రభుత్వం కూడా ఎమ్మెల్యేలను,నాయకులను ప్రజల వద్దకు, ఇంటింటికీ వెళ్ళమని ఇంతవరకు చెప్పలేదని, కూటమి ప్రభుత్వం మాత్రం చేసిన మంచిని చెప్పడానికి,ప్రజలకు ఇంకేం కావాలో తెలుసుకునేందుకు ఇలా నాయకులను డోర్ టు డోర్ పంపించిందని అన్నారు.ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంవల్ల తాము ప్రజల వద్దకు వెళ్లగలుగు తున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం



**మెలియాపుట్టి, జూలై 2, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ,ఆంధ్రప్రదేశ్ నవనిర్మాణ ప్రదాత రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశానుసారం పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు పిలుపు మేరకు మెలియాపుట్టి మండలం వసుంధర గ్రామములో సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ సలాన మోహనరావు పాల్గొని ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఆయనమాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ లో సంక్షేమ పథకాల అమలు తీరుపై గ్రామాలలో ఇంటింటికి తెలుగుదేశం నిర్వహించి కూటమి ప్రభుత్వం పనితీరుపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం తో పోలుస్తూ అభివృద్ధి తో పాటు సంక్షేమం అందించడం లో భాగంగా నాలుగు వేల రూపాయలు పెన్షన్ ఒకేసారి పెంచడం జరిగిందని, అలాగే తల్లికి వందనం ఎంతమంది ఉంటే అంతమందికి ఇవ్వడం జరిగిందని, ఈ నెలలో అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా రైతులకు సాయం చేయడం జరుగుతుందని, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధిని , ఇంకా చేయవలసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నంబాల వెంకటరావు, బస్వ పరమేశ్వరరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ సలాన వెంకట్ , కదంబల పైడిరాజు, భాస్కర్ రావు, పి .శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

## సుపరిపాలనలో తొలి అడుగు

### ఏడాది పాలనపై లోతుగెడ్డ ఇంటింటి ప్రచారం



**కొత్తూరు, జూలై 2, మేజర్‌న్యూస్:** సుపరి పాలన లో తొలి అడుగు కార్యక్రమం పై మండల పరిషత్ నేత లోతుగెడ్డ తులసీ వర ప్రసాదరావు కొత్త కొత్తూరు లో ఇంటింటి ప్రచారం ప్రారంభించారు. ఎన్నికల్లో కూటమి ప్రజలకు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ అమలు చేస్తుందని అన్నారు.ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన హామీలనురూపొందించిన కర పత్రాలను ఇంటింటి కి పంచిపెట్టారు.సంక్షేమం తో పాటు అభివృద్ధి చేస్తున్నదని, వైసీపీ ప్రభుత్వం లో ఐదు సంవత్సరాలు గోతులు మాయంగా మారిన రోడ్లు వేయడం జరిగిందని అన్నారు, ఇచ్చిన హామీ మేరకు తల్లికి వందనం వేయడం జరిగిందని అదేవిధంగా ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సూపర్ సిక్స్ చూసి భవిష్యత్ లో వైసీపీ పార్టీ పరిస్థితి ప్రశ్నర్థకంగా మారుతుందని తెలిసి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.అన్నదాత సుఖీభవ రైతుల ఖాతాల్లోనికి జమ చేసేందు కు ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ఎన్నికలు హామీల్లో భాగంగా మినీ అంగన్వాడీల జీతాలు పెంపు ఉద్యోగులు సమస్యలు పరిష్కరించిందని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ యల్ లక్ష్మీనారాయణ నాయుడు, శమ్మాన ఉదయ్, వెంకటరావు, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక వేత్త బామిడి రాజు ఔదార్యం

**- భగత్ సింగ్ ట్రస్ట్ కు యాభై వేలు విరాళం**

**- అడవి కొత్తూరు విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ**



**కొత్తూరు, జూలై 2, మేజర్‌న్యూస్:** కొత్తూరు మండలం ఒంద్రుజోల గ్రామానికి చెందిన సామాజిక వేత్త బామిడి రాజు తన ఔదార్యం మరోసారి చాటుకొన్నారు. మండలంలోని అడవి కొత్తూరు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు ఉచితంగా అందజేశారు. అదేవిధంగా గా జిల్లా ఆపదలో ఉన్న నిరుపేదలకు ఆర్థిక సహాయం చేస్తున్న భగత్ సింగ్ ట్రస్ట్ కు యాభై వేల రూపాయలు కొత్తూరు పోలీస్ సర్కిల్ ఇనెస్పెక్టర్ చింతాడ ప్రసాదరావు చేతుల మీదుగా విరాళం అందజేశారు. ఇలా ఎంతో మంది పేదలకు ఆపన్న హస్తం అందజేస్తూ సహాయ కార్యక్రమాలు చేస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు. ఈ రెండు కార్యక్రమాలు ఎమ్మెల్యే మామిడి గోవిందరావు జన్మదినం సందర్భంగా చేసినట్లు ఆయన ముఖ్య అనుచరులు వెల్లడించారు. ఇది ఇలా ఉండగా మంగళవారం నిర్వహించిన ఎమ్మెల్యే మామిడి గోవింద రావు జన్మదిన వేడుకలు బామిడి రాజు సారధ్యం ఘనంగా నిర్వహించారు. ఒంద్రుజోల గ్రామంలో రక్తదాన శిబిరం, ఉచిత నేత్ర చికిత్స శిబిరం ఏర్పాటు చేసి గ్రామీణ ప్రజలకు వైద్యసేవలు అందించారు. మండలం లో తెలుగుదేశం నేత లెవ్వరూ నిర్వహించని విధంగా వేడుకలు నిర్వహించడం విశేషం.

## సుపరిపాలనలో తొలి అడుగు




**సారవకోట, జూలై 2, మేజర్‌న్యూస్:** అడ్డపనస పార్టీ కార్యాలయం ఈ రోజు అడ్డపనస పార్టీ కార్యాలయంలో సుపరిపాలనలో తొలి అడుగు శిక్షణ తరగతులను సారవకోట మండలం ముఖ్య నాయకులకు పలు సూచనలు చేసి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తొలి కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని కూటమి ప్రభుత్వం సంవత్సర కాలంగా చేసిన కార్యక్రమాలు రానున్న నాలుగు సంవత్సరాలలో కూటమి ప్రభుత్వం చేయనున్న కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

గత ప్రభుత్వం చేసిన ఆర్థిక విధ్వంసంతో రాష్ట్రం పూర్తిగా నాశనమయిందని,ముఖ్యమంత్రి చంద్రబాబు గారు రాష్ట్రాన్ని గాడిలో పెట్టి ఇచ్చిన హామీలతో పాటు ఇవ్వని హామీలను కూడా అమలు చేస్తున్నామని కూటమి ప్రభుత్వం చేయనున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్ళేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గ అర్చన గారు మరియు నియోజకవర్గ అబ్జర్వర్ కోయిలాడ వెంకటేష్ గారు, రాష్ట్ర బీ.సీ.సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ కుమార్ గారు, మండల పార్టీ అధ్యక్షులు కత్తిరి వెంకటరమణ గారు, సురవర తిరుపతిరావు గారు, సాధు చిన్ని కృష్ణ నాయుడు గారు క్లస్టర్ యూనిట్ బూత్ ఇంచార్జులు సర్పంచ్లు ,ఎంపీటీసీ సభ్యులు మరియు ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తిలో సంతృప్తిని పొందా



**చింతపల్లి, జూలై 2, మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ (పి ఈ టి) వృత్తిలో సంతృప్తిని పొందానని జర్రెల ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ వసతి గృహ పాఠశా ల ఫిజికల్ డైరెక్టర్ ఎం చంద్రశేఖర వరప్రసాద్ అన్నారు. జెర్రెల పాఠశా లలో ఫిజికల్ డైరెక్టర్ విధులు నిర్వహిస్తున్న ఆయన సోమవారం (జూన్ 30) ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యను లోతుగెడ్డ, చింతపల్లి లలో పూర్తి చేశానన్నారు. అదే క్రమంలో ఇంటర్మీడియట్ చింతపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్తి చేయ డం జరిగిందన్నారు. అనంతరం ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ శిక్షణ పొంది 1996లో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గా ముంచంగిపుట్టు పాఠశాల లో ఉద్యోగంలో చేరడం జరిగింద న్నారు. అప్పటినుండి కొక్కిరాపల్లి, చింతపల్లి కేంద్రీకృత ఆశ్రమ వసతి గృహ పాఠశాల, అదే క్రమంలో చింతపల్లి బాలుర ఆశ్రమ వసతి గృహ పాఠశాల- 2, లలో పని చేయడం జరిగిందన్నారు. ఈ క్రమం లో 2018లో ఫిజికల్ డైరెక్టర్ గా పదోన్నతి కల్పించి నుర్మతి బాలికల ఆశ్రమ వసతి గృహ పాఠశాలకు బదిలీపై వెళ్లడం జరిగిందన్నారు. 2023లో జీకే విధి మండలం జర్రెల ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ వసతి గృహ పాఠశాలకు బదిలీ కావడం జరిగిందని, ఈ క్రమం లో జూన్ 30న ఉద్యోగ విరమణ పొందడం జరిగిందన్నారు. 29 ఏళ్ల పాటు వివిధ పాఠశాలల్లో విద్యార్థు లకు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్ గాను, ఫిజికల్ డైరెక్టర్ గాను సేవ చేయడం సంతృప్తిని కలిగించింద న్నారు. తన వద్ద విద్యనభ్యసించిన ఎంతోమంది విద్యార్థులు నేడు వివిధ పాఠశాలల్లో, ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ గా, ఫిజికల్ డైరెక్టర్లుగాను, అలాగే ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారని, అది తనకెంతో గర్వ కారణమని ఈసందర్భంగా ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కుమ్మరి సింహాచలం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం తనకు ఎంతో ఆనం దాన్ని, సంతృప్తిని కలిగించింద న్నారు. ఉద్యోగ విరమణ సందర్భం గా పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది తమ దంపతులను (చంద్రశేఖర వరప్రసాద్ రాణి) గజమాల, దుస్సాలు వాలతో సత్కరించి తన సేవలను కొని యాడడం తమకెంతో ఆనందం కలిగించిందన్నారు. ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గసాడి పద్మనాభం, బి కృష్ణారావు, ఎస్ విజయ్ కుమార్, సిహెచ్ శేఖర్, జీ రమేష్, బి చిన్న బ్బాయి, కోటి భద్రం పడాల్ లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథులుగా ఉపాధ్యాయ యూనియన్ నాయకులు కుడుముల వెంకట రమణ, ఎం వెంకట రమణ లు హాజరయ్యారని, తన ఉద్యోగ విరమణ సందర్భంగా విచ్చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## 4న కొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలుపుదల



**చింతపల్లి, జూలై 2, మేజర్‌న్యూస్:** పాడేరు డివిజన్ లో ని 33 కే వి పాడేరు - జి .మాడుగుల ఫీడర్ మరమ్మత్తులు చేయు నిమిత్తము ఈ నెల నాలుగో తేదీన (శుక్రవారం) ఆయా మండలాల పరిధిలోని కొన్ని గ్రామాలలో విద్యుత్ సరఫరాను నిలుపుదల చేస్తున్నట్లు, పాడేరు ఏపీ ఈపీడీసీఎల్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎల్ సి హెచ్ పాత్రుడు ఒక ప్రకటన లో తెలియజేశారు. ఈ మేరకు అల్లూరి జిల్లా పాడేరు డివిజన్ పరిధి లోని జి. మాడుగుల మండలం లోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ను నిలుపుదల చేస్తున్నట్లు చెప్పా రు. అలాగే చింతపల్లి సెక్షన్ పరిధిలో ఫీడర్ మరమత్తు చేయుటకు గాను ఆ పరిధిలోఉన్న అన్నవరం, జెర్రెల, వంచుల, లోతుగెడ్డ ,బలపం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలుపుదల ఉంటుందని ఆయన చెప్పారు. అదే క్రమంలో కొయ్యూరు సెక్షన్ పరిధిలో ఉన్న శరభన్న పాలెం ఫీడర్ మరమ్మత్తులు చేయుటకు గాను, వాటి పరిధిలో ఉన్న శర భన్నపాలెం, వెలగలపాలెం,నడింపాలెం, పి మాకవరం, కినపర్తి గ్రామాలకు విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఆయా మండలాల పరిధిలో ఉన్న కొన్ని గ్రామాలలో ఈ నెల 4 వ తేదీ ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడనుందని, ఈ విషయాన్ని విద్యుత్ వినియోగదారులు గ్రహించి, విద్యుత్ శాఖతో సహకరించవల సిందిగా ఆయన ఆ ప్రకటనలో కోరారు.

# చంద్రబాబు మోసాలపై ఇంటింటా ప్రచారం చేయండి

### ఎమ్మెల్యే మత్స్యలింగం పిలుపు




**అరకులోయ, జూలై 2, మేజర్‌న్యూస్:** జాతీయ తెలుగుదేశం పార్టీ అధినేత,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మోసాలపై ఇంటింటా ప్రచారం నిర్వహించాలని అరకులోయ నియోజకవర్గ శాసనసభ్యుడు రేగం.మత్స్యలింగం కార్యకర్తలకు పిలుపునిచ్చారు. స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉద్దేశించి శాసనసభ్యుడు మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా తప్పించుకు తిరుగుతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. బాబు షూరిటీ,మోసం గ్యారంటీపై, రీకాలింగ్ చంద్రబాబుస్ మ్యానిఫెస్టోపై విస్తృతస్థాయిలో ప్రచారం చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరులో ఈనెల 4వ తేదీ శుక్రవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. పాడేరు ఎమ్మెల్యే విశ్వేశ్వరరాజు ఆధ్వర్యంలో జరిగే సమావేశంలో ముఖ్య అతిథులుగా వైయస్సార్సీపి రీజనల్ కోఆర్డినేటర్ కురసాల. కన్నబాబు,అల్లూరి సీతారామరాజు జిల్లా వైసీపీ పరిశీలకుడు బొడ్డేడ.ప్రసాద్ పాల్గొంటున్నట్టు ఆయన చెప్పారు. ఈ మేరకు సమావేశంలో పార్టీకి చెందిన జెడ్పిటిసిలు, ఎంపీపీలు,ఎంపీటీసీలు, సర్పంచులు,పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరు కావాలని శాసనసభ్యుడు రేగం. మత్స్యలింగం కోరారు. ఈ సమావేశంలో అరకులోయ, డుంబ్రిగుడ జెడ్పిటిసిలు శెట్టి. రోషిణి,చటారి.జానకమ్మ, అనంతగిరి,డుంబ్రిగుడ ఎంపీపీలు శెట్టి.నీలవేణి,బాక. ఈశ్వరి, వైసీపీ నాయకులు కమ్మిడి. అశోక్,శెట్టి. అప్పాలు, స్వాబి. రామ్మూర్తి,పాంగి. చిన్నారావు,కొర్రా.గాసి, రేగబోయిన.స్వామి,కిల్లో. రాజా రమేష్,బత్తిరి.రవి ప్రసాద్,రామ్,పాంగి. పరశురాం,కొర్రా. సూర్యనారాయణ,చందు బాబు,బోయిన.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలి



**చింతపల్లి, జూలై 2, మేజర్‌న్యూస్:** ప్రయోగశాలలో ఔషధ పంపిణీ, వైద్య పరీక్షలు చేయడం ద్వారా క్షయ రోగులను పర్యవేక్షించాల్సిన బాధ్యత టీ బీ యూనిట్, ఎస్ టి ఎస్ లపై ఉందని అల్లూరి జిల్లా ప్రోగ్రామ్ మేనేజ్మెంట్ అధికారి ఎన్ హెచ్ ఎం) జిల్లా కుష్టు వ్యాధి, ఎయిడ్స్, టీ బీ ,నియంత్రణ అధికారి డాక్టర్ ఎం.కిరణ్ కుమార్ అన్నారు. బుధవారం లోతుగెడ్డ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆయన అకస్మికం గా సందర్శించారు. ఈ సందర్భం గా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని క్షయ వ్యాధితో బాదపడుతున్న రోగుల వివరాలను ఆసుపత్రి వైద్యాధికారులు డాక్టర్ శివ ప్రసాద్, డాక్టర్ జానకి లను అడిగి తెలుసు కున్నారు. క్షయ వ్యాధి గ్రస్తులకు అందిస్తున్న వైద్య సేవలను స్థానిక వైద్యాధికారినీ అడిగి తెలుసుకున్నా రు. క్షయ రోగుల చికిత్స రికార్డు లను, మందులను తనిఖీ చేశారు. క్షయవ్యాధి రోగులకు వైద్యాధికారి పర్యవేక్షణలో చికిత్స అందించాలని సూచించారు. అనంతరం ప్రయోగ శాలలో ఔషధ పంపిణీ మరియు పరీక్షలు చేయడం ద్వారా క్షయ రోగిని పర్యవేక్షించాలని ఫార్మసిస్ట్ సుధారాణి, ల్యాబ్ టెక్నీషియన్ లకు సూచించారు ప్రతి క్షయ వ్యాధి గ్రస్తులను పరీక్షించి సరైన వైద్య చికిత్స అందించాలని ఆదేశించారు. మండల క్షయ యూనిట్ ఎస్. టి. ఎస్. లు గుర్తించిన క్షయ రోగులను సందర్శిం చి సకాలంలో మందులు పంపిణీ చేయాలని, ఏవైనా సమస్య లు ఉంటే ఆ క్షయ (టీ బీ) యూనిట్ యొక్క ఎం. ఓ. టి.సి. కి తెలియ జేయాలని సూచించారు. ప్రతి ఎఫ్ డి పి వైద్య శిబిరాన్ని సందర్శించి, ఆ నిర్దిష్ట గ్రామంలోని కమ్యూనిటీ హెల్త్ వర్కర్ లు, ఆశా కార్యకర్తలతో పాటు నమూనాలను సేకరించాలని ఈ సందర్భంగా ఎస్ టి ఎస్ లకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చింతపల్లి టీ బీ యూనిట్ ఎస్ టి ఎస్ ప్రసాద్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తాం



**చింతపల్లి, జూలై 2, మేజర్‌న్యూస్:** ఆసుపత్రిలో నెల కొన్న సమస్యల పరిష్కారానికై ప్రభుత్వం పై ఒత్తిడి తెస్తామని స్థానిక ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు జల్లి హలియా రాణి, కవడం ఈశ్వరరావు అన్నారు. స్థానిక ఏరియా ఆసుపత్రిని బుధ వారం వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంకతో ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలు, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సేవలకు సంబంధించి పలు అంశాలపై చర్చించారు. ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న ప్రత్యేక వైద్య సేవలు ప్రజలకు ఎంతో ప్రయోజన కరంగా ఉన్నాయని, ఈ కారణంగానే రోగుల తాకిడి గణనీయంగా పెరిగిందని కమిటీ సభ్యులు గుర్తించారు. రోగుల సంఖ్యకు అనుగుణం గా ఆసుపత్రి భవనం లేదని, రోగులకు సేవలందిస్తున్న వైద్యులకు కనీసం ఓపీ (ఔట్ పేషెంట్) చూడటానికి కూడా తగిన గదులు లేకపోవడంతో వైద్యులు పడుతున్న ఇబ్బందు లను వారు ప్రత్యక్షంగా గమ నించారు. చింతపల్లి గ్రామం లో వైద్యులు, ఇతర సిబ్బందికి సరైన నివాస గృహ సౌకర్యా లు లేకపోవడంతో తీవ్ర ఇబ్బం దులకు గురవుతున్నట్లు వైద్యు లు, వైద్య సిబ్బంది వారి దృష్టి కి తీసుకు వచ్చారు. రోగులకు అందుతున్న సేవలు సంతృప్తి కరంగా ఉన్నాయని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ సమస్యలన్నింటినీ పాడేరు శాసనసభ్యుడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ మత్స్యరాస విశ్వేశ్వర రాజు దృష్టికి తీసుకెళ్లి ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఇందిరా ప్రియాంక, డాక్టర్ లావణ్యతో పాటు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలి: దొన్నుదొర పిలుపు



**అరకులోయ, జూలై 2, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వంపై కొన్ని రాజకీయ పార్టీల నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టాలని ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, అరకులోయ నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర పిలుపునిచ్చారు. సు పరిపాలనలో తొలి అడుగు ప్రచార కార్యక్రమంలో భాగంగా స్థానిక తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోన్ చైర్మన్, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ఎస్.దొన్నుదొర మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు దుష్ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన ఆయన సూచించారు. చంద్రబాబు హయాంలో చేసిన మంచి పనులను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన కోరారు. జగన్ ప్రభుత్వ పాలనలో 70 పథకాలను రద్దు చేసి బడుగు బలహీన వర్గాల పొట్ట కొట్టినట్టు దొన్నుదొర వివరించారు. అనంతరం రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు తీరుతన్నులను ప్రజలను అడిగి ఆయన తెలుసుకున్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ నాయకులు శెట్టి. లక్ష్మణుడు,పెట్టెలి.దాసు బాబు,ఎల్.మహాదేవ్,గొల్లోరి. సుబ్బారావు,బొరిబోరి లక్ష్మి, కిల్లో.కుమార్,సన్యాసమ్మ, ఆనందరావు,బొంజుబాబు, కొండయ్య,బలరాం, సుబ్బారావు,రామస్వామి, లక్ష్మణ్,వినోద్,గంగ,శ్యామ్, సంతోష్,సుబ్బారావు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం వైద్యుల పట్ల కర్కశంగా వ్యవహవర్తిస్తోంది




**పలాస, జూలై 2, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అత్యంత హేయంగా 'డాక్టర్స్ డే' రోజునే వారి పట్ల కర్కశంగా వ్యవహవర్తిస్తోందని,ఇది చాలా దారుణమైన సంఘటన అని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం వైసీపీ కార్యాలయం ప్రగతి భవన్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న యువ వైద్యులు (విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసిన)పై విజయవాడలో పోలీసులు జులుం ప్రదర్శించారని,పోలీసుల దాడిని ఖండిస్తున్నామని అన్నారు.డాక్టర్స్ డే రోజున కూటమి ప్రభుత్వం ఆ వైద్యుల పట్ల కర్కశంగా వ్యవహరించిందని అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విదేశాల్లో వైద్య విద్యను పూర్తి చేసుకుని,భారత వైద్య మండలి (ఎంసీఐ) నిర్వహించిన 'ఫారిన్ మెడికల్ గ్రాడ్యుయేషన్ ఎగ్జామ్' (ఎఫ్ఎంజీఈ) ఉత్తీర్ణులై, ఢిల్లీ వెళ్లి సర్టిఫికెట్లు కూడా తెచ్చుకుని,ఆ తర్వాత ఏడాది పాటు ఇంటర్న్‌షిప్ పూర్తి చేసిన యువ వైద్యులపై ప్రభుత్వం కర్కశంగా వ్యవహరిస్తుందన్నారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి వారి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) నిలిపివేసారని,ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఏ కారణం చెప్పకుండా,విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసుకుని,ఎంసీఐ పరీక్షలో ఉత్తీర్ణులైనప్పటికీ,యువ వైద్యుల పర్మినెంట్ రిజిస్ట్రేషన్ ప్రభుత్వం ఆపివేసిందని మండి పడ్డారు.గత 13 నెలలుగా ఇదే తంతు నడుస్తోందని,దీంతో వృత్తిపరంగా యువ వైద్యులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వం నిర్వాకం వలన కెరీర్ పరంగా కూడా యువ వైద్యులు నష్టపోతున్నరని అన్నారు.ఏడాది పాటు ఇంటర్న్‌షిప్ పూర్తి చేసుకుని,అన్ని రకాల అర్హత సాధించిన వారికి పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) చేయడంలో ప్రభుత్వానికి వచ్చిన ఇబ్బంది ఏముందని..ఈ విషయంలో ప్రభుత్వం ఎందుకంత నిర్లక్ష్యం వహిస్తోందని..అన్నారు.తల్లిదండ్రులు ఆస్తులు అమ్ముకుని,అప్పులు చేసి కోట్ల రూపాయలు ఖర్చు చేసి తమ పిల్లలను విదేశాల్లో డాక్టర్లుగా చదివించుకోవడం నేరమా.. అని ప్రశ్నించారు.కష్టపడి చదువుకుని,అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణులై,వృత్తి పరంగా స్థిరపడాలని,వైద్య వృత్తిలో ఎదగాలని ఆ యువ వైద్యులు ఆశించడం తప్పా..? తమకు వెంటనే రిజిస్ట్రేషన్ చేయాలంటూ వారు డిమాండ్ చేయడం నేరమా..? అని అన్నారు.అందుకు ప్రభుత్వం ఏ మాత్రం స్పందించక పోవడంతో శాంతియుతంగా నిరసన తెలపడం తప్పు అవుతుందా..? బాధ్యతగా వ్యవహరించాల్సిన వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వారికి వార్నింగ్ ఇవ్వడం ఏమిటని దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు.ఓ వైపు రాష్ట్రంలో వైయస్సార్‌సీపీ ప్రభుత్వం తీసుకు వచ్చిన మెడికల్ కాలేజీల్లో పనులు అడ్డుకుని, సీట్లు పెరగనీయకుండా ఈ ప్రభుత్వంలో ఉన్న వారే అడ్డుకున్నారని,కేంద్రం ఇచ్చిన సీట్లు తీసుకోకుండా తిరస్కరించారని ఇంకా అవినీతికి పాల్పడుతూ ఈ మొత్తం కాలేజీలను తమ వాళ్లకు కట్టబెట్టే దిశగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు.మరో వైపు ఇక్కడ సీట్లు లేక,కష్టపడి విదేశాల్లో చదువులు పూర్తి చేసుకున్న వైద్య విద్యార్థులకు పర్మినెంట్ రిజిస్ట్రేషన్ ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, ఇప్పటికైనా ప్రభుత్వం తన వైఖరి మార్చుకొని తక్షణమే యువ వైద్యుల డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. ఇకనైనా రాష్ట్రంలో విదేశాల్లో వైద్య విద్య పూర్తి చేసుకుని,అన్ని అర్హతలు పొందిన యువ వైద్యుల పర్మినెంట్ రిజిస్ట్రేషన్ (పీఆర్) చేయాలని,పోలీసులు అదుపులోకి తీసుకున్న వారిని వెంటనే విడుదల చేయాలని,వారి డిమాండ్‌లను పరిష్కరించాలని వైసీపీ పార్టీ డిమాండ్ చేస్తోందని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలిపారు.

# ఈవో ప్రభాకర రావుకు ఘన సన్మానం



**జలుమూరు, జూలై 2, మేజర్‌న్యూస్:** మండలంలోని శ్రీముఖలింగేశ్వర ఆలయ ఈవోగా పి. ప్రభాకర రావు పదవీ విరమణ సందర్భముగా ఆయనకు దుస్సాలవులతో ఘనముగా సత్కరించారు. ఆలయ అభివృద్ధిలో ఈవోగా ప్రధాన పాత్ర పోషించారని, భక్తుల సౌకర్యార్థం అనేక నిర్ణయాలు తీసుకున్నారని, శ్రీముఖలింగ పవిత్రతను ఇనుమడింప చేశారని వక్తలు కొని ఆడారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు,స్థానిక సర్పంచి తమన్న గారి సతీష్,ఎంపీటీసీ హరిప్రసాద్, అర్చక సంఘం అధ్యక్షులు వెంకటాచలం, శివ, నారాయణమూర్తి తదితరులు సాలువులతో సత్కరించి అభినందించారు.

# ప్రజాదర్బాకు వినతల వెల్లువ





**కోటబొమ్మాళి, జూలై 2, మేజర్‌న్యూస్:** కోటబొమ్మాళి మండలం నిమ్మాడ క్యాంప్ కార్యాలయంలో బుధవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రజా దర్బార్ నిర్వహించగా, పెద్ద ఎత్తున వినతలు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వచ్చి తమ సమస్యలను మంత్రికి వివరించారు. గత ప్రభుత్వం వితంతు పింఛన్లు నిలిపివేశారని వాటి మంజూరు చేయాలని పెద్ద ఎత్తున వినత పత్రాలు అంతజేశారు. అతి త్వరలోనే మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా నూతన నివాసం మంజూరు చేయాలని, ఖరీఫ్ సీజన్ ప్రారంభం కావడంతో సాగునీరు అందించాలని కోరారు. సాగునీరు ఇబ్బందులు లేకుండా చూస్తామని, బుధవారం నీరు విడుదల చేశామని మంత్రి వర్యులు తెలిపారు. నాలుగు మండలాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేసిన సేవలే గుర్తింపునిస్తాయి...



**నరసన్నపేట, జులై 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలంలోని ఎంపీపీ స్కూల్ చోడవరం లో 8 సంవత్సరాలు పనిచేసిన రాజాపు దమయంతి బదిలీపై వి ఎన్ పురం వెళ్లారు. ఆ సందర్భముగా మొదట పని చేసిన పాఠశాల విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు దమయంతికి ఘనముగా దుస్సాలవులతో మంగళవారం సత్కరించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా ఉపాధ్యాయులు శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. ఆయన మాట్లాడుతూ మనము చేసిన సేవలే వృత్తికి గుర్తింపునిస్తాయని దమయంతిని కొనియాడారు. యుటిఎఫ్ మండల సెక్రెటరీ ఆదినారాయణ, గౌరవాధ్యక్షులు భూషణ్ రావు ఉపాధ్యాయుని జగతి ప్రభ , ఉపాధ్యాయులు ఉంకుల అప్పారావు వీడ్కోలు సభలో మాట్లాడుతూ ప్రతి గ్రామానికి బడి, గుడి రెండు తప్పనిసరి అని పేర్కొన్నరు. విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను తమ పిల్లలకు అందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గె డ్డవానిపేట, గోకయ్య వలస, ముద్దాడ పేట,అల్లాడపేట ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# "సుపరిపాలన తొలి అడుగు" ప్రారంభం



**నరసన్నపేట, జూలై 2, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం తామరపల్లి గ్రామంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి బుధవారం ప్రారంభించారు . తామరాపల్లిలో సుపరిపాలన తొలి అడుగు శ్రీకారం చుట్టారు. ఏడాదికాలంగా కూటమి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు వివరిస్తూ, రాబోయే నాలుగేళ్లలో చేపట్టే అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను వివరించారు.ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలు ఏమేరకు అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూఅధికారం చేపట్టిన ఏడాదిలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో అధిక శాతం అమలు చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిదేనన్నారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తుంటే, వైకాపా నేతలు అర్ధం లేని ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తాము ఇచ్చిన హామీలను అమలు చేసాం కాబట్టే దైర్యంగా తొలి అడుగుతో ప్రజల మధ్యకు వచ్చామని చెప్పారు. ఏడాదిలో ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ఇంటింటి వెళ్లి ప్రజలకు వివరించారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ సమన్వయకర్త బగ్గు అర్చన , నియోజకవర్గ అబ్జర్వ్ కొయిలాడ వేంకటేష్ , రాష్ట్ర బి.సి.సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్, నరసన్నపేట, పోలాకి మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్ ,మిరియాపల్లి వెంకటప్పలనాయుడు , కళింగ కార్పొరేషన్ ఛైర్మన్ రోణంకి కృష్ణన్నాయుడు , గొద్దు చిట్టిబాబు ,పూతి రమణ ,అడపా చంద్రశేఖర్ ,భైరి భాస్కరరావు , కింజరాపు రామారావు , రెడ్డి సతీష్ ,గొద్దు జగన్మోహన్ ,కోల రాము , సింహాచలం మరియు కూటమి నాయకులు కార్యకర్తలు క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిలు సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు

## నియోజకవర్గ ఇన్చార్జి చౌదరి బాబ్జి



**పలాస, జూలై 2, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తాం అని పలాస నియోజకవర్గం ఇంచార్జ్ చౌదరి బాబ్జి అన్నారు.సుపరిపాలన తొలి అడుగు ప్రారంభ కార్యక్రమంలో భాగంగా బుధవారం పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ చినబడాం,కిష్టిపురం గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా చౌదరి బాబ్జి మాట్లాడుతూ లబ్ధిదారుల ఇల్లకు వెళ్లి అర్హులందరికీ ఇల్లు,పెన్షన్లు,రేషన్ కార్డులు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు.టిడిపి నాయకులు విఠల్,బడ్డ నాగరాజులతో కలసి ఇంటింటికీ వెళ్లి ప్రజల అభిప్రాయాలను అడిగి తెలుసుకుని మై టీడీపీ యాప్ లో ఫోటోలు అప్ లోడ్ చేయాలని బూత్ కన్వీనర్ల కు సూచించారు.ఈ సందర్భంగా చౌదరి బాబ్జి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ అభివృద్ధి,సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అమలు చేస్తున్నారని తెలిపారు. ఈ మండలంలో పలాస శాసనసభ్యులు గౌతు శిరీష ఏడాది కాలం నుంచి ప్రజలకు అవసరమైన రోడ్లు,త్రాగునీరు, సాగునీటి కాలువలు అభివృద్ధి చేయిస్తున్నారని తెలిపారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో టిడిపికి చెందిన నాయకులు, క్లష్టర్లు, యూనిట్లు, బూత్ స్థాయి సభ్యులు అంతా ఇంటింటికీ వెళ్లి వెయ్యి రూపాయలు పెంచిన పెన్షన్ వల్ల సంతృప్తిగా ఉందా లేదా,దీపం పథకంలో గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం వల్ల సంతోషంగా ఉన్నారా లేదా అనేది తెలుసుకుని వారికి ఇంకా ఏమి కావాలో అది కూడా అడిగి ఈ వివరాలను మై టీడీపీ యాప్ ద్వారా అధిష్టానానికి పంపించాలని చెప్పారు.ఏడాది పాలనలో ఇలా ఏ ప్రభుత్వం కూడా ఎమ్మెల్యేలను, నాయకులను ప్రజలు వద్దకు ఇంటింటికీ వెళ్ళమని ఇంత వరకు చెప్పలేదని, కూటమి ప్రభుత్వం మాత్రం చేసిన మంచిని చెప్పడానికి, ప్రజలకు ఇంకేం కావాలో తెలుసుకునేందుకు ఇలా నాయకులను ఇంటింటికి పంపించిందని అన్నారు. ఈ ఏడాదిలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలు చేయడంవల్ల తాము ప్రజల వద్దకు వెళ్ళగలుగు తున్నామని అన్నారు.టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, మహిళలు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ జగన్‌తోనే జిల్లా ప్రగతి పేరాడ తిలక్



**నందిగాం, జూలై 2, మేజర్‌న్యూస్:** 40 ఏళ్లుగా ఓట్లు దండుకుంటున్నారు ఈ జిల్లాకు మీరు చేసింది ఏంటి మూలపేట పోర్ట్ జగన్మోహన్ రెడ్డి ఘనతే ఈ ప్రాంతం అభివృద్ధి చెందాలన్న ధ్యేయంతోనే మూలపేట పోర్టు ఏర్పాటు అబివృద్ధిపై దృష్టి సాధించని మిమ్మల్ని ఎంత లోతులో పాతిపెట్టాలి అచ్చన్నాయుడు పై తిలక్ ధ్వజం వెనుకబడిన టెక్కలి నియోజకవర్గం శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి చెందాలనే దృఢ నిశ్చయంతో మాజీ ముఖ్యమంత్రి లివైఎస్ జగన్మోహన్ రెడ్డి మూలపేట పోర్టు మంజూరు చేసి త్వరితగతిన పనులు జరిగేలా చర్యలు తీసుకున్నారని అయితే 40 ఏళ్లుగా ఈ ప్రాంత ప్రజల ఓట్లతో పదవులు అలంకరించిన అచ్చన్నాయుడు పోర్టు ప్రాంతానికి వెళ్లి జగన్మోహన్ రెడ్డి పై తప్పుడు ఆరోపణలు చేస్తూ మతిభ్రమించి మాట్లాడుతున్నారని వైఎస్ఆర్సిపి టెక్కలి నియోజకవర్గం ఇన్చార్జి లిపేరాడ తిలక్‌లిఅన్నారు. అభివృద్ధిపై దృష్టి పెట్టకుండా తన సొంత అభివృద్ధితో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచుకుంటున్న అచ్చం నాయుడు ...ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడ్డ జగన్మోహన్ రెడ్డి ని వెయ్యి అడుగుల లోతులో పాతేస్తామని అంటున్న అచ్చన్నాయుడిని ఎన్ని అడుగుల లోతులో పాతిపెట్టాలో ప్రజలే నిర్ణయిస్తారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కంపెనీ తో అచ్చన్నాయుడుకు వాటాలు తేలె వరకు పనులు నిలుపుదల చేయించారని ఆరోపించారు . టెక్కలి లో రౌడీ షీటర్ ల తో పాలన చేస్తు..దొంగ నోట్లు మాఫియా చేస్తున్న వారి తో జట్లు వేసుకుని తిరుగుతున్నారు...అచ్చెన్నాయుడు చేస్తున్న అరాచకాలకు వత్తాసు పలుకుతున్న అధికారులు జాగ్రత్త గా వ్యవహరించాలి... తల్లి కి వందనం బడ్జెట్ కేటాయింపు ఎంత.. అన్నదాత సుఖీభవ బడ్జెట్ ఎంత...మీరు బడ్జెట్ కేటాయింపు ఎంత...ఏడాది లో ఏం చేశారని ప్రజల ముంగిటకు వెళున్నారు...జగన్ ఇచ్చిన పథకాలు కోత వేసి...మీరు చెప్పిన సూపర్ సిక్స్ ఇవ్వకుండా మోసం చేస్తున్నారు...మీకు దమ్ముంటే ఇచ్చిన హామీలు ఇవ్వండి.అని పేరాడ తిలక్ అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు

# ఇంటింటికి సుపరిపాలన



**నందిగాం, జూలై 2, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు, రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు మేరకు రాష్ట్ర మంత్రివర్యులు శ్రీ కింజరాపు అచ్చెన్నాయుడు సూచనలు మేరకు లిసుపరిపాలనకు తొలి అడుగులో భాగంగా ఈ రోజు లినందిగాం మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణంలో సుపరిపాలన కరపత్రిక లో ఉన్నా అంశాలను గ్రామంలో ఉన్నా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి తెలియజేయవలసిందిగా మండల ముఖ్య నాయకులు కు ,కార్యకర్తలకు మండల పార్టీ అధ్యక్షులు పినకాన అజయ్ కుమార్ దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, పలువురు సర్పంచ్ లు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# "జిల్లా పరిధిలో ట్రాఫిక్ నియమాలపై కార్యక్రమం"






**విశాఖపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** బుధవారం స్థానిక కలెక్టరేట్ మీటింగ్ హాల్లో విశాఖపట్నం జిల్లా పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ మరియు ట్రాఫిక్ నిబంధనల అతిక్రమించిన వారి గుర్తింపు మొదలైన ప్రాజెక్టులకు సంబంధించి నూతన టెక్నాలజీ వినియోగంపై విశాఖపట్నం కలెక్టరేట్ మీటింగు హాలులో జిల్లా కలెక్టర్, సి పి, జీవీఎంసీ కమిషనర్ తో కలిసి వివిధ కంపెనీ ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లా పరిధిలో రోజురోజుకీ పెరుగుతున్న ట్రాఫిక్ దృష్ట్యా ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ రెగ్యులైజేషన్ మరియు ట్రాఫిక్ నిబంధనల అతిక్రమించిన వారి గుర్తింపు (ముఖ ఆధారిత) కై నూతన టెక్నాలజీ అమలు చాలా అవసరమని ఎంపీ భరత్ అన్నారు. తొలుత వివిధ కంపెనీల ప్రతినిధులు ఇచ్చిన ప్రజెంటేషన్ లను పరిశీలించి తగు సూచనలు ఇచ్చారు. విశాఖపట్నం జిల్లా పరిధిలో ట్రాఫిక్ నియంత్రణ, రెగ్యులైజేషన్ మరియు ట్రాఫిక్ నిబంధనల అతిక్రమించిన వారి గుర్తింపు (ముఖ ఆధారిత) మొదలైన వాటిపై పైలెట్ ప్రాజెక్టులను నిర్వహించి రెండు వారాల గడువులోగా జిల్లా యంత్రాంగానికి సమర్పించాలని కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డిఆర్ఓ భవాని శంకర్ వివిధ కంపెనీల ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అమృత విశ్వవిద్యాపీఠంలో పీహెచ్‌డీ అడ్మిషన్లు

**విశాఖపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** అమృత విశ్వవిద్యాపీఠం (ది ఇంపాక్ట్ ర్యాంకింగ్స్ 2025 లో టాప్ 50 విశ్వవిద్యాలయాలలో చోటు)లో పీహెచ్‌డీ అడ్మిషన్ల తొలి దశ ఈ నెల 20వ తేదీ వరకు జరగనున్నాయి. పీజీ పూర్తి చేసిన విద్యార్థులు పీహెచ్‌డీ స్థాయిలో అత్యుత్తమ రీసెర్చ్ చేయడానికి అమృత విశ్వవిద్యాలయం ఒకటిగా ఉంది. ఇందులో మూడు సంవత్సరాల పాటు నెలవారీ స్టైపెండ్, అంతర్జాతీయ కాన్ఫరెన్సులకు పర్యటన ఖర్చులు, రీసెర్చ్ పబ్లికేషన్‌లకు ఫండింగ్, ట్యూషన్ ఫీజు మినహాయింపు, ఆధునిక ప్రయోగశాలల సదుపాయాలు, అంతర్జాతీయ సహకార అవకాశాలు కలవు. ఇది రూ.ఇరవై లక్షల వరకు ఉంటుంది. పరిశోధన విభాగాలు ఇంజినీరింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, కంప్యూటింగ్, ఫిజికల్ సైన్సెస్, లైఫ్ సైన్సెస్, మెడికల్ సైన్సెస్, సోషల్, బిహేవియరల్ సైన్సెస్, ఆర్ట్స్, హ్యూమానిటీస్, కామర్స్, మేనేజ్‌మెంట్ వరకు ఉన్నాయి. విద్యార్థులకు ప్రపంచ ప్రఖ్యాత శాస్త్రవేత్తలతో పని చేసే అవకాశాలు లభిస్తాయి. అమృత విశ్వవిద్యాలయం అమరావతి, అమృతపురి, బెంగళూరు, కోయంబత్తూర్, చెన్నై, కోచ్చి, మైసూరు, ఫరిదాబాద్ క్యాంపస్‌లలో అడ్మిషన్లు అందుబాటులో ఉన్నాయి. కనీసం 60 శాతం మార్కులతో పీజీ పూర్తి చేసిన అభ్యర్థులు అర్హులు. నెట్, గేట్, సీఎస్ఐఆర్ అర్హత కలిగిన వారు నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావచ్చు. మిగతా అభ్యర్థులకు రాత పరీక్షతో పాటు ఇంటర్వ్యూ ఉంటుంది. దరఖాస్తు చేయడానికి www.amrita.edu/phd ఓపెన్ చేయండి. ఈమెయిల్ చేయండి: phd@amrita.edu.

# తన అత్యధిక అర్ధ వార్షిక అమ్మకాలను సాధించిన స్కోడా ఆటో ఇండియా




**విశాఖపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** 2025 మొదటి అర్ధభాగంలో 36,194 యూనిట్లకు మించిన అమ్మకాలతో స్కోడా ఆటో భారతదేశంలో తన 25 సంవత్సరాల చరిత్రలో అత్యధిక అర్ధ వార్షిక అమ్మకాలను నమోదు చేసిందని స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్తా తెలిపారు. స్కోడా ఆటో ఇండియా భారతదేశంలో 25వ వార్షికోత్సవం ప్రపంచవ్యాప్తంగా 130వ వార్షికోత్సవం సందర్భంగా మరింత ప్రణాళిక యుతంగా ముందుకు సాగుతోందన్నారు. మైలురాయి అర్ధ వార్షిక అమ్మకాలు భారతదేశంలో స్కోడా ఉత్పత్తులకు, సేవలకు లభిస్తున్న పటిష్ఠ ఆమోదాన్ని ప్రతిఫలిస్తున్నాయని, కొనుగోలుదారులు ప్రతి రోజూ తమ చుట్టూ ఉన్న ప్రపం చాన్ని అన్వేషించేందుకు ఇష్టపడుతారన్నారు. తమ పోర్ట్ ఫోలియోకు కైలాక్ ను జోడించడంతో, ఇప్పుడు మేం 'ఎస్‌యూవీ ఫర్ ఎవ్రీవన్' ద్వారా, అదే విధంగా మా సెడాన్ ఉత్పాదనలతో వారి ప్రయాణాలను మరింతగా సాగించేందుకు వీలు కల్పిస్తున్నాం అన్నారు. తమ అందుబాటు ఉత్పత్తులు, సేవలు, దేశవ్యాప్త కస్టమర్ టచ్‌పాయింట్‌లతో కొనుగోలుదారులకు మరింత 'చేరువ' కావడమే లక్ష్యం అని చెప్పారు. సకాలంలో ఉత్పత్తి చర్యల ద్వారా సంబంధితంగా ఉండటం, మా ఉత్పత్తి, సేవలను విభిన్నంగా ఉంచడం ద్వారా కస్టమర్లకు ప్రత్యేక విలువను అందించడం, సాటిలేని యాజమాన్య అనుభవంతో కస్టమర్లలో నమ్మకాన్ని పెంపొందించడం ద్వారా మేం ముందుకు సాగుతాం" అని అన్నారు.

# ఐపీవో కోసం సెబీకి డీఆర్‌హెచ్‌పీ సమర్పించిన మణికా ప్లాస్టెక్ లిమిటెడ్

**విశాఖపట్నం, జూలై 2, మేజర్‌న్యూస్:** డిజైన్ ఆధారిత, ప్రెసిషన్ ఇంజినీర్డ్, రిజిడ్ పాలిమర్ ప్యాకేజింగ్ ఉత్పత్తుల తయారీ సంస్థ మణికా ప్లాస్టెక్ లిమిటెడ్ తమ ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపీవో)కి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ (డీఆర్‌హెచ్‌పీ) దాఖలు చేసింది. ఈ ఇష్యూ కింద రూ. 115 కోట్ల విలువ చేసే షేర్లను తాజాగా జారీ చేయనుండగా, ప్రమోటర్ సెల్లింగ్ షేర్‌హోల్డరయిన VRIDAA హెూల్డింగ్ ట్రస్ట్ 1.5 కోట్ల వరకు షేర్లను ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో విక్రయించనుంది.నికుంజ్ మోహన్‌లాల్ కపాడియా, ముంజల్ నికుంజ్ కపాడియా, మిహిర్ నికుంజ్ కపాడియా, ప్రతీక్ నికుంజ్ కపాడియా, VRIDAA హెూల్డింగ్ ట్రస్ట్ ఈ సంస్థకు ప్రమోటర్లుగా ఉన్నాయి. ఐపీవో ద్వారా నికరంగా సమీకరించిన నిధులను ప్లాంట్, యంత్రాల కొనుగోలు, నిర్దుష్ట రుణాల చెల్లింపు, ఇతరత్రా కార్పొరేట్ అవసరాల కోసం కంపెనీ వినియోగించుకోనుంది. మణికా ప్లాస్టెక్ లిమిటెడ్ సంస్థ ఎనర్జీ స్టోరేజీ, డెయిరీ, ఆహార ఉత్పత్తులు, రసాయనాలు మొదలైన వివిధ పరిశ్రమలకు ఉత్పత్తులను అందిస్తోంది. వీటిని సంస్థ అంతర్గతంగా రూపొందిస్తోంది. 36 డిజైన్లు విశిష్ట ఇంటలెక్చువల్ ప్రాపర్టీగా నమోదయ్యాయి. వీటిలో రెండింటి రెన్యువల్ కోసం దరఖాస్తు కూడా చేసుకుంది. పెట్ బాటిల్స్, కంటెయిర్లు మొదలైన వాటి తయారీలో ఐఎస్‌బీఎం టెక్నాలజీని ఉపయోగించడంపై కంపెనీ దృష్టి పెడుతోంది. ప్రస్తుతం కంపెనీకి డెహ్రాడూన్, హెూసూర్, పానిపట్, ఉనా, దాద్రాలో ఏడు ప్లంట్లు, అయిదు గిడ్డంగులు ఉన్నాయి. లివ్‌గార్డ్ ఎనర్జీ టెక్నాలజీస్, లూమినస్ పవర్ టెక్నాలజీస్, యునో మిండా, జేఎస్‌డబ్ల్యూ పెయింట్స్ మొదలైన సంస్థలు కస్టమర్లుగా ఉన్నాయి. 2024 డిసెంబర్‌తో ముగిసిన తొమ్మిది నెలల వ్యవధిలో కంపెనీ రూ. 301.75 కోట్ల ఆదాయాన్ని, రూ. 11.69 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. పాంటోమత్ క్యాపిటల్ అడ్వైజర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ ఇష్యూకి బుక్ రన్నింగ్ లీడ్ మేనేజరుగా వ్యవహరిస్తోంది.